

నంది పత్రిక

మా కలం - సామాన్యుడి బలం

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162



ఎడిటర్: మహేష్ యాదవ్ | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 302 | గురువారం 12 - నవంబర్ - 2026 | పేజీలు : 12 | వెల-3

Published From : KURNOOL circulated at Nandyal Alluri SitharamaRaju,Anakapalli,Anantapur,Annamayya,Bapatla,Chittoor, Konaseema,East Godavari,Eluru,Guntur,Kakinada,Krishna,,NTR, Palnadu,Parvathipuram Manyam,Prakasam,Nellore,Sri Sathya Sai,Srikakulam,Tirupati,Visakhapatnam,Vizianagaram,West Godavari, YSR Kadapa,Hyderabad,Ranga Reddy,Medchal-Malkajgiri,Warangal,Hanamkonda,Nizamabad,Karimnagar, Khammam,



తెలంగాణ విద్యా వ్యవస్థలో భారీ మార్పులు..

వచ్చే విద్యా సంవత్సరం నుంచే
తెలంగాణలో 10+2 విధానం
అమలుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు
నర్సరీ నుంచి 12వ తరగతి వరకు
విద్యకు ప్రాధాన్యం
2లో
12వ తరగతి నుంచే నైపుణ్య శిక్షణ
ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్
విద్యాసంస్థలకు దీటుగా మౌలిక వసతులు



అమిత్ షా విశాఖ పర్యటన రద్దు

విశాఖపట్నంలో రేపు ప్రారంభం
కానున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు
అనివార్య కారణాలతో అమిత్ షా
పర్యటన రద్దు
2లో
ముఖ్య అతిథిగా హాజరుకానున్న
కేంద్ర మంత్రి పీయూష్ గోయల్



ఏపీలో కొత్త పార్టీని ప్రకటించిన విజయసాయిరెడ్డి..

పరివర్తన రాజనీతి పార్టీని
ప్రకటించిన విజయసాయిరెడ్డి
కొత్త పార్టీ జెండాను
ఆవిష్కరించిన విజయసాయి
ఏపీ రాజకీయాల్లోకి మరో
కొత్త వేదిక



పోలీస్ పనితీరుపై సీపీ ప్రత్యేక దృష్టి!

ఖమ్మం, నందిపత్రిక

పెండింగ్ కేసుల పరిష్కారానికి వేగం పెంచాలి
స్టేషన్ వారీగా సమగ్ర సమీక్షలు నిర్వహించాలి

ఎత్తిపోతల పునరుద్ధరణకు రూ.632 కోట్లు..

ఖరీఫ్ నాటికి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు సిద్ధం కావాలి: సీఎం చంద్రబాబు

రూ.632 కోట్లతో 789 ఎత్తిపోతల పథకాలకు మరమ్మతులు
ఖరీఫ్ నాటికి సాగునీరు అందించేలా పనులు పూర్తి చేయాలన్న చంద్రబాబు
జలహారతి కార్పొరేషన్ ఆధ్వర్యంలో పథకాల పర్యవేక్షణ
ఇరిగేషన్ భూముల్లో 903 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళిక
2లో
36 ప్రాధాన్యతా ప్రాజెక్టులను రెండున్నరేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యం



గత ప్రభుత్వ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురై నిర్వీర్యమైన ఎత్తిపోతల పథకాలను (లిఫ్ట్ ఇరిగేషన్) తక్షణమే పునరుద్ధరించాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. రాబోయే ఖరీఫ్ సీజన్ నాటికి ఈ పథకాల ద్వారా రైతులకు సాగునీరు అందించేలా యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సాగునీటి ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాల నిర్వహణ, సౌర విద్యుత్ ఉత్పత్తి తదితర అంశాలపై నేడు ఆయన తన క్యాంపు కార్యాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.రాష్ట్రవ్యాప్తంగా మరమ్మతుల దశలో ఉన్న 789 ఎత్తిపోతల పథకాల పునరుద్ధరణకు రూ.632.07 కోట్లు అవసరమవుతాయని అధికారులు ముఖ్యమంత్రికి నివేదించారు. ఈ పనులు పూర్తి చేయడం ద్వారా సుమారు 7.49 లక్షల ఎకరాల ఆయకట్టుకు స్థిరంగా సాగునీరు అందించవచ్చని వివరించారు.



నాయుడుపేటలో రూ.4 వేల కోట్లతో ఇండోకొరియన్ బ్యాటరీ విడిభాగాల పరిశ్రమ

2లో

తిరుపతి జిల్లా నాయుడుపేటలో భారీ బ్యాటరీ ప్రాజెక్ట్
ఇండో కొరియన్ సంయుక్త భాగస్వామ్యంతో ప్లాంట్ ఏర్పాటు
దాదాపు 5 వేల మందికి పైగా ఉపాధి అవకాశాలు
230 ఎకరాల విస్తీర్ణంలో మూడు దశల్లో నిర్మాణం
పరిశోధనల కోసం ఐఐటీ తిరుపతితో కలవాలన్న నారా లోకేశ్

రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి ఊతమిస్తూ తిరుపతి జిల్లా నాయుడుపేటలో రూ.4 వేల కోట్ల భారీ పెట్టుబడితో బ్యాటరీ ముడిపదార్థాల తయారీ పరిశ్రమ ఏర్పాటు కానుంది. భారత్‌కు చెందిన కార్బన్ రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ (జ్రా), దక్షిణ కొరియాకు చెందిన ప్రముఖ సంస్థ కాస్మో ఏఎం అండ్ టీ (జూమీ ూవీ&) సంయుక్తంగా 'కార్బన్ కాస్మో అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్ ప్రైవేట్ లిమిటెడ్' పేరిట ఈ ప్లాంట్‌ను నెలకొల్పనున్నాయి. ఈ ప్రాజెక్టు ద్వారా 700 మందికి నేరుగా ఉద్యోగాలు లభించనుండగా, మరో 3,500 నుంచి 5 వేల మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు దక్కనున్నాయి.

రూ.3,230 కోట్లతో 'యుగే యుగీ భారత్' మ్యూజియం..



రూ. 3,230 కోట్ల ప్రాజెక్టుకు కేంద్ర కేబినెట్ ఆమోదం
నార్త్, సౌత్ బ్లాక్ భవనాల్లో భారీ మ్యూజియం నిర్మాణం
ప్రపంచంలోనే అతిపెద్ద ప్రదర్శనా స్థలంగా రికార్డు
2లో
2027 ద్వితీయార్థంలో తొలి గ్యాలరీ ప్రారంభం
ఏడాదికి కోటి మంది సందర్శకుల రాక అంచనా

భారతదేశ ఘనమైన చరిత్ర, నాగరికత, సంస్కృతీ సంప్రదాయాలను భావితరాలకు సజీవంగా అందించే లక్ష్యంతో ప్రతిపాదించిన బృహత్తర ప్రాజెక్టు 'యుగే యుగీ భారత్ నేషనల్ మ్యూజియం' నిర్మాణానికి మార్గం సుగమమైంది. న్యూఢిల్లీలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్న

కాళేశ్వరం నీళ్లు మృధి రైతుల కోసం పోరాటం



కాళేశ్వరం నీళ్లు సముద్రం పాలు..
కాలం తెచ్చిన కరువు కాదు..
కాంగ్రెస్ తెచ్చిన కరువు!
నిర్మల్ రైతు గర్జన సభలో కాంగ్రెస్, బీజేపీలపై కేటీఆర్ నిప్పులు
'ఆంధ్రాకు నీళ్లు.. తెలంగాణకు ఎక్కిళ్లు?'
రైతు భరోసా బకాయిలు, రుణమాఫీ పూర్తి చేయాలి..
కూలీలకు రూ.36 వేల సాయం అందించాలి
రైతుల కోసం రాజీలేని పోరాటం..
2లో

నిర్మల్ ప్రతినిధి, నందిపత్రిక:

రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలకు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. "ఇది దేవుడిచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు. ప్రకృతి తెచ్చిన కరువు కాదు.. పాలకుల వికృతి తెచ్చిన కరువు" అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో బుధవారం నిర్వహించిన 'రైతు గర్జన' బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రైతుల సంక్షేమం కంటే

స్వచ్ఛ నగరం విశాఖ



దేశంలోనే అగ్రగామిగా నిలిచిన జీవీఎంసీ
మూడో స్థానంలో నిలిచిన గుంటూరు
2లో
జాతీయ స్వచ్ఛ నగరాల్లో విజయవాడకు మూడో ర్యాంకు
రాష్ట్రస్థాయిలో 'మొదటి స్వచ్ఛ నగరం'గా రాజమండ్రి
స్వచ్ఛ షెహర్ జోడీల్లో కుప్పం, తిరుపతికి 3వ ర్యాంకు
అవార్డులు ప్రదానం చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

దేశంలోనే పరిశుభ్రతకు పర్యాయపదంగా ఆంధ్రప్రదేశ్ నగరాలు నిలిచాయి. పరిశుభ్రత మేనేజ్‌మెంట్‌లో జాతీయ స్థాయిలో ఏపీ నగరాలు తిరుగులేని ఆధిపత్యాన్ని చాటాయి. ప్రతిష్ఠాత్మక 'స్వచ్ఛ షెహర్' పోటీల్లో (పది లక్షలపైగా జనాభా ఉన్న నగరాల జాబితాలో) విశాఖపట్నం సర్వశ్రేష్ఠ ప్రతిభతో దేశంలోనే ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. విశాఖ బాటలోనే ఇతర నగరాలూ పోటీపడి అత్యుత్తమ ర్యాంకులు సాధించాయి. జాతీయ స్థాయిలో గుంటూరు కార్పొరేషన్ (3-10 లక్షల జనాభా కేటగిరీ) మూడో స్థానంలో నిలిచి సత్తాచాటగా, జాతీయ స్వచ్ఛ నగరాల జాబితాలో విజయవాడ 3వ ర్యాంకు కైవసం చేసుకుంది. ఇక రాష్ట్రస్థాయిలో రాజమండ్రి నగరం 'మొదటి స్వచ్ఛ నగరం'గా

ఎత్తిపోతల పునరుద్ధరణకు రూ.632 కోట్లు..

దీనిపై స్పందించిన సీఎం, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను అంచనా వేసి, వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. వచ్చే జూన్ నాటికి ఈ పథకాలన్నీ వినియోగంలోకి రావాలని గడువు విధించారు. ఈ పథకాల పర్యవేక్షణ, నిర్వహణ బాధ్యతలను 'జలహారతి కార్పొరేషన్' ద్వారా చేపట్టాలని, ఇందుకోసం ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. అవసరమైతే ప్రతి జిల్లాకు ఒక చీఫ్ ఇంజినీర్ లేదా సూపరింటెండింగ్ ఇంజినీర్‌ను నియమించి పర్యవేక్షణను పటిష్టం చేయాలని తెలిపారు.

ఇరిగేషన్ భూముల్లో 903 మెగావాట్ల సౌర విద్యుత్

సమీక్షలో భాగంగా జలవనరుల శాఖ పరిధిలోని భూముల్లో సౌర విద్యుత్ ఉత్పత్తి అవకాశాలపై కూడా చర్చించారు. జలవనరుల శాఖ, ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పరిధిలో మొత్తం 4,171 ఎకరాల భూమిలో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం ద్వారా 903.1 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చని అధికారులు సీఎంకు వివరించారు. కేవలం భూములే కాకుండా కాలువలపై కూడా సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని సీఎం సూచించారు. సాగు సీజన్‌లో ఎత్తిపోతల పథకాలకు నిరంతరాయంగా విద్యుత్ అందించి, మిగులు విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించడం ద్వారా ఆదాయం పొందే మార్గాలను అన్వేషించాలని తెలిపారు.

వాటర్ రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటుపై అధ్యయనం

విద్యుత్ రంగానికి ఉన్నట్లుగానే జలవనరుల శాఖకు కూడా 'వాటర్ రెగ్యులేటరీ కమిషన్' ఏర్పాటు చేసే అంశాన్ని అధ్యయనం చేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. పోర్టులు, విద్యుత్ రంగాల తరహాలోనే సాగునీటి రంగంలోనూ ఒక నియంత్రణ వ్యవస్థ అవసరమని అభిప్రాయపడ్డారు. రవాణా, పరిశ్రమలు, వ్యవసాయం వంటి వివిధ రంగాలకు నీటి కేటాయింపులపై ఈ కమిషన్ నిర్ణయాలు తీసుకునేలా వ్యవస్థను తీర్చిదిద్దవచ్చన్నారు.

ప్రాజెక్టులకు నిధుల కొరత లేదుప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా గుర్తించిన 36 సాగునీటి ప్రాజెక్టులను రాబోయే రెండున్నరేళ్లలో పూర్తి చేయాలని సీఎం లక్ష్యం నిర్దేశించారు. ఈ ప్రాజెక్టులకు నిధుల కొరత రానివ్వబోమని హామీ ఇచ్చారు. నిర్దేశిత గడువులోగా పనులన్నీ పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

నాయుడుపేటలో రూ.4 వేల కోట్లతో ఇండోకొరియన్ బ్యాటరీ విడిభాగాల పరిశ్రమ

విశాఖపట్నంలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు నేపథ్యంలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్‌తో కార్బన్ కాస్మో సంస్థ ప్రతినిధులు బుధవారం సమావేశమయ్యారు. ఈ భేటీలో పరిశ్రమ స్థాపన, పెట్టుబడుల ప్రణాళిక, ఉత్పత్తి సామర్థ్యం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

230 ఎకరాల్లో మూడు దశల్లో నిర్మాణం

నాయుడుపేటలో 230 ఎకరాల విస్తీర్ణంలో దక్షిణ కొరియా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ పరిశ్రమను మూడు దశల్లో నిర్మించనున్నారు. ఎలక్ట్రిక్ వాహనాలతో పాటు ఇతర అవసరాలకు వినియోగించే లిథియం అయాన్ బ్యాటరీల తయారీలో అత్యంత కీలకమైన ఫెరిక్ ఫాస్పేట్ (ఫ్లీ), లిథియం ఐరన్ ఫాస్పేట్ (ఎల్ఎఫ్‌పీ) క్యాథోడ్ ముడిపదార్థాలను ఇక్కడ భారీ స్థాయిలో ఉత్పత్తి చేస్తారు. మొదటి దశ కింద ఏటా 30 వేల టన్నుల ఫెరిక్ ఫాస్పేట్, 30 వేల టన్నుల లిథియం ఐరన్ ఫాస్పేట్ సామర్థ్యంతో 2028 మధ్య నాటికి యూనిట్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. అనంతరం 2031 నాటికి మూడో దశను పూర్తి చేసి పూర్తిస్థాయి ఉత్పత్తిని ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రాజెక్టు పూర్తయితే ఏటా 1.8 లక్షల టన్నుల ఫెరిక్ ఫాస్పేట్, 1.8 లక్షల టన్నుల లిథియం ఐరన్ ఫాస్పేట్ ఉత్పత్తి అవుతుంది. వీటిలో సుమారు 1.3 లక్షల టన్నుల ఉత్పత్తులను ఇతర దేశాలకు ఎగుమతి చేసే అవకాశం ఉందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించి 2026 అక్టోబర్ 16న అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ప్రాథమిక అవగాహన ఒప్పందం కుదిరింది. ఆ తర్వాత నవంబర్ 6న జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశంలో ఈ ప్రాజెక్టుకు అధికారికంగా ఆమోదం లభించింది.

దిగుమతుల భారం తగ్గించే కీలక అడుగు

భాగస్వామ్య సంస్థ అయిన కార్బన్ రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఇప్పటికే విజయనగరం జిల్లా బొబ్బిలిలో కాల్సిన్డ్ పెట్రోలియం కోక్ తయారీ పరిశ్రమను విజయవంతంగా నడుపుతోంది. మరో భాగస్వామి కాస్మో ఏఎం అండ్ టీ సంస్థ బ్యాటరీ క్యాథోడ్ పదార్థాల తయారీలో ప్రపంచ ప్రసిద్ధి చెందింది. శామ్‌సంగ్ ఎస్‌డీఐ, ఎల్‌జీ ఎనర్జీ సొల్యూషన్ వంటి అంతర్జాతీయ దిగ్గజాలకు ఈ సంస్థ ముడిపదార్థాలను సరఫరా చేస్తోంది. ఈ రెండు సంస్థల రాకతో దేశీయంగా బ్యాటరీల తయారీకి అవసరమైన ముడిపదార్థాల కొరత తీరడంతో పాటు, విదేశీ దిగుమతులపై ఆధారపడటం తగ్గుతుంది.

ఐఐటీ తిరుపతితో భాగస్వామ్యంపై నారా లోకేశ్ సూచన

కేవలం తయారీ రంగానికే పరిమితం కాకుండా బ్యాటరీ పరిశోధనలు, సాంకేతిక అభివృద్ధిపై దృష్టి సారించాలని మంత్రి నారా లోకేశ్ సంస్థ ప్రతినిధులకు సూచించారు. బ్యాటరీ క్యాథోడ్ నాణ్యత పరీక్షలతో పాటు, పాత బ్యాటరీల నుంచి విలువైన పదార్థాలను వెలికితీసే రీసైక్లింగ్ సాంకేతికతపై పరిశోధనల కోసం ఐఐటీ తిరుపతితో కలిసి ప్రత్యేక ప్రయోగశాల ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. "కార్బన్ కాస్మో సంస్థను ఆంధ్రప్రదేశ్‌కు స్వాగతిస్తున్నాం. భారత్‌దక్షిణ కొరియా భాగస్వామ్యంతో ప్రపంచ స్థాయి బ్యాటరీ క్యాథోడ్ సాంకేతికత నాయుడుపేటకు రావడం శుభపరిణామం.

దేశంలో బ్యాటరీల తయారీకి అవసరమైన కీలక ముడిపదార్థాల సరఫరాలో ఉన్న లోటును ఈ పరిశ్రమ భర్తీ చేస్తుంది. ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీ తయారీకి ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. ఈ పరిశ్రమ స్థాపనకు ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తాం" అని స్పష్టం చేశారు. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో కార్బన్ రిసోర్సెస్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ అభినవ్ కుమార్ జలాన్, కాస్మో ఏఎం అండ్ టీ వైస్ ప్రెసిడెంట్ డ్యూక్ క్యూ పార్క్, జనరల్ మేనేజర్ బ్యోంగ్‌డే కిమ్, అమన్ కపూర్, సియుంగ్ జోంగ్ లీ పాల్గొన్నారు.

పెట్టుబడుల స్వర్గధామంగా రాష్ట్రం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బ్రాండ్ ఇమేజ్, మంత్రి నారా లోకేశ్ అనుసరిస్తున్న '3ూ' (ాజూవవం, ావతీజఅఎవ, ఙ్ఖఎఅశ్రీఙ్ఎ) వ్యూహం ద్వారా అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రానికి తరలిరావడంతో ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల స్వర్గధామంగా మారనుంది. నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖపట్నం వేదికగా జరగనున్న సీఐఐ సదస్సు పెట్టుబడుల జాతరగా జరగనుంది. రూ.11లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు పెట్టేందుకు 160కి పైగా సంస్థలు ఈ సదస్సులో ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోనున్నాయి. వీటి ద్వారా సుమారు రెండున్నర లక్షలమందికి ఉపాధి అవకాశాలు దొరుకుతాయి. దీనంతటి వెనుకా యువనేత నారా లోకేశ్ కృషి ఎంతో ఉంది. 2024 జూన్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి 2026 అక్టోబర్ నాటికి రూ.22.6 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులకు 714 ఎంఓయూలను వివిధ సంస్థలు ఒప్పందం కుదుర్చుకోవడంతోనే రాష్ట్ర దశ పూర్తిగా మారిపోయింది. వాటిలో 526 ప్రాజెక్టులకు భూ కేటాయింపులు పూర్తి చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే! ముఖ్యంగా లోకేశ్ చూపిన చొరవ వల్లే ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక సంస్థల చూపు ఆంధ్రప్రదేశ్ వైపు మళ్లిందనడంలో సందేహం లేదు. లోకేశ్ కేవలం రాష్ట్రానికి పరిమితం కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్ పెంచుతున్నారు. ఆయన కృషి వల్ల ప్రపంచ స్థాయి ఇన్వెస్టర్లకు మన రాష్ట్రంపై గట్టి నమ్మకం ఏర్పడింది. అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాల్లో లోకేశ్ పర్యటించి అక్కడి దిగ్గజ కంపెనీలతో మాట్లాడారు. ఫలితంగానే కాగ్నిజెంట్, డేటా సెంటర్లు వంటివి రాష్ట్రానికి వస్తున్నాయి. దావోస్ పర్యటనలో ఆర్.ఎం.జడ్ లాంటి సంస్థలను ఒప్పించి భారీ పెట్టుబడులు సాధించారు.

అమరావతిని కేవలం రాజధానిగానే కాకుండా, భవిష్యత్ తరాల కోసం క్వాంటమ్ వ్యాలీగా తీర్చిదిద్దుతున్నారు. ఇక్కడ కేవలం ఉద్యోగాలే కాదు, అత్యాధునిక సాంకేతిక విజ్ఞానం, నైపుణ్యం కూడా యువతకు అందుతాయి. గతంలో పనులు సులభంగా అవ్వాలని 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అనేవారు. కానీ లోకేశ్ ఒక అడుగు ముందుకు వేసి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నినాదంతో పనులను వేగవంతం చేస్తున్నారు. పెట్టుబడిదారులకు ఇచ్చే ప్రోత్సాహకాల విషయంలో ఎటువంటి ఆలస్యం లేకుండా, వెంటనే చెల్లించేలా 'ఎస్క్రో అకౌంట్లు' ఏర్పాటు చేసి ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంచారు. కేవలం ఐటీ మాత్రమే కాదు, ఆర్సెలర్ మిట్టల్ వంటి స్టీల్ దిగ్గజం రెండువేల ఎకరాల్లో భారీ ప్లాంట్ ఏర్పాటు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 28 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా లోకేశ్ అడుగులు వేస్తున్నారు. సీఎం చంద్రబాబు ఆశయం ప్రకారం ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్త తయారవ్వాలి. ఒక పెద్ద కంపెనీ వస్తే దాని చుట్టూ వందలాది చిన్న అనుబంధ పరిశ్రమలు వస్తాయి. తద్వారా స్థానికులకు అపారమైన అవకాశాలు దక్కుతాయి. అభివృద్ధిని అన్ని ప్రాంతాలకు సమానంగా పంచడం (వికేంద్రీకరణ), యువతకు నైపుణ్యాన్ని అందించడం, పారిశ్రామిక వేగంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా లోకేశ్ చేస్తున్న కృషికి ప్రపంచవ్యాప్తంగా అభినందనలు రావడం ముదావహం. ప్రతిపక్షం ఫేక్ ప్రచారాలతో ఇన్వెస్టర్లను భయపెట్టాలని చూస్తున్నా, లోకేశ్ మీద ఉన్న నమ్మకంతో గ్లోబల్ ఇన్వెస్టర్లు ఏపీకి రావడానికి ఉత్సాహం చూపుతున్నారు.

గత ప్రభుత్వ హయాంలో 'రాష్ట్రంలో పరిశ్రమలు పెడితే మాకేమిస్తారు?' అని అడిగే విష సంస్కృతిని చూశాం. ఇప్పుడు కూటమి ప్రభుత్వం మాత్రం మీరు పెట్టుబడులు పెడితే రాష్ట్రానికి ఏమిస్తారు, ప్రజలకు ఏమి చేస్తారు? అని అడిగే సత్సంప్రదాయంతో పనిచేస్తోంది. పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టే ముందు భూమి గురించో, సౌకర్యాల గురించో, అనుమతుల గురించో కాదు, అంతకంటే ముఖ్యంగా సుస్థిరమైన, సమర్థవంతమైన పాలన గురించి చూస్తారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగుండడంతో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు నమ్మకంగా ముందుకు వస్తున్నారు. గత ప్రభుత్వంలో కొత్త పరిశ్రమలు రాష్ట్రానికి రాకపోగా ఉన్న పరిశ్రమలు వేరే రాష్ట్రానికి వెళ్లిపోయిన సంగతి తెలిసిందే. రాష్ట్ర భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తున్న లోకేశ్, రాబోయే రోజుల్లో ప్రతి ఇంటి నుంచి

ఒక పారిశ్రామికవేత్తను అందించే దిశగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలనే తపనతో పనిచేస్తున్నారు. పెట్టుబడుల సాధనలో మన రాష్ట్రం రాకెట్ వేగంతో దూసుకుపోతున్నది.

ఈసీఐ నేరం ఒప్పుకొన్నా న్యాయం జరిగేనా?

ఓటర్ మహాశయులకు, ముఖ్యంగా ఓటర్ జాబితాల నుంచి పేర్ల తొలగింపు బాధితులకు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) దీపావళి కానుక నొకదాన్ని ఇచ్చింది. పండుగకు రెండు రోజుల ముందు జారీ చేసిన ఆదేశంలో సర్ ప్రక్రియ అమలు ఇంకా అధికారికంగా పూర్తికాని ఏడు రాష్ట్రాలలోని ఓటర్లకు రాయితీలు కల్పించింది. తద్వారా సర్ వ్యతిరేక ఉద్యమకారులు చేస్తున్న విధానపరమైన డిమాండ్లలో చాలావాటిని ఈసీఐ అంగీకరించింది. సమస్యేమిటంటే ఓటర్ జాబితాల నుంచి పేర్ల తొలగింపునకు గురైన ఓటర్లలో కొద్దిమందికి మినహా అందరికీ దీపావళి డిస్కౌంట్ వోచర్ గడువు ముగిసిపోయింది. నిజం చెప్పాలంటే ఈసీఐ ఆదేశం తన నేరాన్ని అంగీకరించడమే. సర్ పేరిట ఓటర్ జాబితాల నుంచి కోట్లాది ఓటర్ల పేర్లను న్యాయవిరుద్ధంగా తొలగించడమే ఆ అపరాధం. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల మధ్య విభేదాలు బహిర్గతమవడం దరిమిలా విధానపరమైన అవకతవకల విషయమై ఈసీఐ వైఖరిలో మార్పు చోటుచేసుకున్నది. ఏడు రాష్ట్రాల ఢిల్లీ, మహారాష్ట్ర, హర్యానా, ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, తెలంగాణ, నాగాలాండ్ ఎన్నికల ప్రధానాధికారులకు ఈ నెల 6న భారత ఎన్నికల సంఘం రాసిన లేఖ సర్ విషయంలో ఆ రాజ్యాంగ సంస్థ బహిరంగంగా తన నిర్ణయాలను వెనక్కి తీసుకోవడంలో ఒక అత్యంత ముఖ్యమైన ఘట్టం. ఆ ఏడు రాష్ట్రాల ముసాయిదా సర్ ఓటర్ జాబితాల నుంచి పేర్లు తొలగించిన 4.52 కోట్ల మంది ఓటర్లకు అనేక ఉపశమనాలను కల్పించింది. అఖిల భారత స్థాయిలో ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెడ్, డూప్లికేట్' కారణాలతో మొత్తం 13.3 కోట్ల మంది పేర్లను తొలగించడం జరిగింది. ఇప్పుడు ప్రస్తావిత ఏడు రాష్ట్రాలలో ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించేందుకు నిర్దేశించిన గడువును కూడా రద్దు చేశారు. గడువులోగా ఆ ఫారాలను సమర్పించలేకపోయినవారు ఇప్పటికీ వాటిని సమర్పించే వెసులుబాటు ఉన్నది. నివాసం మారినవారు ఫారం6 సమర్పించడంలో ఉన్న ప్రయాసలకు లోనుకావలిసిన అవసరం లేదు. తమ కొత్త చిరునామా వివరాలను తప్పనిసరిగా తెలియజేయాలి. అలాగే మురికివాడల తొలగింపు వంటి కారణాల వల్ల ఇళ్లు కోల్పోయినవారూ ధ్రువపత్రాల కోసం అధి కారుల చుట్టూ తిరగడం వంటి ప్రయాస పడనవసరం లేదు. బీఎల్ఓలే క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదికను సమర్పిస్తే వారి పేర్లను కూడా ఓటర్ల జాబితాలో చేర్చేలా ఈసీఐ వీలు కల్పించింది. ఈసీఐ ఆదేశంలో విస్తృత ప్రభావం చూపే రెండు ఉపసంహరణలు అంతర్భూతంగా ఉన్నాయి. ఇప్పటివరకూ ఓటర్ల జాబితాల నుంచి అన్యాయంగా తొలగించిన ఏ ఓటర్ పేరు అయినా తిరిగి జాబితాలోకి రావడానికి ఒకే ఒక మార్గం ఉందని ఈసీఐ పట్టుబడుతూవచ్చింది. తాను 'కొత్త ఓటర్'నని తప్పుగా ప్రకటించి ఫారం6 నింపి సమర్పించాలి. సదరు ఓటర్‌కు ఒక కొత్త ఓటర్ ఫొటో గుర్తింపుకార్డు నెంబర్‌ను కేటాయిస్తారు. ఈ నెంబర్‌తోనే జాబితాలో అతడి పేరును చేర్చుతారు. సదరు ఓటర్ల దరఖాస్తులను ఓటర్ల నమోదు నిబంధనలలోని రూల్ 21(1) ప్రకారం అధికారులు పరిశీలిస్తారు. పొరపాటున లేదా అజాగ్రత్తగా వదిలివేసిన పేర్లను చక్కదిద్దేందుకు ఈఆర్‌ఓలు తగుచర్యలు తీసుకుంటారు. మరో మార్పు ఏమిటంటే ఓటర్ జాబితాలలో పేర్లను తిరిగి చేర్చిన వారికి పాత ఓటర్ ఫొటో గుర్తింపుకార్డు నెంబర్‌ను ఇవ్వాలని ఈసీఐ నిర్దేశించింది. ఇది స్వాగతించవలసిన విషయం. ఈ రెండు మార్పులు భారత ఎన్నికల సంఘం వైఖరిలో వచ్చిన మార్పులను స్పష్టం చేస్తున్నాయి. సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలతో ఈసీఐకి తనపై విమర్శలలో వాస్తవికతను గ్రహించడం అనివార్యమయింది. ఢిల్లీలో సర్ ప్రక్రియ తీరుతెన్నులను ప్రశ్నిస్తూ సమాచార హక్కు కార్యకర్తలు అంజలి భరద్వాజ్, అమృతా జోహ్రి దాఖలు చేసిన పిటిషన్ విచారణ సందర్భంగా 'ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెడ్, డూప్లికేట్' (ఏఎస్‌డీడీ) జాబితాలో ఉన్నవారిని ఫారం 6ను నింపమనడం 'పొరపాటు', 'అసమంజ సత్వం' అవుతుందని సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం వ్యాఖ్యానించింది. 'ఓటర్ జాబితా నుంచి తొలగించిన వ్యక్తులను మళ్లీ ఫారం 6 నింపి కొత్త ఓటర్లుగా దరఖాస్తు చేసుకోవాలని నిర్దేశించడం తప్పుకాదా? ఒక ఓటర్ తన నివాసాన్ని మార్చుకుంటే ఆ కొత్త చిరునామా వివరాలను మాత్రమే తెలియజేసే అవకాశం ఎందుకు ఇవ్వకూడదు? ఎన్యుమరేషన్ ఫారాలను నిర్దేశిత గడువులోగా సమర్పించలేదని ఓటర్ జాబితాల నుంచి తొలగింపునకు గురైన వ్యక్తులు, ఆ తరువాత అదే ఫారాలను సమర్పించే అవకాశం ఎందుకు ఇవ్వకూడదు?' అంటూ ఈసీఐని నిశితంగా ప్రశ్నించింది. సర్ జాబితా నుంచి తొలగించిన ఏఎస్‌డీడీ కేటగిరీ ఓటర్లు ఎన్యుమరేషన్ ఫారం లేదా ఫారం8 ద్వారా ఓటర్ జాబితాలో తమ పేరు తిరిగి నమోదు చేసుకునేందుకు అనుమతించాలని ఈసీఐని సుప్రీంకోర్టు ఆదేశించింది.

సుప్రీంకోర్టు అభ్యంతరాలు, ఆదేశాలకు ఈసీఐ చురుగ్గా ప్రతిస్పందించలేదు. ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేసింది. పైగా ఒక విడ్డూరమైన వివరణ జారీ చేసింది. సర్ ముసాయిదా జాబితాలో పేరు గల్లంతైనవారు ఫారం6ను సమర్పించడం ద్వారా తిరిగి ఓటరుగా నమోదు చేసుకోవచ్చని ఈసీఐ స్పష్టం చేసింది. ప్రస్తుతం సాగుతున్న సర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల ముసాయిదా జాబితాలో పేరు గల్లంతైనవారు ఫారం6తో పాటు మొదటిసారి ఓటరుగా నమోదు చేసుకుంటున్నామన్న ధ్రువీకరణ కూడా ఇవ్వాల్సి ఉంటుంది. 'పాత ఓటర్లు ఫారం6 సమర్పించినట్టయితే వారిపై ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 31 కింద చర్యలు తీసుకోవడం ఉండదు. కేవలం చట్టవిరుద్ధంగా, తప్పుడు ధ్రువీకరణలు ఇచ్చినవారే చర్యలు ఎదుర్కోవలసివస్తుంది' అని కూడా ఈసీఐ తన వివరణలో స్పష్టంగా పేర్కొంది. మరింత స్పష్టంగా చెప్పాలంటే, మీరు తప్పుడు ధ్రువీకరణలు ఇస్తున్నారన్న వాస్తవం మాకు తెలుసు. అయినప్పటికీ మిమ్ములను నిబంధనల ప్రకారం శిక్షించం అని ఈసీఐ అభయమిచ్చింది!

తెలంగాణ విద్యా వ్యవస్థలో భారీ మార్పులు..

రాష్ట్ర విద్యా వ్యవస్థలో భారీ మార్పులకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచే పాఠశాల విద్యలో 10+2 విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఆధునిక అవసరాలకు అనుగుణంగా విద్యా విధానాన్ని మార్చడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం విద్యాశాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో సీఎం పలు కీలక సూచనలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. సంస్కరణల అమలులో ఏ ఒక్క విద్యార్థికి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో నర్సరీ నుంచి 12వ తరగతి వరకు పాఠశాల విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం పేర్కొన్నారు. 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉన్నత విద్యగా పరిగణించి విద్యార్థులకు ప్రత్యేక విద్య అందించాలని సూచించారు. విద్యార్థులకు 12వ తరగతి నుంచే నైపుణ్య శిక్షణ (స్కిల్లింగ్) అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని సీఎం స్పష్టం చేశారు.

అమిత్ షా విశాఖ పర్యటన రద్దు

విశాఖపట్నం వేదికగా గురువారం ప్రారంభం కానున్న ప్రతిష్ఠాత్మక 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరు కావడం లేదు. అనివార్య కారణాల వల్ల ఆయన విశాఖ పర్యటన రద్దయినట్లు కేంద్ర హోంశాఖ అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి కూడా సమాచారం అందించింది. దీంతో అమిత్ షా స్థానంలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. విశాఖలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నవంబర్ 12, 13 తేదీల్లో రెండు రోజుల పాటు ఈ భాగస్వామ్య సదస్సు నిర్వహించనున్నారు. సీఐఐ, కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ పరిధిలోని డీపీఐఐటీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా ఈ భారీ ఈవెంట్‌ను ఏర్పాటు చేశాయి. 'నావిగేటింగ్ న్యూ వరల్డ్ ఆర్డర్: ట్రేడ్, టెక్నాలజీ, ట్రస్ట్' అనే ప్రధాన ఇతివృత్తంతో ఈ సదస్సు జరుగుతోంది. దీనికి దాదాపు 58 దేశాల నుంచి దౌత్యవేత్తలు, అంతర్జాతీయ పారిశ్రామిక ప్రముఖులు హాజరవుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సదస్సుకు కో-ఛైర్మన్ గా వ్యవహరిస్తున్నారు. షెడ్యూల్ ప్రకారం నవంబర్ 13న జరిగే ముగింపు సమావేశానికి భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

ఏపీలో కొత్త పార్టీని ప్రకటించిన విజయసాయిరెడ్డి..

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరో నూతన పార్టీ ఆవిర్భవించింది. మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి తన కొత్త రాజకీయ పార్టీని అధికారికంగా ప్రకటించారు. పార్టీ పేరు 'పరివర్తన రాజనీతి పార్టీ' (పీఆర్పీ) అని ఆయన వెల్లడించారు. విజయవాడలో నిర్వహించిన సభలో వేదపండితుల ఆశీర్వచనాల నడుమ ఆయన పార్టీ పేరును ప్రకటించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. జెండాను కాషాయ, తెలుపు రంగులతో రూపొందించారు. జెండా మధ్యలో ధర్మచక్రం గుర్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన మద్దతుదారులు, అభిమానులతో విజయసాయిరెడ్డి 'పీఆర్పీ' అంటూ నినాదాలు చేయించారు. సభకు వచ్చిన కార్యకర్తలు 'జై శ్రీరామ్', 'విజయసాయిరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అభిమానులు ఆయనను భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం స్పష్టమైన రాజకీయ శూన్యత ఉందని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. అధికారంలో ఉన్న టీడీపీ, ప్రతిపక్ష వైఎస్సార్సీపీ రెండింటి తీరుతో ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, ఈ నేపథ్యంలో ప్రజలకు బలమైన ప్రత్యామ్నాయం అవసరమని భావించి కొత్త పార్టీని తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు. రెండు పార్టీలు, రెండు కుటుంబాల రాజకీయ ఆధిపత్యానికి ముగింపు పలకడమే తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. దేశభక్తి, ప్రజా సంక్షేమం, ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల పరిరక్షణే ధ్యేయంగా తమ పార్టీ పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఏపీని కేవలం రెండు కుటుంబాలు మాత్రమే పాలించాలా? అని ఆయన ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు వైసీపీ కీలక నేతగా పనిచేసిన విజయసాయిరెడ్డి, ఇప్పుడు సొంతంగా పార్టీని స్థాపించి ప్రత్యక్ష రాజకీయాల్లో సరికొత్త ప్రయాణాన్ని ప్రారంభించారు.

రూ.3,230 కోట్లతో 'యుగే యుగీ భారత్' మ్యూజియం..

ఈ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (జజజూా) అధికారికంగా ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు మొత్తం అంచనా వ్యయం రూ.3,230 కోట్లుగా నిర్ణయించారు. న్యూఢిల్లీలోని రైసినా హిల్స్‌పై రాష్ట్రపతి భవన్‌కు ఇరువైపులా ఉన్న చారిత్రక నార్త్, సౌత్ బ్లాకుల్లో ఈ సరికొత్త జాతీయ మ్యూజియాన్ని ఏర్పాటు చేయనున్నారు. 1912 నుంచి 1931 మధ్య కాలంలో నిర్మించిన ఈ కట్టడాల్లో ప్రస్తుతం కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాలు ఇతర నూతన భవనాల్లోకి మారిన తర్వాత, వాటిని ప్రజా సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దుతారు. ఈ క్రమంలో భవనాల అసలు శైలి, చారిత్రక నిర్మాణ వారసత్వానికి ఎలాంటి విఘాతం కలగకుండా పునరుద్ధరించనున్నారు. ఈ మ్యూజియం ద్వారా భారతదేశ అనాది నాగరికతా ప్రయాణం, వైవిధ్యం, భౌతిక మరియు అభౌతిక వారసత్వాన్ని సమగ్రంగా ప్రదర్శించనున్నారు. అత్యాధునిక ఇమ్మర్సివ్ సాంకేతికత, సందర్శకులను ఆకట్టుకునే ప్రత్యేక థీమాటిక్ గ్యాలరీలతో అంతర్జాతీయ స్థాయి మ్యూజియాలకు ధీటుగా దీనిని రూపొందిస్తున్నారు. పూర్తయిన తర్వాత సుమారు 1,78,509 చదరపు మీటర్ల విస్తీర్ణంతో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రదర్శనా స్థలం (డిస్‌ప్లే ఏరియా) కలిగిన మ్యూజియంగా ఇది రికార్డు సృష్టించనుంది. ఈ ప్రాజెక్టును 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి 2030-31 వరకు దశలవారీగా పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా మొదటి పబ్లిక్ గ్యాలరీ అయిన 'అడోర్న్‌మెంట్'ను నార్త్ బ్లాక్‌లో 2027 ద్వితీయార్థంలో సందర్శకులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ మ్యూజియాన్ని ఏటా దాదాపు ఒక కోటి మందికి పైగా సందర్శిస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. కేబినెట్ ఆమోదించిన రూ.3,230 కోట్ల నిధులను గ్యాలరీల అభివృద్ధి, ప్రాచీన వస్తువుల భద్రత, పరిరక్షణ, సందర్శకుల సౌకర్యాలు, ల్యాండ్‌స్కేపింగ్, ఇంటెలిజెంట్ బిల్డింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్, అధునాతన మౌలిక వసతుల కల్పన కోసం వినియోగిస్తారు. భవిష్యత్తులో టికెట్ల విక్రయాలు, ఆహార మరియు పానీయాల విభాగాలు, ప్రత్యేక కార్యక్రమాల వేదికల అద్దెలు, డిజిటల్ అనుభవాలు, గైడెడ్ టూర్లు మరియు ప్రత్యేక రిటైల్ ఔట్‌లెట్ల ద్వారా మ్యూజియానికి అవసరమైన ఆదాయాన్ని సమకూర్చుకోనున్నారు. ఈ ప్రాజెక్టును ప్రధాని నరేంద్ర మోదీ 2023 మే 18న తొలిసారిగా ప్రకటించగా, 2026 జూలై 27న పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డు దీనికి ప్రాథమిక అనుమతులు మంజూరు చేసింది. తాజా కేబినెట్ ఆమోదంతో పనులు మరింత వేగవంతం కానున్నాయి.

స్వచ్ఛ నగరం విశాఖ

ప్రత్యేక గుర్తింపు పొందగా... పారిశుధ్య భాగస్వామ్య విభాగమైన 'స్వచ్ఛ షెహర్ జోడి'లో కుప్పం, తిరుపతి దేశంలోనే 3వ ర్యాంకులో నిలిచాయి. బుధవారం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల ప్రదానోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దేశవ్యాప్తంగా వివిధ కేటగిరీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నగరాలకు ఈ కార్యక్రమంలో అవార్డులు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ సాధించిన అవార్డులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, అధికారులు అందుకున్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ భవన్‌లో అధికారులతో కలిసి ఆ వివరాలను నారాయణ మీడియాకు వివరించారు. రాష్ట్రానికి దక్కిన పురస్కారాలతోపాటు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల వివరాలను మంత్రి వెల్లడించారు.

25 శాతం పురస్కారాలు ఏపీకే: నారాయణ 'స్వచ్ఛ సర్వేక్షణ్' అవార్డుల్లో ఆంధ్రప్రదేశ్ విశేష ప్రతిభ కనబరిచిందని మంత్రి నారాయణ చెప్పారు. జాతీయ స్థాయిలో ఏకంగా 25 శాతం పురస్కారాలను ఏపీ కైవసం చేసుకుందన్నారు. గతంలో 78 అవార్డులకుగాను ఏపీకి కేవలం ఐదు లభించగా, ఈ ఏడాది ప్రకటించిన 60 పురస్కారాల్లో 6 దక్కాయని చెప్పారు. హిల్‌స్టేషన్లు, రివర్ సిటీలు, కోస్టల్ సిటీలు తదితర వర్గాల వారీగా ఈ పురస్కారాలను కేటాయించారని తెలిపారు. గతేడాది రాష్ట్రంలోని 123 పురపాలక సంఘాలకుగాను 39 అవార్డులకు అర్హత సాధించగా 5 మాత్రమే దక్కాయని (సుమారు 12.5శాతం), ఈసారి 24 మున్సిపాలిటీలు పోటీపడి 6 అవార్డులు సొంతం చేసుకున్నాయని వివరించారు.

22 మంది దివ్యాంగులకు రూ.11 లక్షల విలువైన కృత్రిమ అవయవాల ఉచిత పంపిణీ





నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 11 (నంది పత్రిక) ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, నంద్యాల శాఖ మరియు భారత్ వికాస్ పరిషత్, నంద్యాల శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు అండగా నిలవాలనే గొప్ప సంకల్పంతో ఉచిత కృత్రిమ అవయవాల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆనంద్ గురూజీ ఆధ్వర్యంలో మొత్తం 40 మంది దివ్యాంగులను ఎంపిక చేయగా, వారిలో 22 మందికి ఉచితంగా కృత్రిమ కాళ్లను అందజేయడం జరిగింది. ఒక్కొక్క కృత్రిమ అవయవం విలువ సుమారు రూ. 50,000 కాగా, మొత్తం 22 మందికి సుమారు రూ. 11 లక్షల విలువైన కృత్రిమ అవయవాలను ఉచితంగా అందించడం విశేషం. ఈ మహత్తర సేవా కార్యక్రమానికి షేర్ ఇండియా వ్యవస్థాపకులు ప్రొఫెసర్ పి. సుధాకర్ రెడ్డి డా. ప్రకాష్ శ్రీవాస్తవ మరియు నంద్యాల వాస్తవ్యులు డా. పబ్బు చిరంజీవి దీక్షిత్ అందించిన సహకారం ఎంతో అభినందనీయం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆపద్బాంధవ సేవా సమితి అధ్యక్షులు గోళ్ళసుదర్శన్ కౌన్సిలర్ ఖండే శ్యామ్ సుందర్ లాల్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ సభ్యులు జెట్టి వెంకటేశ్వరులు పాలూరు రాజా కూరాకు వీరాంజనేయ ప్రసాద్ ధనుంజయ వర్మ జనార్ధన్ తదితరులు పాల్గొని కార్యక్రమ విజయవంతానికి తమ సహకారాన్ని అందించారు.

ఆనంద్ గురూజీ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా నంద్యాల పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో వేలాది సేవా కార్యక్రమాలను లక్షలాది రూపాయల వ్యయంతో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ 20 సంవత్సరాల సేవా ప్రయాణంలో అన్నదాన కార్యక్రమాలు, పేదలకు కంటి ఆపరేషన్లు, ఉచిత వైద్య శిబిరాలు, దుస్తుల పంపిణీ, నిరుపేద వధూవరుల వివాహాలకు ఆర్థిక సహాయం, పేద విద్యార్థులకు విద్యా సహాయం వంటి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజానికి తమ వంతు సహకారం అందించడం జరిగిందని పేర్కొన్నారు. అయితే ఇన్ని సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ, ఈరోజు దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు అందించే కార్యక్రమం మాత్రం తన హృదయాన్ని ఎంతగానో కదిలించిందని, కంటతడి పెట్టించిందని భావోద్వేగంగా తెలిపారు. "మేము దివ్యాంగులకు సేవ చేశామని చెప్పుకోవడం లేదు. మాకు సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించినది వారే. వారి జీవితాల్లో కొంత వెలుగును నింపే అవకాశం మాకు కల్పించిన ప్రతి ఒక్క దివ్యాంగుడికి నా హృదయపూర్వక పాదాభివందనాలు తెలియజేస్తున్నాను. వారి ముఖాల్లో కనిపించిన ఆనందమే మాకు నిజమైన సంతృప్తి." ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగించడానికి భగవంతుడు తమకు ఆయురారోగ్యాలు, శక్తి సామర్థ్యాలు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నానని, దాతలు, సేవా సంస్థలు, మిత్రులు అందించే సహకారంతో భవిష్యత్తులో మరిన్ని బృహత్తర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆనంద్ గురూజీ తెలిపారు. "మనిషి జీవితంలో సంపాదించేది సంపద మాత్రమే కాదు మనం చేసే సేవ ద్వారా ఇతరుల జీవితాల్లో నింపే ఆనందమే నిజమైన సంపద." ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రొఫెసర్ పి. సుధాకర్ రెడ్డి గారికి, వైద్యులకు, ముఖ్య అతిథులకు, భారత్ వికాస్ పరిషత్ సభ్యులకు, రెడ్‌క్రాస్ సభ్యులకు, దాతలకు మరియు కార్యకర్తలకు ఆనంద్ గురూజీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

భాజపా రాష్ట్ర నేతలతో అభిరుచి మధు బృందం మర్యాదపూర్వక భేటీ

నూతన కౌన్సిలర్ పబ్బతి వేణుగోపాల్‌ను అభినందించిన బీజేపీ రాష్ట్ర పెద్దలు పాల్గొన్న బీజేపీ సీనియర్ నాయకులు మేడ మురళి, నంద్యాల బీజేపీ కో కన్వీనర్, కార్పొరేటర్ కాశీ విశ్వనాథ్



నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 11 (నంది పత్రిక) : భాజపా రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్, జోనల్ ఇన్‌ఛార్జి దయాకర్ రెడ్డి లను పార్టీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా మున్సిపల్ కౌన్సిలర్‌గా గెలిచిన పబ్బతి వేణుగోపాల్, నాయకులు మేడ మురళి, జిల్లా కో-ఇన్‌ఛార్జి, కార్పొరేటర్ కాశీ విశ్వనాథ్ తో కలిసి ఆయన రాష్ట్ర నేతలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులకు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సత్కరించారు.

నూతన కౌన్సిలర్ వేణుగోపాల్‌కు అభినందనలు ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్‌గా విజయం సాధించిన పబ్బతి వేణుగోపాల్‌ను రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ,సంఘటన మంత్రి మధుకర్ ,జోనల్ ఇన్‌ఛార్జి దయాకర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ వార్డు అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు.

పార్టీ బలోపేతంపై దిశానిర్దేశం అనంతరం జిల్లాలో పార్టీ సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యలపై చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి రాష్ట్ర నేతలు దిశానిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్తూ జిల్లాలో పార్టీ విస్తరణకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు తెలిపారు.







గ్రామ పంచాయతీ ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాలి

ఎన్నికల విధులపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల బ్యూరో, నవంబర్ 11(నంది పత్రిక):- గ్రామ పంచాయతీ-2026 రెండో సాధారణ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించనున్న నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని రిటర్నింగ్ అధికారులు ఎంపీడీవో లు, ఎం ఓ టీ లు, టి ఓ టి అధికారులను జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులు ఎంపీడీవో లు, ఎం ఓ టీ లు, టి ఓ టి ల కు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ పత్రాల పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణ, పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా తయారీ, బ్యాలెట్ పేపర్ రూపకల్పన, అభ్యర్థులకు ఎన్నికల గుర్తింపు కేటాయింపు తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం 408 గ్రామ పంచాయతీలను 175 క్లస్టర్లుగా విభజించి, ప్రతి క్లస్టర్‌కు ఒకరి చొప్పున 175 మంది స్టేజ్-1 రిటర్నింగ్ అధికారులను నియమించినట్లు తెలిపారు. మొదటి విడత 9 మండలాలు రెండవ విడత 11 మండలాలు మూడవ విడత 8 మండలాల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ మున్సిపల్ ఎన్నికలతో పోలిస్తే మరింత విస్తృతమైన ప్రక్రియ అని తెలిపారు. ఎన్నికల నిబంధనలు, ముఖ్యంగా రిజర్వేషన్లకు సంబంధించిన అంశాలపై అధికారులు పిక్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు.



ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు ప్రభుత్వ ఉద్యోగులుగా, చట్టాన్ని అమలు చేసే బాధ్యత కలిగిన పౌరులుగా ఎన్నికల సంఘం నిర్దేశించిన చట్టపరమైన నిబంధనలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఎలాంటి రాజకీయ లేదా ఇతర ఒత్తిళ్లకు తలొగ్గకుండా పూర్తి నిబద్ధతతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో అనుసరించాల్సిన విధానాలు, అవసరమైన పత్రాలు, జిరాక్స్ కాపీలు, కుల ధ్రువీకరణ పత్రాలు, అభ్యర్థుల అర్హతలు, ఇతర ఎన్నికల నిబంధనలపై రిటర్నింగ్ అధికారులు పూర్తి స్పష్టత కలిగి ఉండాలని తెలిపారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులకు ఎన్నికల నియమ నిబంధనలపై సరైన సమాచారం అందించాలని, వారి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. నామినేషన్ పత్రాలు, అఫిడవిట్లు, వయస్సుకి సంబంధించిన డిక్లరేషన్లు పరిశీలించే సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ పరిశీలన ప్రక్రియలో రిటర్నింగ్ అధికారులు ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలను కచ్చితంగా పాటించాలని తెలిపారు. నామినేషన్ల పరిశీలన అనేది ఎన్నికల ప్రక్రియ అత్యంత కీలకమైన దశ అని, ఈ దశలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి అధికారి తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి, గ్రామ పంచాయతీ ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు కృషి చేయాలని ఆదేశించారు.

ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



నంద్యాల బ్యూరో, నవంబర్ 11(నంది పత్రిక):- మహనీయ విద్యావేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను బుధవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గారి ఆదేశాల మేరకు, జిల్లా రెవెన్యూ అధికారి సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, ఉర్దూ అకాడమీ, మైనారిటీ సంక్షేమ శాఖ ఉద్యోగులు, వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ తదితరులు పాల్గొని మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ రామునాయక్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ పోషించిన కీలక పాత్రను, స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యారంగ అభివృద్ధికి ఆయన చేసిన విశేష కృషిని స్మరించుకున్నారు. విద్య ద్వారానే సమాజ అభ్యున్నతి, జాతీయ సమైక్యత, సామాజిక సామరస్యం సాధ్యమనే ఆయన ఆశయాలు నేటికీ సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో ఆయన అందించిన అమూల్యమైన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.

వెలుగోడు సహకార సంఘం పరిధిలోని సభ్యులకు ముఖ్య గమనిక: జనవరిలో ఎన్నికలు ఓటు హక్కు సరిచూసుకోవాలని పిలుపు.

వెలుగోడు (నందిపత్రిక, నవంబర్ 11): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రానున్న జనవరి నెలలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినట్లు వెలుగోడు సహకార సంఘ అధ్యక్షుడు శివ శంకర్ రెడ్డి, సీఈఓ బి. జంబులయ్య సంయుక్తంగా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వెలుగోడు సహకార సంఘ పరిధిలోని సభ్యులు, రుణాలు పొందిన రైతులు మరియు ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు నమోదును తక్షణమే సరిచూసుకోవాలని కోరారు. సంఘం ఆఫీసు నందు అందుబాటులో ఉన్న పాత ఓటర్ల జాబితాలో తమ పేరు ఉందో లేదో తనిఖీ చేసుకుని, తమ ఓటు హక్కును నిర్ధారించుకోవాలని సూచించారు. సరైన పత్రాలతో ఓటును సరిచూసుకోని వారి ఓటు హక్కును పైఅధికారుల ఆదేశాల మేరకు తొలగించడం జరుగుతుందని స్పష్టం చేశారు.

తీసుకురావాల్సిన ముఖ్యమైన పత్రాలు: సభ్యులు తమ ఓటు హక్కు నిర్ధారణ కోసం సహకార సంఘం కార్యాలయానికి వచ్చేటప్పుడు క్రింది పత్రాలను తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు: ఆధార్ కార్డు జిరాక్స్ పొలం పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ ప్రస్తుతం నాటికి సంబంధించిన 1-బి సరికొత్త నకలు రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు కావున, సహకార సంఘ పరిధిలోని ఓటర్లందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఓటు హక్కును పటిష్టం చేసుకోవాలని అధ్యక్షుడు శివ శంకర్ రెడ్డి, సీఈఓ బి. జంబులయ్య కోరారు.



ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

మౌలానా అబుల్ కలాం ఆజాద్ కు ఘన నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్


నంద్యాల క్రైం, నవంబర్11(నంది పత్రిక):- నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆజాద్ చిత్రపటానికి జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. 1888 నవంబర్ 11న జన్మించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ విద్యావేత్త, రచయిత, పాత్రికేయుడని కొనియాడారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొని, దేశ ఐక్యత, సమగ్రత, మత సామరస్యం కోసం విశేషంగా కృషి చేశారని తెలిపారు. స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా సేవలందించి, విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాల అభివృద్ధి, సాంకేతిక విద్యా విస్తరణకు పునాదులు వేయడంలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. నేడు ఆయన జన్మదినంను దేశవ్యాప్తంగా జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించుకోవడం ఆయన విద్యారంగానికి అందించిన సేవలకు నిదర్శనమని తెలిపారు. 1992లో మరణానంతరం భారతరత్న పురస్కారంతో గౌరవించబడ్డారని, ఆయన దేశభక్తి, విద్యా దృక్పథం, జాతీయ సమైక్యతా భావం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఖాదర్ భాషా, ఏఆర్ అడిషనల్ ఎస్పీ చిన్నికృష్ణ, ఆర్ ఐ సురేష్, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ స్వామి నాయక్, ఆర్ ఎస్ ఐ హర్షవర్ధన్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



చిక్కారో! చచ్చారే!

మండల ప్రాదేశిక సభ్యుల ఎన్నికలు పూర్తి అయి వారం రోజులు అవుతుంది. ఈ ఎన్నికల ప్రభావం నుండి వివిధ పార్టీలకు చెందిన ఇంకా తేరుకోలేదు. మరో వారం రోజుల్లో సర్పంచ్ ల ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ రాబోతూ ఉంది. ఈ నేపథ్యంలో సర్పంచ్ పదవులకు అభ్యర్థులను ఎంపిక చేసుకునేందుకు వివిధ పార్టీలకు చెందిన నాయకులు సమాలోచనలలో మునిగితేలుతున్నారు.

బండి ఆత్మకూరు నంది పత్రిక నవంబర్ 11: సర్పంచి పదవులకు సంబంధించి మరో వారం రోజుల్లో నోటిఫికేషన్ రాబోతూ ఉండటంతో అభ్యర్థులను ఎవరిని నిలబెట్టాలా! అని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు అభ్యర్థుల వేటలో పడుతున్నారు. వారం రోజుల క్రితం జరిగిన ఎంపిటిసి ఎన్నికలలో జరిగిన ఖర్చులను గురించి పార్టీలకు చెందిన నాయకులు లెక్కలు వేసుకుంటున్నారు. అన్ని పార్టీల కు చెందిన నాయకులకు ఎంపీటీసి ఎన్నికలలో ఖర్చులు తడిసి మోపెడు అయ్యాయి. ప్రధానంగా మద్యం సీసాల ఖర్చులకే నాయకుల జేబులకు చిల్లులు పడ్డాయి. ఈ తరుణంలో సర్పంచ్ పదవులకు ఎన్నికల గడువు సమీపిస్తూ ఉండటంతో, మళ్లీ ఖర్చులు పెరిగే అవకాశం ఉంటుందని నాయకులు ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా ఎన్నికలలో మహిళలకు ప్రభుత్వం 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన విషయం హర్షనీయమే అయినప్పటికీ, మహిళలను పక్కనపెట్టి, పురుష పుంగవులే మొన్న జరిగిన ఎంపీటీసీ ఎన్నికలలో పోటీపడ్డారు. నామినేషన్ల ఘట్టంలో సంతకాలు పెట్టడం వరకే మహిళలు పరిమితమయ్యారు అన్నది నగ్న సత్యం. తర్వాత జరిగిన ఎన్నికలలో ప్రధాన పార్టీలకు చెందిన నాయకులే గ్రామాలలో ప్రచారం నిర్వహించి, తమ పౌరుషత్వాన్ని చాటుకున్నారు. చివరకు త్వరలో జరగబోయే సర్పంచి ఎన్నికలలో కూడా నాయకులు ఇదే పంతాను అనుసరించబోతున్నారు. బండి ఆత్మకూరు మండలంలో సర్పంచి పదవులకు సంబంధించిన వివరాలను పరిశీలిస్తే.... ఏ కోడూరు జనరల్ మహిళ, బి కోడూరు జనరల్, బండి ఆత్మకూరు బీసీ జనరల్, భోజనం ఎస్సీ మహిళ, చిన్నదేవలాపురం జనరల్ మహిళ, లింగాపురం, ఈర్నపాడు జనరల్, అడమల కాల్వ బీసీ మహిళ, పార్నపల్లె జనరల్, పెద్దదేవలాపురం ఎస్టి మహిళ, సంతజూటూరు జనరల్ మహిళ, సింగవరం ఎస్సీ జనరల్, ఎర్రగుంట్ల బీసీ జనరల్, గాలి చెన్నయ్యపాలెం జనరల్, కాకునూరు ఎస్సీ మహిళ, నారాయణపురం ఎస్సీ జనరల్, రామాపురం జనరల్ మహిళ, సోమయాజుల పల్లె బీసీ జనరల్, పరమటూరు బీసీ మహిళలకు రిజర్వేషన్లు కల్పించారు. ప్రస్తుతం బీసీ ఎస్సీ ఎస్టీలకు కేటాయించిన స్థానాలలో పోటీ చేసేందుకు చాలామంది వెనుకంజ వేస్తున్నారు. ప్రధానంగా ఈ ఎన్నికలలో పోటీ చేసేందుకు గ్రామాలలోని అగ్రకులాలకు చెందిన నాయకుల కనుసన్నల్లోనే సర్పంచి పదవులకు పోటీ చేసేందుకై ఎన్నికల రంగంలో దూకాల్సి ఉంది. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని చాలామంది ఎన్నికల పోటీలో దిగేందుకు వెనుకంజ వేస్తున్నారు. గత పది సంవత్సరాల కాలంలో జరిగిన ఎన్నికలను పరిశీలిస్తే, గ్రామంలోని ప్రధాన నాయకులను నమ్ముకొని, ఆస్తులను సైతం అమ్ముకొని , చాలామంది బడుగు బలహీన వర్గాలకు చెందిన నాయకులు దివాలా తీశారు. సర్పంచ్ ఎన్నికలలో గెలిచినప్పటికీ, తర్వాత విందులు వినోదాల పేరిట లక్షల రూపాయలలో ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు చెందిన వ్యక్తులను అగ్రకులాలకు చెందిన నాయకులు నిండా ముంచేశారు.ఆస్తులను అమ్ముకొని సర్పంచ్ పదవులను అలంకరించినప్పటికీ, గ్రామాభివృద్ధి విషయం పక్కన పెడితే, ఆర్థికంగా ఎదిగింది మాత్రం సున్నా! ప్రస్తుతం జరగబోయే సర్పంచ్ ఎన్నికలలో ఇదే తీరు ఉంటే, ఎస్సీ బీసీ ఎస్టీ కులాలకు చెందిన నాయకులు ఈ ఎన్నికలలో ఆర్థికంగా నిండా మునిగిపోయే ప్రమాదం ఉంది. కాబట్టి ఎన్నికలలో పోటీ చేసే బడుగు బలహీన వర్గాలకు చెందిన వ్యక్తులు అగ్రకులాల నాయకుల చేతికి చిక్కారో! చచ్చారే!



ప్రారంభమైన పంట కోతలు



బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 11 : బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కాకనూరు గ్రామంలో ఏఓ పవన్ కుమార్ బుధవారం వరి పొలంలో పంటకోత ప్రయోగాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మాట్లాడుతూ పంట కోత ప్రయోగాలు మండలంలో జోరుగా కొనసాగుతున్నాయి అని వరి సరాసరి దిగుబడి ఆశాజనకంగా ఉందన్నారు. మండలంలో ఈ ఏడాది వరి సాధారణ విస్తీర్ణం 27000 ఎకరాలు గాను 16000 ఎకరాలు మాత్రమే రైతులు వరిసాగు చేశారన్నారు. ఈఏడాది ఎల్లినో వర్షాభావ పరిస్థితుల వలన సాధారణ విస్తీర్ణం కన్నా తక్కువ వరి సాగు చేశారని వేసిన పంటలు చేతికి రావడంతో కోతలు మొదలయ్యాయి అన్నారు. వరి పంట నష్టపరిహారాలు చెల్లింపుకు, పంట దిగుబడులను పసిగట్టేందుకు పంట కోత ప్రయోగాలు ఉపయోగపడనున్నాయి అని ఆయన తెలిపారు. పొలంలో 25 చదరపు మీటర్ల విస్తీర్ణంలోని పంటను ఇందుకు ప్రామాణికంగా తీసుకుని ఇందులోని పంటను కోసి పంట పనలను బయటకు తెచ్చి వేరుగా వేస్తారు. ఈపనలను కొట్టి,తూర్పారబట్టి విత్తనాలను, వరి గడ్డిని వేరుచేస్తారు. ఎకరా విస్తీర్ణంలోని 162 చదరపు మీటర్లలో దిగుబడిని లెక్కించి బస్తాలలోని పంట నిల్వ ఆధారంగా సరాసరి పంట దిగుబడి నిర్ణయిస్తామన్నారు. కాకునూరు గ్రామంలోని రైతు పెద్ద వెంకటయ్య సర్వే నంబర్ 341 వరి ఆర్ఎన్ఆర్15048 రకం 5శ5 చదరపు మీటర్లు 21.8 కేజీలు దిగుబడి రాగా ఎకరానికి 45 బస్తాలు (78 కేజీల) దిగుబడిని అంచనా వేయడమైనది.ఈ ఏడాది వరి దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయని ఏఓ పవన్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఓతో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది యశోద ఫసల్ బీమా ఏజెంట్ మునావర్ పలువురు రైతులు పాల్గొన్నారు.



విద్యార్థినీలకు దోమ తెరలు పంపిణీ.

ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ షేక్ రజాక్.



బేతంచెర్లనవంబర్12(నందిపత్రిక). బేతంచర్ల మలేరియా యూనిట్ అధికారి సుబ్బరాజ బుధ వారం స్థానిక కస్తూరిబా బాలికల విద్యాలయం నందు విద్యార్థినీ లకు దోమ తెరలు పంపిణీ చేశారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ శారద భాయ్ మరియు జిల్లా మలేరియా శాఖ అధికారి చంద్ర శేఖర్ రావు ఆదేశాల మేరకు, ఈ దోమ తెరలను పంపిణీ చేశారు.దోమ కాటు వ్యాధులైన మలేరియా,డెంగ్యూ, చికున్ గున్యా, బోధకాలు మరియు మెదడు వాపు వ్యాధులు రాకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా చర్యలో భాగంగా ప్రభుత్వం ఈ దోమ తెరలను పంపిణీ చేశారు.కావున విద్యార్థులందరూ రాత్రి వేళల్లో తప్పకుండా దోమ తెరలను వాడుకోవాలని,స్కూల్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని విద్యార్థులకు తెలియ చేశారు. ఈ కార్య క్రమంలో కస్తూరిభా విద్యాలయం ప్రిన్సిపల్ అభిదా బేగం,స్కూలు ఉపాధ్యాయులు హసీనా, నజీర్,ఆరోగ్య సహాయకులు రామాంజ నేయులు,విజయ కుమార్, సుభాష్ బాబు,ప,ఏ.యన్.యం రేణుక, ఆశా కార్యకర్తలు రాజమ్మ ,లక్ష్మీదేవి స్కూల్ విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.



మహానంది క్షేత్రంలో విపత్తు నివారణపై మాక్ డ్రిల్

భక్తుల భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం

పాల్గొన్న అగ్నిమాపక, పోలీస్, ఆరోగ్య శాఖల సిబ్బంది





మహానంది, నవంబర్ 11 (నంది పత్రిక):-ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానంది దేవస్థానంలో భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని విపత్తు నిర్వహణపై బుధవారం ప్రత్యేక మాక్ డ్రిల్ నిర్వహించారు. ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని జిల్లా అగ్నిమాపక అధికారి శంకర ప్రసాద్, సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి రఘునాథ్ పర్యవేక్షించారు.రద్దీ సమయాల్లో ఆలయ ప్రాంగణం మరియు క్యూలైన్లలో అనుకోకుండా అగ్నిప్రమాదాలు సంభవించినా, తొక్కిసలాట వంటి అత్యవసర పరిస్థితులు ఏర్పడినా ఎలా వ్యవహరించాలనే అంశంపై భక్తులకు, సిబ్బందికి అవగాహన కల్పించారు.ప్రమాద సమయంలో భయాందోళనకు గురికాకుండా సకాలంలో ఎలా స్పందించాలి, ప్రాణనష్టాన్ని ఎలా నివారించాలి అనే విషయాలను సిబ్బంది ప్రత్యక్ష ప్రదర్శన (మాక్ డ్రిల్) ద్వారా వివరించారు. ఎస్ ఐ శివాంజల్, అగ్నిమాపక శాఖ సిబ్బందితో పాటు పోలీస్ శాఖ, ఆరోగ్య శాఖ అధికారులు, ఆలయ సిబ్బంది సమన్వయంతో ఈ ప్రదర్శనలో పాల్గొని భక్తులకు పలు సూచనలు చేశారు. భక్తులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని నివారణ చర్యలను ఆసక్తిగా తిలకించారు.





ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులు జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి.



నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 11 (నంది పత్రిక) ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థుల్ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి అని శ్రీ సంకల్ప్, శాంతినికేతన్ విద్యా సంస్థల అధినేత సుధాకర్ పేర్కొన్నారు.అలెన్ ఐ. ఐ .టి.ఫౌండేషన్ ఆఫ్ లైన్ లో నిర్వహించిన నాలుగు టెస్టుల్లో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు సంజీవనగర్ శ్రీ సంకల్ప్ ఒలింపియాడ్ పాఠశాల లో మంగళవారం అభినందన సభను ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి వారి భవిష్యత్తుకు పటిష్టమైన పునాదులు వేయడమే లక్ష్యంగా ఈ టెస్ట్ లను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమమునకు శ్రీ సంకల్ప్ మరియు శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత సుధాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రతిభను కనబరిచిన తమ విద్యా సంస్థలైన శ్రీ సంకల్ప్ మరియు శ్రీ శాంతినికేతన్ విద్యార్థులకు తరగతుల వారీగా మెడల్స్,ట్రోఫీ మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు.ప్రతి టెస్ట్ నందు మార్కుల పెరుగుదలను కనబరుస్తూ వస్తున్న విద్యార్థులను కూడా ప్రోత్సహించే విధంగా వారికి కూడా బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ సంకల్ప్ మరియు శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థుల మేధోశక్తి, విశ్లేషణాత్మకత, ఆలోచనా సామర్థ్యం, గణిత నైపుణ్యం వంటి అంశాలను పెంపొందించుకోవడానికి తమ పాఠశాల ఎంతగానో పాటుపడుతుందని తెలియజేశారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా పోటీ ప్రపంచానికి అనుగుణంగా తమ జ్ఞానాన్ని విస్తరింప చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు.జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు అవసరమయ్యే మౌలిక పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో తమ పాఠశాల ఎప్పుడూ ముందంజలో ఉంటుందని తెలియజేశారు.నిరంతర సాధన, క్రమశిక్షణ,సమయపాలన,ఏకాగ్రత మొదలగు వాటి ద్వారా మాత్రమే ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయని వివరించారు.

ఉరి వేసుకుని ఇద్దరు ఆత్మహత్య





బనగానపల్లె నవంబర్ 11 నందిపత్రిక బనగానపల్లె మండల పరిధిలో వేరు వేరు ప్రాంతాల్లో బుధవారం ఇరువురు ఒక మహిళా, ఒక పురుషుడు ఉరివేసుకొని బలవన్ మరణాలకు పాల్పడ్డారు. స్థానిక పోలిసుల వివరాల మేరకు బనగానపల్లె పట్టణము మంగళ వారం పేటకు చెందిన లత అనే వివాహిత 27 సంవత్సరాలు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోగా, ఇదే రోజు నందివర్గం పోలిసుస్టేషన్ పరిధిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన దుర్గ అనే యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య కు పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ మేరకు కేసు లు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

లంచం కేసులో నిజామాబాద్ మాజీ సీఐకి జైలు శిక్ష

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న నిజామాబాద్ జిల్లా మాజీ పోలీస్ ఇన్స్పెక్టర్ ధరావత్ బాలాజీకి హైదరాబాద్‌లోని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ప్రత్యేక న్యాయస్థానం శిక్ష ఖరారు చేసింది. ఆయనపై నమోదైన అవినీతి కేసులో నేరం రుజువు కావడంతో కోర్టు ఆయనను దోషిగా తేల్చింది.

నందిపల్లె పంట పొలాల్లో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

మహానంది,నవంబర్ 11 (నంది పత్రిక):-మహానంది మండల పరిధిలోని నందిపల్లె గ్రామ పంట పొలాల్లో బుధవారం ఒక గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. పంట పొలాల్లో మృతదేహం ఉండటాన్ని గమనించిన గ్రామస్తులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారని మహానంది ఎస్ఐ శివాంజల్ తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయిన స్థితిలో ఉన్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. మృతదేహం వద్ద కొన్ని బట్టలు లభించినట్లు పోలీసులు గుర్తించారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న నంద్యాల రూరల్ సీఐ శ్రీనివాస రెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి తరలించడానికి వీలులేని స్థితిలో ఉండటంతో, వైద్యుల బృందం అక్కడే పోస్టుమార్టం ప్రక్రియను నిర్వహించినట్లు ఎస్ఐ వివరించారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతుడు ఎవరు, ఎక్కడి వారు అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు.



ట్రయాథ్లాన్‌లో ప్రతిభ చాటిన నిఖిల్‌ను అభినందించిన జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు

ములుగు నవంబర్ 11 గోవాలో నిర్వహించిన ఐరన్‌మ్యాన్ 70.3 ట్రయాథ్లాన్ పోటీల్లో ప్రతిభ చాటిన ములుగు జిల్లా యువకుడు వజ్జా నిఖిల్‌ను జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు అభినందించారు.బుధవారం జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో నిఖిల్ జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ములుగు మండలం రాయినిగూడెం గ్రామానికి చెందిన నిఖిల్ గోవాలో ఇటీవల నిర్వహించిన ఐరన్‌మ్యాన్ 70.3 ట్రయాథ్లాన్ పోటీల్లో 1.9 కిలోమీటర్ల ఈత, 90 కిలోమీటర్ల సైక్లింగ్, 21.1 కిలోమీటర్ల పరుగును పూర్తి చేసి సత్తా చాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పట్టుదల, క్రమశిక్షణతో కృషి చేస్తే క్రీడల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. నిఖిల్ సాధించిన విజయం జిల్లాలోని యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణించి ములుగు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications #D.NO.: 1-639-1-7-11, NEAR NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPARI, ANANTHAPURAMU, ANDHRA PRADESH-515411, GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No:-APTEL/26/A6831. Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

ప్రజల చెంతకు వెళ్తేనే సమస్యపై పూర్తి అవగాహన

నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



కర్నూల్ సిటీ నంది పత్రిక

ఫిర్యాదుల పరిష్కారంలో భాగంగా ముందుగా ప్రజల చెంతకు వెళ్లి సమస్యలను పరిశీలిస్తేనే వాటిపై పూర్తి అవగాహన వస్తుందని, అర్జీదారులతో నేరుగా మాట్లాడటం వల్ల వారికి సంతృప్తి కలుగుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు స్పష్టం చేశారు. బుధవారం ఇన్‌కమ్ ట్యాక్స్, ఎస్‌బీఐ బ్యాంకు కూడళ్లు, ఏ.క్యాంప్ భరత్ కాలనీ, చల్లావారి వీధి, వీనస్ కాలనీ తదితర ప్రాంతాల్లో పీజీఆర్ఎస్ ఫిర్యాదులకు సంబంధించిన ప్రదేశాలను పరిశీలించారు. అర్జీదారులతో నేరుగా మాట్లాడి సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నిధుల లభ్యతను బట్టి ప్రాధాన్యత క్రమంలో మౌలిక వసతుల పనులను చేపడుతున్నామని, ఆర్థిక భారం లేని పనులను తక్షణమే చేపడతామన్నారు. పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, విద్యుత్ దీపాల మరమ్మతు పనులను వెంటనే చేపడుతున్నామని తెలిపారు. అదేవిధంగా అధ్వానంగా ఉన్న రహదారులపై ప్రస్తుతానికి డబ్ల్యూబీఎం రహదారులను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. నగరాభివృద్ధికి అధికారులు చేస్తున్న కృషిని ప్రజలు అర్థం చేసుకుని తమ వంతు సహకారం అందించాలని కమిషనర్ కోరారు.అనంతరం పరిమళ నగర్‌లోని అన్న క్యాంటీన్‌ను, వెంకటరమణ కాలనీలోని జీటీఎస్ స్టేషన్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ శబ్నం శాస్త్రీ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా, టీఏఈ రాంమోహన్, వెహికల్ ఇన్‌చార్జి కురుబ మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోలీసు శాఖ నిష్పక్షపాతంగా వ్యవహరించాలి: మాజీ ప్రభుత్వ సలహాదారు నాగార్జున రెడ్డి



పోరుమామిళ్ల, నవంబర్ 11 (నంది పత్రిక):రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోలీసు వ్యవస్థ సక్రమంగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని మాజీ పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల సమయంలో పోలీసు శాఖ వ్యవహరించిన తీరుపై దేశవ్యాప్తంగా జాతీయ మీడియా, పత్రికల్లో పలు కథనాలు వెలువడ్డాయని పేర్కొన్నారు. పోలీసుల వ్యవహారశైలిపై మేధావులు, ప్రజలు, ప్రతిపక్షాలు, వామపక్ష నాయకులు తీవ్ర విమర్శలు చేశారని తెలిపారు. ఆ పరిణామాలు పోలీసు వ్యవస్థ ప్రతిష్టకు మాయని మచ్చగా మిగిలిపోయాయని వ్యాఖ్యానిం చారు.ప్రస్తుతం జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలు పార్టీ రహితంగా జరిగే ఎన్నికలని, గత ఎన్నికల్లో చోటుచేసుకున్న సంఘటనలు మరోసారి పునరావృతం కాకుండా పోలీసు శాఖ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అధికార పార్టీకి అనుకూలంగా కాకుండా ప్రతి ఒక్కరికీ సమాన న్యాయం జరిగేలా పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు.సామాన్య ప్రజలు ఎలాంటి భయం, ఒత్తిడి లేకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా భద్రత కల్పించాలన్నారు. గ్రామ ప్రజలు ఎన్నుకునే సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా జరగకపోతే గ్రామాల్లో రాజకీయ కక్షలు, ఘర్షణలు, ఫ్యాక్షన్ వాతావరణం ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అలాంటి పరిస్థితులకు ప్రభుత్వ అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు.తప్పు చేసిన వారికి కర్మ సిద్ధాంతం తప్పదని, మరో రెండేళ్లలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని నాగార్జున రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అధికారులు చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా విధులు నిర్వహించాలని ఆయన కోరారు.

ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

సీపీ నగర్ ఉర్దూ పాఠశాలలో జాతీయ విద్యా దినోత్సవం నిర్వహణ



వెలుగోడు, నవంబర్ 11 (నంది పత్రిక):భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని మండల పరిధిలోని సీపీ నగర్ ఉర్దూ పాఠశాలలో బుధవారం జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయుడి చిత్రపటానికి నివాళులర్పించి, విద్యారంగానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆవాజ్ కమిటీ జిల్లా సభ్యులు షేక్ మహమ్మద్ రఫీ, డాక్టర్ అఫ్రిద్ మాట్లాడుతూ... 1888 నవంబర్ 11న జన్మించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడే కాకుండా, ప్రముఖ విద్యావేత్త, రచయిత, పాత్రికేయుడిగా దేశానికి విశేష సేవలందించారని కొనియాడారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొంటూనే దేశ ఐక్యత, సమగ్రత, మత సామరస్య పరిరక్షణకు కృషి చేశారని గుర్తుచేశారు.స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి, దేశ విద్యారంగ అభివృద్ధికి బలమైన పునాదులు వేశారని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాల అభివృద్ధి, సాంకేతిక విద్య విస్తరణకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. ఆయన సేవలకు గుర్తింపుగా 1992లో మరణానంతరం భారతరత్న పురస్కారం ప్రదానం చేశారని వివరించారు.విద్యతోనే వ్యక్తి వికాసం.. సమాజ అభివృద్ధి సాధ్యమని, విద్యే దేశ ప్రగతికి అసలైన పునాది అని వక్తలు పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణ, పట్టుదలతో చదువుతూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మౌలానా ఆజాద్ ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేసి జాతీయ విద్యా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేష్, ఉపాధ్యాయులు సయ్యద్ సహానా, అక్బర్, నజీరున్నీసా, జాకీర్, ఆవాజ్ మండల కార్యదర్శి టైలర్ నూరుల్లా, యువ నాయకులు ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు.. సర్పంచ్ ఎన్నికల్లో వైసీపీ సత్తా చూపిస్తాం!

అడ్డంకులు, బెదిరింపులకు భయపడేది లేదు.. ప్రతి గ్రామంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను బరిలోకి దింపుతాం

ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

పోరుమామిళ్ల, నవంబర్ 11(నంది పత్రిక):స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార బలంతో ప్రజాస్వామ్యాన్ని అణచివేయాలని చూస్తే సహించేది లేదని, ఎన్ని అడ్డంకులు సృష్టించినా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని బద్వేల్ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి స్పష్టం చేశారు. రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను బరిలో నిలిపి విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ప్రకటించారు.

నామినేషన్ల నుంచి పోలింగ్ వరకు వేధింపులే.. టీడీపీపై ఎమ్మెల్సీ తీవ్ర ఆరోపణలు!

బుధవారం పోరుమామిళ్లలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల ప్రారంభం నుంచి మున్సిపల్ ఎన్నికలు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల వరకు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు అనేక రాజకీయ ఒత్తిళ్లు, బెదిరింపులు, అడ్డంకులు ఎదుర్కొన్నారని ఆరోపించారు.టీడీపీ ఇన్‌చార్జి సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీకి చెందిన వ్యక్తులు పోలీసుల సహకారంతో తమ అభ్యర్థుల నామినేషన్ పత్రాలను చించివేయడం, అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేయడం వంటి ఘటనలకు పాల్పడ్డారని విమర్శించారు.

కలసపాడులో ఎన్నికల ప్రక్రియకు ఆటంకాలు సృష్టించారు!

ముఖ్యంగా కలసపాడు, కాశినాయన, బి.కోడూరు, గోపవరం మండలాల్లో వైఎస్సార్‌సీపీ జడ్పీటీసీ అభ్యర్థులను ప్రచారం నుంచి పోలింగ్ వరకు వివిధ రకాలుగా ఇబ్బందులకు గురిచేశారని తెలిపారు. కలసపాడు మండలంలో పోలింగ్‌కు ముందు రోజు పుత్తా నరసింహారెడ్డి, ఆయన అనుచరులు వందల సంఖ్యలో చేరుకుని తమ పార్టీ అభ్యర్థులను భయపెట్టడం, ఎన్నికల ఏజెంట్లను బయటకు లాగివేయడం, ఎన్నికల పత్రాలను చించివేయడం వంటి చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు.



పదవులకు కోట్ల రూపాయల ముడుపులా? ప్రజాస్వామ్యానికి ఇది విరుద్ధం!

మున్సిపల్ చైర్మన్, ఎంపీపీ, జడ్పీటీసీ వంటి పదవులను ఏకగ్రీవం చేసుకునేందుకు రూ.50 లక్షల నుంచి రూ.6 కోట్ల వరకు ముడుపులు చెల్లించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజల ఓట్లతో గెలవాల్సిన పదవులను డబ్బుతో దక్కించుకోవాలని ప్రయత్నించడం ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.40 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉందని చెప్పుకునే చంద్రబాబు నాయుడు ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించి ప్రజల తీర్పును గౌరవించాలని హితవు పలికారు. ప్రజలపై నమ్మకం ఉంటే ఎన్నికల్లో ఎలాంటి అడ్డంకులు లేకుండా పోటీ చేసి ప్రజా తీర్పును స్వీకరించాలని అన్నారు.

సర్పంచ్ ఎన్నికలకు సిద్ధం.. కార్యకర్తలకు భరోసా!

రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు, బెదిరింపులు, దౌర్జన్యాలకు తావులేకుండా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలని ఎన్నికల అధికారులను కోరారు. వైఎస్సార్‌సీపీ తరఫున పోటీ చేసే నాయకులు, అభ్యర్థులు, కార్యకర్తలు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, పార్టీ నాయకత్వం వారికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రతి గ్రామంలో పార్టీ అభ్యర్థులను నిలబెట్టి వారి విజయానికి నాయకులు, కార్యకర్తలంతా సమష్టిగా కృషి చేస్తామని, ప్రజల మద్దతుతో కూటమి ప్రభుత్వానికి తగిన సమాధానం చెబుతామని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి స్పష్టం చేశారు.ఈ సమావేశంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, పోరుమామిళ్ల మండల అబ్జర్వర్ ఓబుల్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ జీఎం హరీష్ బేతా

మానవహారంగా నిలిచి అవినీతి వ్యతిరేక ప్రతిజ్ఞ చేసిన బ్యాంకు అధికారులు, సిబ్బంది



వెలుగోడు(నంద్యాల,) నవంబర్ 11 (నంది పత్రిక):సమాజంలో రోజురోజుకూ పెరుగుతున్న అవినీతిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్, జనరల్ మేనేజర్ హరీష్ బేతా పిలుపునిచ్చారు. అవినీతి రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ఆయన పేర్కొన్నారు.బుధవారం అవినీతి నిర్మూలన వారోత్సవాల్లో భాగంగా నంద్యాలలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయం నుంచి బ్యాంకు అధికారులు, సిబ్బంది ప్లకార్డులు చేతబట్టి పట్టణ పురవీధుల గుండా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జనరల్ మేనేజర్ హరీష్ బేతా, రీజినల్ మేనేజర్ మేడ సుధాకర్ పాల్గొన్నారు.అనంతరం అధికారులు, సిబ్బంది మానవహారంగా ఏర్పడి అవినీతి నిర్మూలనకు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జీఎం హరీష్ బేతా మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగంలో పారదర్శకత, నిజాయితీ, జవాబుదారీతనం ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రతి ఒక్కరూ అవినీతికి దూరంగా ఉంటూ నిబద్ధతతో విధులు నిర్వహించాలని, బ్యాంకు అభివృద్ధితో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు.అవినీతి నిర్మూలన అనేది ఒక్కరి బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే అవినీతి రహిత సమాజాన్ని నిర్మించగలమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయ అధికారులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు

మౌలానా అబుల్ కలామ్ సేవలను స్మరించుకున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు



పోరుమామిళ్ల, నవంబర్ 11 (నంది పత్రిక):మౌలానా అబుల్ కలామ్ జయంతిని పురస్కరించుకుని జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను పోరుమామిళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కళాశాల రసాయన శాస్త్ర విభాగం, జాతీయ సేవా పథకం విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ శామ్యూల్ డేవిడ్ రాజ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ శామ్యూల్ డేవిడ్ రాజ్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలామ్ భారతదేశ విద్యా వ్యవస్థ రూపశిల్పి అని, స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా ఆధునిక విద్యా వ్యవస్థకు బలమైన పునాది వేశారని తెలిపారు. దేశంలో ఐఐటీ, యూజీసీ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల ఏర్పాటులో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.వైస్ ప్రిన్సిపాల్ ప్రకాశ్ రావు మాట్లాడుతూ విద్యతో పాటు సాహిత్య అకాడమీ, సంగీత నాటక అకాడమీ, లలిత కళా అకాడమీ వంటి సంస్థల ఏర్పాటుకు మౌలానా అబుల్ కలామ్ విశేష కృషి చేశారని తెలిపారు. 14 సంవత్సరాల లోపు పిల్లలకు ఉచిత నిర్బంధ విద్య అందించాలని ఆయన బలంగా ఆకాంక్షించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ సులోచన, డాక్టర్ చెన్నారెడ్డి, చెన్నరాయుడు, నరసింహారెడ్డి, వెంకటప్రియతో పాటు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి

మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు



కర్నూల్ సిటీ నంది పత్రిక మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు భారత జాతి ఎన్నటికీ మరువలేదని మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు ఎం సుధాకర్ బాబు అభిప్రాయపడ్డారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138 వ జయంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆజాద్ చిత్ర పటమునకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కార్యకర్తల సమావేశంలో సుధాకర్ బాబు మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారని 1940 సంవత్సరంలో జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులుగా పని చేశారని, ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని అరెస్టయ్యాడని, ఖిలాఫత్, సహాయ నిరాకరణ, క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని పది సంవత్సరాలు జైలు జీవితం గడిపారని స్వాతంత్ర్యానంతరం భారత మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేశారని, విద్యార్థుల సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి విద్యాభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ కృషి చేశాడని అందుకే ఆయన పుట్టిన రోజును జాతీయ విద్యా దినంగా జరుపు కుంటున్నామని ఆయన మరణానంతరం భారత ప్రభుత్వం భారతరత్న పురస్కారాన్ని ప్రకటించిందని. మౌలానా స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శం కావాలని, ఆయన కీర్తి చిరకాలం నిలవాలని సుధాకర్ బాబు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్సీ బజారన్న, రాష్ట్ర కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు సయ్యద్ ఖాద్రి బాషా, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కే రాఘవేంద్ర రెడ్డి, మైనార్టీ సెల్ సిటీ అధ్యక్షులు అబ్దుల్ హై, ఐ ఎన్ టి యు సి సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు ఈ లాజరస్ కాంగ్రెస్ నాయకులు బి సుబ్రహ్మణ్యం ఆర్ విజయభాస్కర్ మొదలగు వారు పాల్గొన్నారు.

నొస్సం లో రెండిళ్లలో చోరీ

సంజామల నవంబర్ 11నందిపత్రిక సంజామల మండలం నొస్సం గ్రామంలో రెండిళ్ళు, ఒక కిరాణా దుకాణంలో చోరీ జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఈ చోరీలో నిందితుడు రూ. 50000నగదు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు.బాధితుల పిర్యాదు మేరకు సీసీ టివి పూటేజి ఆధారంగా నిందితుడిని గుర్తించామని ఆచూకి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించిన కంపరాజు రాజేష్ గౌడ్

శిరివెళ్ల :– (నంది పత్రిక): సిరివెళ్ల మండల పరిధిలోని నల్లమల అటవీ సమీపంలో గల మహదేవపురం గ్రామానికి చెందిన దాసరి సుబ్బమ్మ అను మహిళ బైపాస్ హార్ట్ సర్జరీ చేసుకున్నందున ఆమెకు వైద్య ఖర్చుల నిమిత్తం గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నేత కంపరాజు రాజేష్ గౌడ్ ఆర్థిక సహాయం అందించారు. పేద ఎస్సీ కుటుంబానికి చెందిన మహిళకు గుండె సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నందున వైద్యులు ఆమెకు శస్త్ర చికిత్స అవసరమని బైపాస్ హార్ట్ సర్జరీ చేయడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. మహదేవపురం గ్రామంలో పలువురు పేద కుటుంబాల వారికి కంపరాజు రాజేష్ గౌడ్ గారు ఆపదలో అండగా నిలుస్తూ ఆదుకుంటూ చేస్తున్న చిన్నపాటి ఆర్థిక సహాయం కొండంత ఆసరాగా నిలుస్తున్నదని గ్రామస్తులు తెలిపారు. బుధవారం దాసరి సుబ్బమ్మ వైద్య ఖర్చుల నిమిత్తం ఆమె కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేసి సాటి మనిషి పట్ల మానవతా హృదయంతో కంపరాజు రాజేష్ గౌడ్ స్పందించారని సంబంధిత కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేల్పుల వెంకటరమణ, మహమ్మద్ హుస్సేన్ సా,బొల్లవరం సాహెబ్ ఇతర ప్రముఖులు గ్రామస్తులు పాల్గొన్నారు.



ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రజలు ఉద్యమాలకు సిద్ధం కావాలి - వామపక్షాల పిలుపు



కర్నూల్ సిటీ నంది పత్రిక ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రజలు ఉద్యమాలకు సిద్ధం కావాలని వామపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చారు రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష పార్టీలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఎన్నికలలో కూటమి పార్టీ చేసిన అక్రమాలకు నిరసనగా కర్నూల్ నగరంలో స్థానిక ధర్నా చౌక్ దగ్గర వామపక్ష పార్టీల నాయకత్వంలో ఆందోళన నిర్వహించారు సిపిఎం ఓల్డ్ సిటీ కార్యదర్శి రాజశేఖర్ సిపిఐ నగర సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పీ.ఎస్. రాధాకృష్ణ ఎం.డి.అంజిబాబు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మునెప్ప సిపిఐ నగర కార్యదర్శి పైగేరి రామకృష్ణారెడ్డి సిపిఎం న్యూ సిటీ కార్యదర్శి టి రాముడు పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మధ్య జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలోను, స్థానిక సంస్థల ఎన్నికలైన జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలలో కూటమి ప్రభుత్వం అక్రమాలకు పాల్పడిందని విమర్శించారు ప్రజాస్వామ్యయు తంగా పనిచేయవలసిన పోలీసు యంత్రంగాన్ని, రెవెన్యూ యంత్రాంగాన్ని పోలింగ్ యంత్రాంగాన్ని వారు తమకు అనుకూలంగా మార్చుకొని ప్రతిపక్ష నాయకుల పైన తీవ్రమైన దాడులకు గు రిచేయడం జరిగిందని అన్నారు నామినేషన్ల పర్వం నుండి కౌంటింగ్ వరకు అడుగడుగునా కూటమి ప్రభుత్వ నాయకులు ప్రతిపక్షాలపై తీవ్రమైన దాడులకు గురి చేయడం జరిగిందని విమర్శించారు నామినేషన్లు వేసే సందర్భంగా అనేకమందిని అడ్డుకోవడం జరిగిందని నామినేషన్ పత్రాలను లాక్కోవడం లాంటి చర్యలు జరిగాయనిదు య్య దబెట్టారు నామినేషన్లు వేసిన తర్వాత నామినేషన్లు ఉపసంహరణ సందర్భంగా అనేకమందిని బెదిరింపులకు గురి చేయడం,బలవంతంగా ఉపసంహరించుకునే టట్లు చేయించడం జరిగిందని ఎన్నికల సందర్భంలో కూడా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే పద్ధతుల్లో పోటీ చేసిన అభ్యర్థులను సైతం పోలింగ్ పరిసర ప్రాంతాలకు రానివ్వకుండా అడ్డుకోవడం అరెస్టులకు పాల్పడడం లాంటి చర్యలు అధికార యంత్రాంగాన్ని ఉపయోగించుకోవడం లాంటి చర్యల ద్వారా కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కూని చేసిందని అన్నారు కౌంటింగ్ సందర్భంగా అనేక అక్రమాలకు పాల్పడ్డారని గెలిచిన అభ్యర్థులను సైతం ఓట్లను తారుమారు చేసి తమ పార్టీ అభ్యర్థి గెలుచుకున్నట్లుగా ప్రకటించిన సంఘటనలు అనేకం జరిగాయని అన్నారు నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల కమిషన్ మొత్తం అధికార పార్టీ కనుసనల్లో పనిచేస్తుందని అందుకు దేశవ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలే కారణమని ఆవేదన వ్యక్తం చేశారు ఒకప్పుడు ప్రభుత్వం అంటే ప్రజలు ఎన్నుకునే ప్రభుత్వంగా ఉండేదని నేడు ఎవరు ఓటు వేయాలనే వారిని వారే నిర్ణయించే పరిస్థితికి ప్రజాస్వామ్యం దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు ఈ ఎన్నికలలో ప్రజల పాత్ర ఏమీ లేదని పోలీసులు టిడిపి గుండాల పాత్ర ఉందని అటువంటి అప్పుడు ఎన్నికలు ఎందుకని వారు ప్రశ్నించారు దాడులు దౌర్జన్యాలతో ప్రజలను రానీయకుండా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే పద్ధతుల్లో ఈ ఎన్నికలు నిర్వహణ జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రజలు ఉద్యమాలకు సిద్ధం కావలసిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలియజేశారూ. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి ఆనంద్ బాబు,సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ఎండీ. షరీఫ్, రామకృష్ణ, అబ్దుల్ దేశాయ్, ఆర్ నరసింహులు,జి.నగేష్, సుధాకరప్ప,కె.అరుణమ్మ, నగర కమిటీ సభ్యులు ఏసు హుస్సేన్ భాష, రజక వృత్తి దారుల సంఘం రాష్ట్ర నాయకులు గురుశేఖర్, సిపిఐ జిల్లా నాయకులు మనోహర్ మాణిక్యం , నగర సహాయ కార్యదర్శి సి మహేష్, నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు కుమార్ అశోక్ రమేష్ అన్వర్ రామాంజి గౌడ్ రామాంజి కల్లూరు రైతు సంఘం నాయకులు రాముడు సులోచనమ్మ దేవి బాయ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని యాదవ సామాజిక వర్గానికి ఇవ్వాలి

అఖిల భారత యాదవ మహాసభ (శతాబ్ది)డిమాండ్



కర్నూలు సిటీ నంది పత్రిక కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని యాదవ సామాజిక వర్గానికి చెందిన పత్తికొండ నియోజకవర్గం తుగ్గలి మండల జడ్పిటిసి మిద్దె గీత కుమారి యాదవ్ కి అవకాశం ఇవ్వాలని అఖిలభారత యాదవ మహాసభ (శతాబ్ది) నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం కర్నూల్ నగరంలో సంఘం కార్యాలయంలో అఖిలభారత యాదవ మహాసభ నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. యాదవ సామాజిక వర్గానికి జడ్పీ చైర్మన్ ఇవ్వాలని తెలియజేస్తున్నాం. కర్నూలు జిల్లాలో గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో యాదవ సామాజిక వర్గం, క్షేత్రస్థాయిలో యాదవ యువత అనేక రూపాల్లో పార్టీకి అండదండగా నిలుస్తూ పార్టీ అనుసరిస్తున్న విధానాలను, ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ముందు వరుసలో నిలబడి పనిచేస్తున్నారు. నాలుగు దశాబ్దాలుగా పార్టీ కొరకు అనేక విధాలుగా పనిచేస్తూ, బీసీ సామాజిక వర్గంలో ప్రధాన పాత్ర వహిస్తున్న యాదవులకు జడ్పీ చైర్మన్ పదవిని ఇవ్వాలని అభ్యర్థిస్తున్నామన్నారు. మిద్దె గీతా కుమారి యాదవ్ విద్యావంతురాలు, తెలుగుదేశం పార్టీలో బాధ్యత కలిగిన కుటుంబంగా గుర్తింపు తెచ్చుకున్న ది అన్నారు. సామాజిక స్పృహ కలిగిన కుటుంబంగా వ్యవహరిస్తుందనీ అంతేకాక కర్నూలు జిల్లాలో నేటి వరకు ఉన్నత పదవుల్లో యాదవ సామాజిక వర్గానికి సరియైన స్థానం లభించలేదన్నారు జిల్లాలో ఉన్నత స్థానం కలిగిన జడ్పీ చైర్మన్ పదవిని మిద్దె గీతా కుమారి యాదవ్ కి ఇవ్వడం ద్వారా, యాదవ సామాజిక వర్గం మరింత రెట్టింపు ఉత్సాహంతో పార్టీకి, ప్రజలకు పనిచేసే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. మహిళలకు స్థానం కల్పించడం ద్వారా, మహిళా ప్రాధాన్యత కల్పించడం ద్వారా, మిద్దె గీత కుమారి యాదవ్ కి ఆదర్శమైన స్థానం లభిస్తుందని భావిస్తున్నామని తెలిపారు కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ (శతాబ్ది)

రాయలసీమ జిల్లాల కన్వీనర్ టి శేషఫణి యాదవ్, జిల్లా అధ్యక్షులు సింధు నాగేశ్వరరావు యాదవ్ జిల్లా యాదవ యూత్ కన్వీనర్ వన్నూరు రమేష్ యాదవ్, యాదవ సంఘం సీనియర్ నాయకులు సదానంద స్వామి యాదవ్, మోహన్ కృష్ణ యాదవ్, అడ్వకేట్ మధు యాదవ్, జాల చందు యాదవ్. తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపురంలో భక్తిశ్రద్ధలతో ఇస్కాన్ నగర సంకీర్తన పాదయాత్ర..

దైవచింతనతోనే ఆధ్యాత్మికత పెంపొందుతుంది : ఇస్కాన్ ప్రతినిధులు

మహానంది నవంబర్ 11 (నంది పత్రిక):- దైవచింతన తోనే మానవ జీవితంలో ఆధ్యాత్మికత, మానసిక ప్రశాంతత పెంపొందుతాయని ఇస్కాన్ ప్రతినిధులు సహస్ర జిత్ కృష్ణ ప్రభు, శ్రీధాం ప్రభు, ఇజిస్టర గోవింద ప్రభు పేర్కొన్నారు.మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో ఇస్కాన్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం నగర సంకీర్తన పాదయాత్రను అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ వీధుల గుండా సాగిన సంకీర్తన యాత్రలో భక్తులు ఉత్సాహంగా పాల్గొని హరే కృష్ణ నామస్మరణ చేశారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ,లోక కల్యాణార్థం మరియు ఆధ్యాత్మిక చైతన్యం కోసం తిరుపతి నుండి శ్రీశైలం వరకు ఈ పాదయాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేటి ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరూ ఒత్తిడిని జయించడానికి భగవంతుని నామస్మరణకు కొంత సమయం కేటాయించాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు చిన్న కాశయ్య, శ్రీకాంత్ గ్రామస్తులు పాల్గొన్నారు.



పంట కోత ప్రయోగాలపై ఒకరోజు శిక్షణ.

రుద్రవరం ప్రతినిధి నవంబర్ 11 (నంది పత్రిక): మండల కేంద్రమైన రుద్రవరం సమీపంలోని శ్రీ వాసావురం వెంకటేశ్వర స్వామి ఆలయ సమీప పరిధిలో పంట పొలాలలో బుధవారం మండల వ్యవసాయ అధికారి సుమతి అధ్వర్యంలో రైతు సేవ కేంద్రాల సిబ్బందికి పంట కోత ప్రయోగాలపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రుద్రవరం మండలం అసిస్టెంట్ స్ట్రాటికల్ అధికారి దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ రుద్రవరం మండలంలోని 19 రెవెన్యూ గ్రామాలలో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రైతులు సాగు చేసిన పంటలలో పంట కొత ప్రయోగాలపై సిబ్బందికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పంట కొత ప్రయోగాల వలన వివిధ రకాల పంటలలో ఎంపిక చేసిన సర్వే నెంబర్లలో 5లి5 మీటర్ల పొడవు వెడల్పు వ్యాసార్థములో పంట కొతప్రయోగాలు చేసి దిగుబడులు ఏ విధంగా వస్తున్నాయో తెలుసుకోవడం మరియు ఇన్సూరెన్స్ వంటి పథకాలు రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు రైతు సేవ కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.



మహిళా సాధికారతకు వనస్య వేదిక

మహిళలకు ఉపాధి.. ఉత్పత్తులకు ఆదరణ--

మెప్మా పీడీ వెంకటదాస్--

నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 11 ,(నంది పత్రిక) మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధికి, స్వయం ఉపాధి అవకాశాల విస్తరణకు, స్థానిక ఉత్పత్తులకు ప్రోత్సాహం కల్పించేందుకు నంద్యాల కలెక్టరేట్ ప్రాంగణంలో వనస్య అనుభూతి కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటదాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కేంద్రంలో మహిళా సంఘాల సభ్యులు స్వయంగా తయారుచేసిన సహజ ఆహార పదార్థాలు, చేనేత వస్త్రాలు, సంప్రదాయ హస్తకళా వస్తువులు, గృహోపయోగ వస్తువులు తదితర ఉత్పత్తులు ఒకే చోట అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. మహిళలు తమ నైపుణ్యంతో తయారుచేసిన వస్తువులకు తగిన గుర్తింపు, మార్కెట్ లభించేలా ఈ కేంద్రం దోహదపడుతుందని తెలిపారు.మహిళా సంఘాల సభ్యులు తయారుచేసే ఉత్పత్తులను ప్రజలకు పరిచయం చేయడం, వాటి విక్రయాలను పెంచడం ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడమే ఈ కేంద్రం ప్రధాన ఉద్దేశమని వివరించారు. స్థానికంగా తయారయ్యే వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా మహిళల కుటుంబాలకు ఆర్థికంగా చేయూత లభించడంతో పాటు స్థానిక వ్యాపారాలు కూడా అభివృద్ధి చెందుతాయని అన్నారు. నంద్యాల జిల్లా ప్రజలు తమ కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టరేట్ ప్రాంగణంలోని వనస్య అనుభూతి కేంద్రాన్ని సందర్శించి మహిళా సంఘాల ఉత్పత్తులను కొనుగోలు చేయాలని మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటదాస్ విజ్ఞప్తి చేశారు.



22ఎ భూ సమస్యల పెండెన్సీని త్వరితగతిన పరిష్కరించాలి





పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

నంద్యాల బ్యూరో, నవంబరు 11(నంది పత్రిక):- జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, నిర్దిష్ట గడువులోగా వాటిని పరిష్కరించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మండల తాసిల్దార్లను ఆదేశించారు. బుధవారం మానవుల అభివృద్ధి శిక్షణా కేంద్రంలో జాయింట్ కలెక్టర్ జి. సూరజ్ ధనుంజయ్‌తో కలిసి కోర్టు కేసులు, రీసర్వే, 22ఎ భూములు, రికార్డ్ ఆఫ్ రైట్స్ (ఆర్ఓఆర్), ఎఫ్-లైన్ సర్వే తదితర రెవెన్యూ అంశాలపై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీఓలు, తహసీల్దార్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెవెన్యూ శాఖకు సంబంధించిన పెండింగ్ సమస్యలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, ప్రజలకు సత్వర పరిష్కారాలు అందించాలని సూచించారు. ప్రజా సేవల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడంతో పాటు ప్రభుత్వ కార్యాలయాల పనితీరుపై ప్రజల్లో సానుకూల అభిప్రాయం ఏర్పడేలా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌లను అర్జీదారులు స్కాన్ చేసి తమ అభిప్రాయాలను తెలియజేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సేవల నాణ్యతను మెరుగుపరచుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులు, ముఖ్యంగా కంటెంప్ట్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిర్దిష్ట సమయంలో కౌంటర్లు దాఖలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న పట్టాదారు పాసుపుస్తకాలకు సంబంధించి ఖాతాల సమస్యలను పరిష్కరించి, అర్హులైన రైతులకు పాసుపుస్తకాలు త్వరితగతిన అందజేయాలన్నారు. రీసర్వేలో భాగంగా గ్రౌండ్ ట్రూతింగ్‌కు సంబంధించి ఫారం-8 జనరేట్ చేసి, ఈ నెలాఖరులోగా ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. తదుపరి చర్యలు చేపట్టి ఫిబ్రవరి, మార్చి నెలల్లో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. ప్రజల నుంచి మెరుగైన స్పందన పొందేందుకు ఐవీఆర్ఎస్ ఫోన్ కాల్స్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అర్జీదారులకు సమస్య పరిష్కార పత్రాలు అందజేసే సమయంలో ఫొటో తీసి సంబంధిత విధానంలో అప్‌లోడ్ చేయాలని సూచించారు. అలాగే నవంబరు నెలలో 17 గ్రామాలకు, డిసెంబరు నెలలో 27 గ్రామాలకు సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీని నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో నంద్యాల సబ్ కలెక్టర్ మనీషా, జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, ల్యాండ్ అండ్ సర్వే ఏడీ శ్రీరామ్ మోహన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీఓలు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

150 మందికి తగ్గకుండా చూడాలి



కొత్తపల్లి – నంది పత్రిక : గ్రామాలలో జరుగుతున్న వీబీజీ రాంజీ పనులకు ప్రతి రోజు 150 మంది శ్రామికులకు తగ్గకుండా చూడాలని ఏపీఓ విమలమ్మ సూచించారు. బుధవారం స్థానిక వీబీజీ రాంజీ కార్యాలయంలో సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా ఏఏ గ్రామ పంచాయతీలలో పూర్తిస్థాయిలో పనులు జరుగుతున్నాయి. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కాగా ఫీల్డ్ అసిస్టెంట్లు ఎన్ఎంఎస్ యాప్లో హాజర్ అప్లోడ్ సమస్య తలెత్తు తుందన్నారు. ఈ సమస్యను పరిష్కారం చేయించాలని కోరారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో వీబీజీ రాంజీ పనులకు ప్రతి రోజు 150 మంది శ్రామికులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. శ్రామికులు తగ్గిన గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా భూ వన్లోని పనులను పూర్తిచేయాలని చెప్పారు. కొలతల ప్రకారం శ్రామికులు పనిచేసే విధంగా చూడాలన్నారు. కొలతల ప్రకారం పనిచేస్తేనే పూర్తిస్థాయిలో వేతనం అందుతుందన్నారు. ఎన్ఎంఎంఎస్ యాప్ నందు హాజరు తప్పకుండా పూర్తిస్థాయిలో పంపించాలని సూచించారు. కార్యక్రమంలో టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ప్రలోభాలకు గురికాకుడదు.



కొత్తపల్లి:- నంది పత్రిక : చిన్న వయస్సులో ఎవ్వరు ప్రలోభాలకు గురికాకూడదని జిల్లా బాలల సంరక్షణ అధికారిని డి.స్వప్న ప్రియదర్శిని సూచించారు. బుధవారం స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల నందు బాల్య వివాహ ముక్తు భారత్-జాతీయ దత్తత అవగాహన మాసం నవంబర్ 2026లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ బాల్య వివాహం చేసుకోవడం వలన వచ్చే శారీరక, మానసిక సమస్యలపై పిల్లలకు అవగాహన కల్పించారు. బాల్య వివాహ నిరోధక చట్టం ప్రకారం పడే శిక్షలపై, జరిమానాల గురించి వివరించారు. జిల్లా బాలల సంరక్షణ విభాగం యొక్క సర్వీసెస్ గురించి విద్యార్థులకు తెలిపారు. 1098 యొక్క సర్వీసెస్, సోషల్ మీడియా వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి విద్యార్థులకు విషదీకరించారు. అదేవిధంగా సంరక్షణ అధికారి దర్గయ్య మాట్లాడుతూ చట్టబద్దమైన దత్తత గురించి, మిషన్ వాత్సల్య పోర్టల్ ద్వారా చట్టబద్దంగా వారి బంధువులు ఎలా దరఖాస్తు చేసుకోవాలి అని వివరించారు. ఎవ్వరుకూడా తల్లిదండ్రులు, బందువులు పెట్టే ప్రలోభాలకు గురి కాకుండా వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఉన్నత చదువులవైపు ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగేశ్వరమ్మ. మండల అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అన్ని విధాలుగా సహకరించడమే బుడ్డా రాజశేఖర్ రెడ్డి లక్ష్యం : పస్పీల్ మున్నా

నంది పత్రిక ఆత్మకూరు. శ్రీశైలం ఎమ్మెలే.బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వరంలో కొట్టాల చెరువు గ్రామంలో వాలీబాల్ ఆడే ట్రైబల్ క్రీడాకారులకు వాలీబాల్ కిట్లను అందజేశారు.ఈసందర్భంగా పస్పీల్మున్నామాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో కే వీ కేస్టేడియంలోశ్రీశైలంఎమ్మెల్యే. బుడ్డా రాజన్న రాష్ట్రము లో ఎక్కడ లేని విధంగా 8 రకాల క్రీడలని సొంత నిధులు వెచ్చించి ప్రోత్సహిస్తున్నరాని తెలిపారు. నియోజకవర్గం లోని క్రీడాకారులకు అవసరం నిమిత్తం వాలీబాల్ కిట్స్ ఏర్పాటు చేస్తున్నం అన్ని ప్రతిభ ఉన్న క్రీడాకారుల జట్లు కిట్స్ అవసరమైతే ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ సంప్రదించలని కోరారు.ఈ కార్యక్రమం లో ఆత్మకూరు వాలీబాల్ అసోసియేషన్ సెక్రటరీ నిమ్మి. కృష్ణ యాదవ్, పులిచేర్ల. చెంచు -కమ్యూనిటీ లీడర్ -గురువయ్య,గ్రామ పెద్దలు,క్రీడాకారులు పాల్గొన్నారు.



కడప నగర పాలక సంస్థ ఉప మేయర్ ఎన్నికకు నవంబర్ 23న ప్రత్యేక సమావేశం..!

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి

నవంబర్ 18న ఫారం ద్వారా ప్రత్యేక సమావేశానికి నోటీసుల జారీ



కడప, బ్యూరో చీఫ్ నవంబర్ 11 నంది పత్రిక: రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్ మేరకు కడప నగర పాలక సంస్థ ఉప మేయర్ ఎన్నిక నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ఎన్నికల సంఘం నవంబర్ 4, 2026న జారీ చేసిన నోటిఫికేషన్ నం.1474/రాజుజ-ఖీ1/2026-1 ప్రకారం కడప నగర పాలక సంస్థ ఉప మేయర్ పదవికి ఎన్నిక నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు నవంబర్ 18వ తేదీన జిల్లా కలెక్టర్ లేదా అధీకృత సంయుక్త కలెక్టర్ ద్వారా ఫారం××లో ప్రత్యేక సమావేశానికి సంబంధించిన నోటీసులు జారీ చేయాల్సి ఉంటుందన్నారు. ఈ నోటీసులను నగర మేయర్, ఎన్నికైన సభ్యులు, పదవీరీత్యా సభ్యులందరికీ అందజేయాలని సూచించారు.నవంబర్ 23వ తేదీన ఉదయం 11 గంటలకు కడప నగర పాలక సంస్థ ఉప మేయర్ ఎన్నికకు ప్రత్యేక సమావేశం నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. అనివార్య కారణాల వల్ల ఆ రోజు ఎన్నిక నిర్వహించలేని పక్షంలో నవంబర్ 24వ తేదీన ఉదయం 11 గంటలకు ఎన్నిక నిర్వహించాల్సి ఉంటుందని, ఆ రోజు సెలవు దినమైనప్పటికీ ఎన్నిక నిర్వహణకు చర్యలు తీసుకోవాలని నోటిఫికేషన్‌లో స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు.నవంబర్ 24వ తేదీన కూడా ఉప మేయర్ ఎన్నిక నిర్వహించడం సాధ్యం కాని పరిస్థితి ఏర్పడితే, తదుపరి తేదీ నిర్ణయం కోసం రాష్ట్ర ఎన్నికల సంఘానికి నివేదించాల్సి ఉంటుందని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్పొరేషన్ల చట్టం, 1955, 1994తో పాటు ఉప మేయర్ ఎన్నికల నిర్వహణ నిబంధనలు2026 ప్రకారం ఎన్నికల ప్రక్రియ చేపట్టాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ వివరించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ, రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం నోటీసుల జారీ, ప్రత్యేక సమావేశ నిర్వహణ తదితర చర్యలను విధిగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు..

మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం

జాతీయ విద్యా దినోత్సవ వేడుకల్లో విద్యారంగ సంస్కరణలపై ఉపాధ్యాయుల ప్రసంగాలు



వెలుగోడు, నవంబర్ 11 (నంది పత్రిక): వెలుగోడు పట్టణంలోని స్థానిక జడ్పీ స్కూల్ నందు స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా విశేష సేవలందించిన భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని బుధవారం జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించి, విద్యారంగ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమానికి ఎస్. మోయినుద్దీన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. దేశంలో విద్యావ్యవస్థ అభివృద్ధికి, విద్యా సంస్కరణలకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలో విద్యావ్యవస్థను బలోపేతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. ప్రతి ఒక్కరికీ విద్య అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ఆయన అనేక అభివృద్ధి కార్యక్రమాలకు పునాదులు వేశారని గుర్తుచేశారు.విద్య అనేది వ్యక్తిగత అభివృద్ధికే కాకుండా సమాజ పురోగతికి, దేశ నిర్మాణానికి ప్రధాన సాధనమని, విద్య ద్వారానే సమానత్వం, సామాజిక చైతన్యం, విజ్ఞానం పెంపొందుతాయని వక్తలు వివరించారు. నేటి విద్యార్థులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని విద్యలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.ఎన్. సర్దార్, హబీబున్నీసా, అన్వర్ బాషా, నాజిస్ ఖాతూన్, రంగన్న, మోరన్ కుమార్ తదితరులు పాల్గొని జాతీయ విద్యా దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు.

మహాత్మ జ్యోతి పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల

హాస్టల్ విద్యార్థినీలకు దోమతెరలు పంపిణీ




ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 11, నంది పత్రిక ఆళ్లగడ్డ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పడకండ్ల, అండ్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అహోబిలం రోడ్డు ఆళ్లగడ్డ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు హాస్టల్స్, గురుకుల పాఠశాలల విద్యార్థినిలకు వైద్య అధికారి డాక్టర్ నరసింహ, డాక్టర్ గీతిక రెడ్డి, ఎంపీహెచ్ఈఒ వి. దస్తగిరి రెడ్డి, సబ్ యూనిట్ అధికారి శివచంద్ర రెడ్డి లు బుధవారం దోమతెరలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దోమకాటు ద్వారా వ్యాప్తి చెందు మలేరియా, డెంగు, చికెనుగుణ్య వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. తదుపరి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సంధ్యారాణి, కృష్ణవేణి, శ్రీలత, సచివాలయం ఏఎన్ఎమ్స్, మెల్ ఆరోగ్య కార్యకర్తలు, ఆశలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నీటి పొదుపును పాటించక పోతే ఇబ్బందులే!

ప్రముఖ చిత్రకారుడు విజయ్ సందేశాత్మక చిత్రం..

ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 11 నంది పత్రికఎల్ నినో ప్రభావంతో దేశ వ్యాప్తంగా ఈ ఏడాది తగినంతగా వర్షాలు కురవకపోవచ్చని వాతావరణ నిపుణులు హెచ్చరికలు చేస్తున్న సందర్భంలో నీటి పొదుపు అవసరాన్ని తెలియజేసే ఒక సందేశాత్మక చిత్రాన్ని ఆళ్ళగడ్డకు చెందిన చిత్రకారుడు, ఏపీ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య వ్యవహారిక కార్యదర్శి విజయ్ బుధవారం చిత్రించారు.ఈ చిత్రంలో, నదిలో నీరు పుష్కలంగా ఉన్నప్పటికీ, ఒక వ్యక్తి కేవలం ఒక జగ్గు నీటిలో టవెల్ అద్ది తన శరీరాన్ని తుడుచుకుంటూ కనిపిస్తారు. దీనిని చూసి, “అలా ఎందుకు చేస్తున్నారు?” అని ఆయన మనవడు ప్రశ్నిస్తాడు. దీనికి ఆ తాత “నీటి పొదుపును ప్రతి ఒక్కరూ పాటించాలి” అని సమాధానమిస్తారు. ఈ చిత్రం ద్వారా నీటిని వృథాగా చేయరాదని ప్రతి ఒక్కరూ నీటి పొదుపుపై శ్రద్ధ వహించాలని చిత్రకారుడు విజయ్ సందేశం ఇచ్చారు. వర్షాభావం ఉన్నప్పుడు నీటి నిల్వ, పునర్వినియోగం, జాగ్రత్తగా వినియోగించడం ద్వారా భవిష్యత్తులో ఇబ్బందులు నివారించవచ్చునని ఏపీ వినియోగదారుల సంఘ సమాఖ్య వ్యవహారిక కార్యదర్శి విజయ్ వివరించారు.



మాజీ ఎమ్మెల్సీ గంగులను సన్మానించిన బోయలకుంట్ల ఎంపీటీసీ :



శిరివెళ్ల:- (నంది పత్రిక): సిరివెళ్ల మండల పరిధిలోని బోయలకుంట్ల గ్రామంలో ఇటీవల జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో విజయం సాధించిన బీరోలి అబ్దుల్ ఖయ్యూం మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి గారిని మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్ర రెడ్డి గారిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బోయలకుంట్ల గ్రామంలో ఎంపీటీసీ అభ్యర్థిగా గంగుల అవకాశం కల్పించడంతో 1600కు పైగా ఓట్లను రాబట్టి గణ విజయం సాధించిన అబ్దుల్ ఖయ్యూం మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి గారిని మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్ర రెడ్డి గారిని పట్టు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైసీపీ యువనేత మాజీ ఆలయ చైర్మన్ జింకల నారాయణ గారితో కలిసి అబ్దుల్ ఖయ్యూం మాట్లాడుతూ రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో సైతం వైసీపీ అభ్యర్థి విజయమే ధ్యేయంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్ 2025-26 అవార్డుల్లో జాతీయ స్థాయిలో 'సూపర్ స్వచ్ఛ లీగ్' అవార్డ్ సాధించిన తిరుపతి నగరపాలక సంస్థ

స్వచ్ఛ సెహర్ జోడి విభాగంలో జాతీయ స్థాయిలో 3వ ర్యాంక్.



తిరుపతి బ్యూరో చీఫ్ నవంబర్ 11 నంది పత్రిక న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా స్వచ్ఛ సర్వేక్షన్ 2025-26 జాతీయ పురస్కారాన్ని మంత్రి నారాయణ, ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, సి డి ఎం ఏ సంపత్ కుమార్, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ బుధవారం అందుకున్నారు. కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ సర్వేలో తిరుపతి కి వరుసగా నాల్గవసారి కూడా జాతీయ స్థాయిలో అవార్డు దక్కించుకుంది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్రపతి చేతుల మీదుగా ఈ జాతీయ పురస్కారాన్ని అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ విజయం నగర ప్రజల సహకారం, పారిశుధ్య కార్మికుల కష్టానికి, అధికారుల సమష్టి కృషి వల్లే దక్కిందని తెలిపారు. భవిష్యత్తులో నగరాన్ని మరింత సుందరంగా, శుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఇంటింటి చెత్త సేకరణ, మరుగుదొడ్ల నిర్వ హణ, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, డంపింగ్ యార్డుల్లో చెత్త నిల్వల్ని తగ్గించడం, ప్రభుత్వ గోడలపై బొమ్మలు, సుందరీకరణ, వ్యర్థాల నుంచి పరికరాల తయారీ, ఈ- వేస్ట్ సేకరణ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని స్వచ్ఛత పోటీల్లో అదికారులు చేసిన కృషి ఫలితంగా ఈ అవార్డు దక్కింది. రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందు కోనుండడం తమ బాధ్యత మరింత పెంచిందని కమిషనర్ జయకృష్ణ చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదా దేవి, డి.ఈ.రమణ, మస్తాన్, తదితరులు ఉన్నారు.



తెలుగుదేశం పార్టీ నాయకుల్లో మార్పు రాదా?

సర్పంచ్ ఎన్నికల్లో బిజెపి,జన సేన నాయకుల భాగస్వామ్యం లేదా.
సర్పంచ్ ఎన్నికల్లో బిజెపి,జన సేన నాయకుల మదిలో ఏముంది.
మున్సిపల్,జెడ్పీటీసీ,ఎంపీటీసీ ఎన్నికల్లో ఓటమి పాలైన నాయకులకు పరామర్శ కరువైందా.
పార్టీ కోసం లక్షలు ఖర్చుచేసి ఓటమి పాలైన పరామర్శ కు అర్థాలం కామా.
మాజీ ముఖ్యమంత్రి నుంచి మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి కి ప్రశంశల జల్లు.
సర్పంచ్ ఎన్నికల్లో 25 సీట్లు గెలుస్తామని హామీ ఇచ్చిన శిల్పా రవి.
వైసిపి శ్రేణుల్లో జోష్ నింపిన మాజీ సీఎం జగన్,శిల్పా రవి.
సర్పంచ్ ఎన్నికల్లో టీడీపీ కి భంగపాటు తప్పదా.

నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 11 (నంది పత్రిక)
రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో నంద్యాల నియోజకవర్గంలో వైసిపి శ్రేణులు జోష్ లో ఉన్నారు.వరుసగా జరిగిన మున్సిపల్,జెడ్పీటీసీ,ఎంపీటీసీ ఎన్నికల్లో వైసిపి ఘనవిజయం సాధించడంతో అందరి చూపు నంద్యాలవైపే పడింది.రాష్ట్రంలో ఎవరూ సాధించని విధంగా ఏకగ్రీవాలకు నో చెప్పి అన్ని వార్డుల్లో పోటీ చేసి అధికారంలో ఉన్న టీడీపీ అభ్యర్థులకు చెమట పట్టించి అత్యధిక స్థానాల్లో గెలుపొందారు.ఈ కోవలోనే జెడ్పీటీసీ,ఎంపీటీసీ ఎన్నికల్లో సైతం వైసీపీ శ్రేణులు సత్తా చాటుకున్నారు.మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి నంద్యాల,గోస్పాడు మండలాల్లో సుడి గాలి పర్యటనలు చేసి అధిక స్థానాల్లో మూడు ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించుకొని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రశంశలు పొందారు.ప్రశంశల అందుకున్న శిల్పా రవి సర్పంచ్ ఎన్నికల్లో సైతం 25 సీట్లు గెలిపించి చూపెడతానని చెప్పినట్లు సమాచారం.వైసిపి శ్రేణులు గెలుపు ఉత్సాహంలో ఉంటే టీడీపీ శ్రేణుల్లో నిమిరాస్యం నెలకొన్నట్లు తెలుస్తోంది.మూడు ఎన్నికల్లో వైసిపి విజయం సాధించినా టీడీపీ నాయకుల్లో ఎలాంటి మార్పు లేదని కొందరు లక్షలు ఖర్చు పెట్టి ఓడిన అభ్యర్థులు ఆవేదన చెందడం విశేషం.పార్టీ కోసం లక్షలు ఖర్చు పెట్టి ఓడిన అభ్యర్థులను కనీసం పరమర్శించలేదని కార్యకర్తల ముందు బాధ పడటం విశేషం.లక్షలు ఖర్చు పెట్టి ఓడిపోయినా పరామర్శలకు కూడా అర్థాలం కదా అని లోలోన కుమిలిపోతున్నారు.పార్టీ,పార్టీ అని లక్షలు ఖర్చుపెట్టడం కంటే సర్పంచ్ ఎన్నికలకు దూరంగా ఉండడమే మేలు అని కొందరు నాయకులు అనుకోవడం విశేషం.2019 లో అధికారంలో వచ్చిన వైసిపి పార్టీలో జరిగిన కొన్ని పొరపాట్ల వల్ల ప్రజలు 2024 లో తెలుగుదేశం పార్టీ విజయానికి గట్టి తీర్పు ఇచ్చారు.ఆ ఎన్నికల్లో తెలుగుదేశం,బిజెపి,జన సేన కూటమిగా ఏర్పడి అందరూ నాయకుల సమన్వయంతో అభ్యర్థులు ఎవరైనా పార్టీ నిర్ణయించిన అభ్యర్థి విజయానికి కృషిచేయాలని చెప్పిన విషయం విదితమే.కూటమి ధర్మాన్ని నంద్యాలలో టీడీపీ నాయకులు నటి నుంచి నేటి వరకు పాటించకపోవడంతో మున్సిపల్ ,జెడ్పీటీసీ,ఎంపీటీసీ ఎన్నికల్లో సరైన మద్దతు ఇవ్వలేదని తెలిసింది.మూడు ఎన్నికల్లో ఓటమి చవిచూసినా కనీసం సర్పంచ్ ఎన్నికల్లో అయినా తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి,జన సేన నాయకులతో చర్చించకపోవడం మరో సారి సర్పంచ్ ఎన్నికల్లో భారీ నష్టం వాటిల్లవచ్చని రాజకీయ మేధావులు పేర్కొంటున్నారు.మున్సిపల్ ఎన్నికల్లో సైతం బిజెపి,జన సేన పార్టీలకు సీట్లు తగినన్ని కేటాయించకపోవడం కూడా టీడీపీ ఓటమికి ఒక కారణమని చెప్పవచ్చు.తెలుగుదేశం పార్టీ నాయకులు ఇప్పటికైనా బీజేపీ,జన సేన,సీనియర్ నాయకులను కలుపుకోకపోతే సర్పంచ్ ఎన్నికల్లో సైతం ఘోర పరాభవం తప్పదని మేధావులు పేర్కొంటున్నారు.కూటమిలో ఇప్పటికైనా ఐక్యమత్యం ముందుకు సాగుతారని ఆశిద్దాం.

పౌర సేవలపై అసంతృప్తి

బండి ఆత్మకూరు నంది పత్రిక నవంబర్ 11 : బండి ఆత్మకూరు మండలంలో పౌర సేవలపై జిల్లా అధికారులు అసంతృప్తి వ్యక్తం చేసినట్లుగా తెలుస్తోంది.స్వర్ణ గ్రామ కార్యాలయాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలపై ప్రభుత్వం ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది. ఈ సర్వేలో ప్రజా సంతృప్తి స్థాయిని చేరుకోలేకపోయిన బండి ఆత్మకూరు మండలంలోని నాలుగు గ్రామాల కార్యాలయాల సిబ్బందికి జిల్లా జీఎస్‌డబ్ల్యూఎస్ డీడీ లలితా బాయి మెమోలు జారీ చేశారు.మండలంలోని బండి ఆత్మకూరు-1, బి.కోడూరు, నారాయణపురం, సింగవరం గ్రామాల్లో స్వర్ణ గ్రామ కార్యాలయాల సిబ్బందికి తాఖీదులు జారీ చేశారు.స్వర్ణ గ్రామం ద్వారా అందుతున్న సేవలపై ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించారు. ప్రభుత్వ పథకాలు, వివిధ ధ్రువీకరణ పత్రాలు, ఉద్యోగులు అందుబాటులో ఉంటున్నారా? లేదా ?,కార్యాలయ సిబ్బంది పనితీరు ఎలా ఉంది? సేవల పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారా? అనే అంశాలపై ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా సమాచారం సేకరించినట్లు తెలుస్తుంది.నాలుగు గ్రామాల సచివాలయ కార్యాలయాల్లో ప్రజా సంతృప్తి స్థాయి ఆశించిన మేరకు లేకపోవడంతో జిల్లా అధికారులు స్పందించారు. విధి నిర్వహణలో అలసత్వం తో పాటు, నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందికి మెమోలు జారీ చేసి వారి నుండి వివరణ కోరారు. ప్రజాభిప్రాయ సేకరణలో మెరుగైన ఫలితాలు సాధించేలా సిబ్బంది తమ పనితీరును మార్చుకోవాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా అధికారులు సచివాలయ సిబ్బందికి పంపిన తాకీదులలో ఆదేశించినట్లుగా తెలుస్తోంది.

భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ కు జయంతి ఘన నివాళి

ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 11, నంది పత్రిక స్వాతంత్ర సమరయోధుడు, భారత రత్న, భారతదేశ తొలి విగ్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం అజాద్ 138 వ జయంతి సందర్భంగా బుధవారం అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో పట్టణంలోని వైపీపీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టి అమీర్ బాషా మాతాడుతూ మౌలానా అబుల్ కలాం అజాద్ దేశ ప్రగతికి అనేక విద్యాసంస్కరణలు ప్రవేశపెట్టారన్నారు. విద్యాసంస్థల సంకల్పమే జాతీయ విద్యా దినోత్సవానికి స్ఫూర్తి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వీర రాఘవయ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



జగన్ నోట"శభాష్ రవి"!!

నంద్యాల రాజకీయాల్లో మాజీ ఎమ్మెల్యే

శిల్పా రవి హవా..!!

అధినేత ప్రశంసలతో వైసీపీ శ్రేణుల్లో జోష్..!!

తాడేపల్లి నుంచి ప్రత్యేక పిలుపు..!!

ఎన్నికల విజయాలపై జగన్ ఆరా..!!

రవి కృషికి ప్రత్యేక అభినందనలు..!

నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 11 (నంది పత్రిక)

..నంద్యాల రాజకీయాల్లో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి పేరు మరోసారి మార్మోగుతోంది.రాజకీయ ప్రత్యర్థుల విమర్శలు,ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ పార్టీ కోసం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న మాజీ ఎమ్మెల్యే శిల్పా రవికి వైసీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నుంచి ప్రత్యేక ప్రశంసలు లభించాయి.ఇటీవల జరిగిన మున్సిపల్,పరిషత్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి ఆయన చేసిన కృషిని గుర్తించిన జగన్..తాడేపల్లికి పిలిపించుకుని మరీ అభినందించడం నంద్యాల రాజకీయాల్లో ఆసక్తికర పరిణామంగా మారింది..!!

కష్టకాలంలోనూ పార్టీ కోసం..ఫలితాల్లోనూ తనదైన ముద్ర..!!

ఎన్నికలు ఏవైనా..పరిస్థితులు ఎలా ఉన్నా పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడంలో శిల్పా రవి ప్రత్యేకత చాటుకున్నారు.మున్సిపల్,పరిషత్



ఎన్నికల సమయంలో అభ్యర్థులకు అండగా నిలవడంతోపాటు,క్షేత్ర స్థాయిలో పార్టీ విజయానికి అవసరమైన రాజకీయ సమీకరణాలను బలోపేతం చేయడంలో కీలకంగా వ్యవహరించారు.ముఖ్యంగా నంద్యాల నియోజకవర్గ పరిధిలో వైసీపీ అభ్యర్థుల విజయాలు పార్టీ అధిష్టానం దృష్టిని ఆకర్షించాయి..!!

అధినేత ప్రశంస..కార్యకర్తలకు కొండంత బలం..!!

ఈ నేపథ్యంలో తాడేపల్లిలో జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన శిల్పా రవిని అధినేత ప్రత్యేకంగా అభినందించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.ఎన్నికల్లో చూపిన చొరవ,పార్టీ పట్ల నిబద్ధత,కార్యకర్తలను ముందుండి నడిపించిన తీరును జగన్ ప్రశంసించినట్లు సమాచారం..!! ఈ సందర్భంగా "శభాష్ రవి" అంటూ అభినందించారన్న వార్త నంద్యాల వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు నింపింది..!!

నంద్యాలపై జగన్ ప్రత్యేక ఫోకస్..!!

నంద్యాల నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి శిల్పా రవి చేస్తున్న ప్రయత్నాలకు అధిష్టానం నుంచి గుర్తింపు లభించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. కేవలం ఎన్నికల సమయంలోనే కాకుండా నిరంతరం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్న నాయకత్వానికి ఈ ప్రశంసలు మరింత ఉత్సాహాన్నిచ్చాయి..!!

ప్రత్యర్థులకు రాజకీయ సంకేతం..!! నంద్యాలలో శిల్పా రవి రాజకీయ ప్రాధాన్యతను తగ్గించాలనుకునే వారికి అధినేతతో తాజా భేటీ ఒక రాజకీయ సంకేతంగా మారింది.పార్టీ కోసం పనిచేసే నాయకులకు జగన్ తగిన గుర్తింపు ఇస్తారనే సందేశం క్యాడర్‌లోకి వెళ్లింది.ఎన్నికల విజయాలతో తన పనితీరును నిరూపించుకున్న రవికి అధినేత ప్రశంసలు తోడవడంతో నంద్యాల వైఎస్సార్‌సీపీలో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది..!! మొత్తానికి..పదవులు ఉన్నా లేకున్నా ప్రజల్లో,కార్యకర్తల్లో ఉంటూ పార్టీ కోసం పనిచేస్తే గుర్తింపు తప్పదని శిల్పా రవి మరోసారి నిరూపించుకున్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది.జగన్ నోట వచ్చిన అభినందనతో నంద్యాల వైఎస్సార్‌సీపీలో ఇప్పుడు ఒకటే నినాదం.. "శభాష్ రవి"..!!

మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 11 నంది పత్రిక భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ విద్యావేత్త మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా బుధవారం కలెక్టరేట్లోని వశిష్ట సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ విద్యారంగ అభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్య ద్వారానే సమాజ అభివృద్ధి, దేశ ప్రగతి సాధ్యమవుతుందని ఆయన విశ్వసించారని తెలిపారు. విద్య అందరికీ అందుబాటులో ఉండాలనే ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని, విద్య ప్రాధాన్యతను గుర్తిస్తూ ప్రతి ఒక్కరూ విద్యాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పి. గ్లోరియా, కె.ఆర్.ఆర్.సి. డిప్యూటీ కలెక్టర్ పి. ప్రభాకర్, జిల్లా విద్యాశాఖ అధికారి అనిల్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి. సునీత, జిల్లా పంచాయతీ అధికారి పి. విజయభాస్కర్, మైనారిటీ సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ హెచ్.వి.ఎస్. మూర్తి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో అక్టోబర్ 2026 నాటికి రూ. 147.46 కోట్లు పన్నులు వసూలు.



వాణిజ్య పన్నుల వసూళ్లలో లక్ష్య సాధనకు అధికారులు కృషి చేయాలి.

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 11 నంది పత్రిక

జిల్లాలో వివిధ రంగాల నుండి రావలసిన వాణిజ్య పన్నులను వేగవంతంగా వసూలు చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. పశ్చిమ గోదావరి జిల్లాలో వాణిజ్య పన్నుల శాఖ రాబడి పెంపు, జీఎస్టీ నిబంధనల అమలు, వివిధ శాఖల సమన్వయంపై బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ

అక్టోబర్ 2026 లో పశ్చిమ గోదావరి జిల్లాలో జీఎస్టీ వసూళ్లు రూ. 22.65 కోట్లుగా నమోదు కాగా, గత ఏడాది అక్టోబర్ మాసంలో రూ. 22.12 కోట్లు అయ్యాయని, దీనితో పోలిస్తే 2.40 శాతం వృద్ధి సాధించబడిందన్నారు. అక్టోబర్ 2026 వరకు సేకరించిన మొత్తం జీఎస్టీ వసూళ్లు 3.90 శాతం పెరిగి రూ. 147.46 కోట్లు వసూలు చేయడం జరిగిందన్నారు. అక్టోబర్ 2026లో వృత్తి పన్ను వసూళ్లు రూ. 0.55 కోట్లు కాగా, గత ఏడాది అక్టోబర్ రూ. 0.47 కోట్లు తో పోలిస్తే 15.83 శాతం వృద్ధిని సాధించిందన్నారు. అక్టోబర్ 2026 నాటికి సేకరించిన మొత్తం వృత్తి పన్ను గత ఏడాది ఇదే కాలంలోని రూ. 4.53 కోట్లతో పోలిస్తే 11.24 శాతం పెరిగి రూ. 5.04 కోట్లకు చేరుకుందన్నారు. భీమవరం, పాలకొల్లు, తాడేపల్లిగూడెం, తణుకు సర్కిళ్ల వారీగాజీఎస్టీ, వృత్తి పన్ను వసూళ్లు, వాటి వృద్ధి శాతాలను ఈ సమావేశంలో సమీక్షించడం జరిగింది. శాఖల మధ్య సమన్వయాన్ని మరింత పటిష్టం చేయడానికి, రాబడి వృద్ధిని సాధించడానికి, నిబంధనల అమలును పర్యవేక్షణ ఈ నెలవారీ సమావేశాలు ఎంతగానో దోహదపడుతున్నాయని సమావేశంలో పేర్కొన్నారు. జీఎస్టీ టీడీఎస్ డిడెక్టర్లుగా నమోదైన కొన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీలు నిల్ రిటర్న్‌లతో సహా నెలవారీ +ూ=-7 రిటర్న్‌లను క్రమం తప్పకుండా దాఖలు చేయట్లేదని గుర్తించడం జరిగిందన్నారు.2026-27 ఆర్థిక సంవత్సరంలో నూరు శాతం నిబంధనల అమలును నిర్ధారించడానికి టెండర్ దశలోనే ఱణా నిబంధనలను చేర్చాలని, అర్హులైన డిడిఓ లు అందరూ సకాలంలో రిటర్న్‌లు దాఖలు చేసేలా చూడాలని తెలిపారు. ఏప్రిల్ నుండి అక్టోబర్ 2026 వరకు రిజిస్టర్డ్ ప్రభుత్వ కార్యాలయాలు 274 నమోదు కాగా, అక్టోబర్ నెలలో రిటర్న్‌లు దాఖలు చేయనివారి కార్యాలయాలు 258 ఉన్నాయని అధికారులు తెలిపారు. రిటర్న్‌లు దాఖలు చేయనివారిపై తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మౌలిక వసతుల ప్రాజెక్ట్‌లలో జీఎస్టీ కంప్లైయన్స్ పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. కొనసాగుతున్న, రాబోయే ప్రధాన ప్రాజెక్ట్‌ల వివరాలను వాణిజ్య పన్నుల అధికారులకు తెలియజేయాలని అన్నారు. రాష్ట్ర జీఎస్టీ, వ్యాట్ రాబడిని పరిరక్షించడానికి స్థానికంగానే నిర్మాణ సామగ్రిని కొనుగోలు చేసేలా టెండర్ పత్రాలలో షరతులు చేర్చాలని తెలిపారు. రూ. 1 కోటికి పైగా బకాయిలు ఉన్న టాప్ 50 మంది డిఫాల్టర్ల చరా, స్థిరాస్తులను గుర్తించి రెవెన్యూ, రిజిస్ట్రేషన్, పోలీసు శాఖల సహకారంతో బకాయిల వసూళ్లను వేగవంతం చేయాలని తెలిపారు. ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్లు (ఇ.సి), ఆస్తుల బదిలీల నిరోధంలో సబ్-జిస్ట్రార్ల సహాయం తీసుకోవాలని తెలిపారు.

ఏప్రిల్ నుండి అక్టోబర్ 2026 వరకు జిల్లాలో మొత్తం రూ. 258.82 లక్షల పన్ను బకాయిలు వసూలు చేయబడ్డాయన్నారు. వీటిలో జీఎస్టీ కింద రూ. 198.62 లక్షలు, సబ్యూమ్డ్ చట్టాల కింద రూ. 60.20 లక్షలు ఉన్నాయన్నారు.ప్రైవేట్ పాఠశాలల సమాచారంతో సహా వివిధ ఏజెన్సీల ద్వారా ఏప్రిల్ - అక్టోబర్ 2026 మధ్య కాలంలో 347 కొత్త వృత్తి పన్ను రిజిస్ట్రేషన్లు జారీ చేయబడ్డాయన్నారు. వీటిలో డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లు వంటి నివుణులను గుర్తించి రిజిస్ట్రేషన్లు పెంపొందించాలని విద్యా, మున్సిపల్ శాఖలకు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ బి.నాగార్జున రావు, డిప్యూటీ కమిషనర్ కె.పి. శైలజ శ్రీ, సహాయ కమిషనర్లు డి.సాంబశివరావు, కె.వి. శ్రీనివాస్, డి ఆర్ ఓ పి. గ్లోరీ, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 11 నంది పత్రిక భీమవరం పిపి రోడ్డులోని ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోడౌన్స్‌లో భద్రపరిచిన ఈవీఎం యంత్రాలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి బుధవారం తనిఖీ చేశారు. గోడౌన్ కు వేసిన సీళ్లను, ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్‌లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ప్రతి నెలలో ఒకసారి ఈవీఎంలు భద్రపరిచిన గోడౌన్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపడం జరుగుతుందని తెలిపారు. ఈవీఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ తనిఖీలో జిల్లా రెవెన్యూ అధికారి పి. గ్లోరియా, ఎలక్షన్ సెక్షన్ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ హాచ్ ఎన్ సి శేఖర్, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

రైతులను రబీ సాగుకు సిద్ధం చెయ్యాలి

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 11 నంది పత్రిక



జిల్లాలోరైతులను రబీ సాగుకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారు లను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ వ్యవసాయశాఖ అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆర్నబ్ తుఫాను ప్రభావం వల్ల 2 లక్షల 30 వేల ఎకరాల్లో వరి పంట నష్టం జరిగిందని చెప్పారు. వరి పంటల్లో ఉన్న నీరు నాలుగు రోజుల్లో పూర్తిగా తగ్గిపో తుందని రైతులు దమ్ము చేసుకోవడా నికి సిద్ధం చేసుకో వాలని కలెక్టర్ చెప్పారు. జిల్లాల్లో 1080 ప్రాంతాలలో క్రాప్ కటింగ్ ఎక్స్పరిమెంట్ జరుగుతుందని దాదాపు పూర్తికావ చ్చిందని ఇంకను 5వేలఎకరాలలో క్రాప్ కటింగ్ ఎక్స్పెరిమెంట్ చేపట్టవలసి ఉందని రైతులు పంటలను తొలగించవద్దని రైతులకు తెలపాలని ఆమె అన్నారు జిల్లాలో రబీ సాగు చేయ డానికి రైతుల వద్ద ఎంత సీడ్ అందుబాటులో ఉందనే వివరాలను రేపటి లోగా తయారు చేయాలని వ్యవసా య శాఖ అధికారు లను ఆదేశించారు. జిల్లాలో 2లక్షల30 వేల ఎకరాలు సాగు చేయడానికి రైతులు సామాజిక నర్సరీలు ఏర్పాటు చేసుకో వాలని అని చెప్పారు. జిల్లాలో రవి సాగు చేయడా నికి రైతులకు అవస రమైన 1121 రకం విత్తనాలను సిద్ధం చేయాలని వ్యవసా య శాఖఅధికారు లకు చెప్పారు. రైతులు కావలసిన 1121 రకం విత్తనాలు లేనట్లయితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులు వెన్నంటే ఉండి రైతులకు అవసర మైన సహకారాన్ని అందించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో రైతులు పంటల బీమా చేయక పోవడం వల్ల చాలా నష్టపోయారని రబీ సీజన్ లో రైతులు పంటల బీమా నమోదు చేసుకునే విధంగా ప్రోత్స హించాలని అధికారు లకు చెప్పారు.



బియ్యం ధరలు నియంత్రణపై ప్రత్యేక చర్యలు

జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ

భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 11 నంది పత్రికబియ్యం ధరలు నియంత్రణపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ అన్నారు,జిల్లాలోని బియ్యం హోల్సేల్ మరియు రిటైల్ వ్యాపారులకు,మరియు ఛాంబర్ ఆఫ్ కామర్స్ , బుధవారం కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో జిల్లా జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఆర్ కల్పశ్రీ సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ బియ్యం ధరల నియంత్రణ కొరకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వారు వెరైటీ వారీగా బియ్యం రిటైల్ అమ్మకం ధరలను నిర్ణయించిన రేట్లకే మాత్రమే అమ్మాలన్నారు. ఎక్కువ రేట్లకు అమ్మే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం నియమించిన ధరల కంటే ఎక్కువ ధరలు అమ్మే వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బియ్యం ధరలు ప్రతి బియ్యం బస్తాపై ముద్రించేలాగా మరియు ప్రతి బియ్యం షాప్ నందు రేట్ల పట్టికను ప్రదర్శించాలని ఆదేశించారు. ప్రతి రైస్ మిల్లర్లు, బియ్యం హోల్సేల్ మరియు రిటైల్ వ్యాపారులు ఖచ్చితంగా వెరైటీ వారీగా బియ్యం నిల్వలను స్త్రజూం://టశీశీనర్‌శీఎనం.ఎటజూన.స్త్రశీజ.అఅ లో ప్రతి శుక్రవారం నమోదు చేయాలని సూచించారు బియ్యం ధరల నియంత్రణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన బియ్యం కె జీ ల లో బి పి టి సోన సాంబ కె ఎన్ ఎం రకం రూ.66, హెచ్ ఎం టి ఆర్ ఎన్ ఆర్ రకం రూ.76, స్వర్ణ మసూరీ బియ్యా కిలో రూ.47,జై శ్రీ రామ్ రకం రూ.82,కి అమ్మాలన్నారు. అలాగే బియ్యం ధరల నియంత్రణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన బిపిటి కేఎన్ఎం రకశీ బియ్యాన్ని కిలో ఒక్కింటికీ రూ.49,మరియు రూ.50, చొప్పున జిల్లాలోని ప్రజలకు రైతుబజార్ల ద్వారా వారి ఆధార్ కార్డుపై గరిష్టంగా 26 కేజీల బస్తాని అమ్మకం చేస్తున్నారు. ఈ బియ్యం కౌంటర్లను అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో కూడా ఏర్పాటు చేయుటకు అన్ని ఏర్పాట్లు చేయుటకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఆర్ కల్పశ్రీ ఆదేశించారు.



జిల్లాలో 246 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి

జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ



భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 11 నంది పత్రిక

జిల్లాలో రైతుల నుంచి ధాన్యం సేకరణకు 246 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో ధాన్యం కొనుగోలుకు సంబంధించి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణకు అవసరమైన గోనె సంచులు, హమాలీలు, రవాణా వాహనాలు తదితర సౌకర్యాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బంది తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని, అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లయ్ మేనేజర్ ఎండి ఇబ్రహీం, డీఎస్ఓ ఎన్ సరోజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి సునీత, ఏడి కే ఎస్ ఎస్ శ్రీనివాస్, శాఖల అధికారులు పాల్గొన్నారు,

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications #2-189, journalist colony, lakshmi narasimha swamy temple back side, Pulivendula Town, Y.S.R Kadapa District, Andhra Pradesh -PinCode:-516390, GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No:- APTEL/26/A6827 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

తుఫాను ప్రభావంతో పంట నష్టంపై క్షేత్రస్థాయి అంచనాలు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 11 నంది పత్రిక

పశ్చిమగోదావరి జిల్లాలో ఇటీవల సంభవించిన అర్నబ్ తుఫాను ప్రభావంతో ఖరీఫ్ సీజన్‌లో వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లిన నేపథ్యంలో పంట నష్టాల అంచనా, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పియంఎఫ్ బి వై) అమలు, పంట కోత ప్రయోగాల(సిసిఇ) పురోగతిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. బుధవారం వశిష్ట సమావేశ మందిరంలో వ్యవసాయ, ప్రణాళిక, బీమా సంస్థల అధికారులతో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ

రానున్న రబీ సీజన్‌కు అవసరమైన వరి విత్తనాల లభ్యత, సేకరణపై ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని తెలిపారు.వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి వచ్చిన జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ (సస్యరక్షణ) ఎం. విజయభారతి, మార్టేరు వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం. మల్లికార్జునరావు, డాక్టర్ ఎం. గిరిజారాణి, డాక్టర్ బి.వి. రమణ తుఫాను ప్రభావిత పంట పొలాలను క్షేత్రస్థాయిలో సందర్శించి పరిస్థితులను పరిశీలించి జిల్లా కలెక్టర్ కు వివరించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఆర్ కల్పశ్రీ, డిఆర్ఓ పి గ్లోరీ, జిల్లా వ్యవసాయ అధికారిణి జి. సునీత, ముఖ్య ప్రణాళికా అధికారిణి శ్రీమతి కె. శివపార్వతి, జిల్లాలోని సహాయ వ్యవసాయ సంచాలకులు, అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు, వ్యవసాయ, ప్రణాళికా శాఖ అధికారులు, మార్టేరు వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.

తుఫాను ప్రభావంతో 1,98,043 ఎకరాల్లో పంట నష్టం.

అర్నబ్ తుఫాను ప్రభావంతో జిల్లాలోని పలు ప్రాంతాల్లో వ్యవసాయ భూములు వరద నీటిలో మునిగిపోయాయన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 1,98,043 ఎకరాల్లో వ్యవసాయ పంటలకు నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేశారన్నారు.జిల్లాలోని మొత్తం 20 మండలాల్లో క్షేత్రస్థాయిలో పంట నష్టాల అంచనా ప్రక్రియను పూర్తి చేసి, సంబంధిత వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు అధికారులు వివరించారు. పంట నష్టం వివరాలను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా గణాంకాలను నిర్ధారించాలని అధికారులకు సూచించారు.

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద జిల్లాలో మొత్తం 1,096 బీమా యూనిట్లను పంట నష్టాల పరిశీలన కోసం గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు 18 పంట కోత ప్రయోగాలు (సిసిఇ లు) మాత్రమే పూర్తయ్యాయని తెలిపారు. గుర్తించిన మొత్తం



1,096 బీమా యూనిట్లలో దాదాపు 80 శాతం యూనిట్ల పరిధిలో నూరు శాతం పంట నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేసినట్లు వివరించారు. ఈ నేపథ్యంలో మిగిలిన పంట కోత ప్రయోగాలను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

వరద నీరు పూర్తిగా తగ్గిన తర్వాతే పంట కోత ప్రయోగాలు. పంట పొలాల్లో నిలిచిన వరద నీరు పూర్తిగా తగ్గిన తర్వాతే నిబంధనల ప్రకారం పంట కోత ప్రయోగాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి ప్రయోగానికి సంబంధించిన వివరాలను జియో కోఆర్డినేట్స్‌తో సహా ఫారం-1 లో తప్పనిసరిగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. పంట కోతకు ముందు, కోత అనంతరం పాటించాల్సిన నిర్దేశిత విధానాలను అనుసరిస్తూ ప్రయోగాలను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. పంట కోత ప్రయోగాల ద్వారా నమోదయ్యే వివరాలు రైతులకు బీమా పరిహారం అందించడంలో కీలకమైనందున ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

రైతులకు బీమా పరిహారం అందించేందుకు శాఖల సమన్వయం పంట నష్టపోయిన రైతులకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద పరిహారం సకాలంలో అందేలా వ్యవసాయ శాఖ, ప్రణాళికా శాఖ, బీమా సంస్థ అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.సహాయ వ్యవసాయ సంచాలకులు, ముఖ్య ప్రణాళికా అధికారి పరిధిలోని అధికారులు, అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ పంట నష్టం అంచనాలు, పంట కోత ప్రయోగాల ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. క్షేత్రస్థాయి గణాంకాలను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి మిగిలిన పంట కోత ప్రయోగాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు.

రబీ సీజన్‌కు వరి విత్తనాల ముందస్తు సేకరణ.

రానున్న రబీ సీజన్‌లో రైతులకు అవసరమైన వరి విత్తనాల లభ్యతపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో స్థానికంగా అందుబాటులో ఉన్న విత్తనాల వివరాలను క్షేత్రస్థాయి అధికారుల ద్వారా సేకరించి, సాగు విస్తీర్ణం, రైతుల అవసరాలకు అనుగుణంగా విత్తనాల లభ్యతను అంచనా వేయాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన విత్తనాలను ముందుగానే సేకరించి అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలో అధికంగా సాగు చేసే యంటియు 1121 రకం వరి విత్తనాల సేకరణపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తెలిపారు. ఈ రకం విత్తనాలు విజయనగరం జిల్లాలో అందుబాటులో వున్నాయని, సాధ్యమైనంత మేర వాటిని అందుబాటులోనికి తెచ్చేందుకు వ్యవసాయ అధికారులు ప్రణాళిక లు సిద్ధం చేయాలని అన్నారు. తుఫాను కారణంగా పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వ పథకాల ద్వారా తగిన ప్రయోజనాలు అందేలా, పంటల బీమా ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు రబీ సాగుకు అవసరమైన విత్తనాల కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ, డిఆర్ఓ పి. గ్లోరీ, జిల్లా వ్యవసాయ అధికారిణి జి. సునీత, ముఖ్య ప్రణాళికా అధికారిణి కె. శివపార్వతి, జిల్లాలోని సహాయ వ్యవసాయ సంచాలకులు, అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు, వ్యవసాయ, ప్రణాళికా శాఖ అధికారులు, మార్టేరు వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.

ఫుడ్ ప్రాసెసింగ్‌కు ఏపీలో అపారమైన అవకాశాలు

మారిటైమ్ రంగంలోనూ యూఏఈతో కలిసి పనిచేసేందుకు సిద్ధం

యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రితో సీఎం చంద్రబాబు భేటీ



విశాఖపట్నం బ్యూరో చీఫ్, నవంబర్ 11 నంది పత్రిక: రాష్ట్రంలోని ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులు పెట్టాలని దుబాయ్-యూఏఈలకు చెందిన వివిధ ప్రముఖ కంపెనీలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆహ్వానించారు. సీఐఐ సదస్సులో పాల్గొనేందుకు విశాఖ వచ్చిన యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. రాయలసీమకు చెందిన ఫలాలు ఇప్పటికే విదేశాలకు ఎగుమతి అవుతున్నాయని సీఎం చంద్రబాబు తౌక్ అల్ మర్రీ దృష్టికి తెచ్చారు. రూ.1 లక్ష కోట్లతో రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. యూఏఈ ఏర్పాటు చేయనున్న ఫుడ్ క్లస్టర్‌లో ఆ దేశానికి చెందిన అగ్రిఫుడ్ కంపెనీ సిలాల్‌ను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. రాష్ట్రంలోని ఏపీ, వ్యవసాయ, ఆహార ఉత్పత్తుల సేకరణ, ప్రాసెసింగ్, ఎగుమతుల రంగాల్లో పెట్టుబడులకు అపార అవకాశాలు ఉన్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. చిత్తూరు జిల్లాలో దుబాయికి చెందిన ఫ్లోర్‌మాస్టర్ పరిశ్రమ గ్రౌండింగ్ విషయం కూడా ఇరువురి మధ్య ప్రస్తావనకు వచ్చింది. ఫుడ్ క్లస్టర్ లో త్వరితగతిన నిర్ణయం తీసుకునేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు యూఏఈ మంత్రి తౌక్ మర్రిని కోరారు. అలాగే మారిటైమ్, ఏరో స్పేస్, డిఫెన్స్ సహా వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. యూఏఈతో కలిసి పనిచేసేందుకు ఏపీ సిద్ధంగా ఉంటుందని ముఖ్యమంత్రి తెలిపారు.



భోగాపురం విమానాశ్రయం అద్భుతంగా ఉంది: యూఏఈ మంత్రి ఏపీలో నూతనంగా నిర్మించిన భోగాపురం విమానాశ్రయం అద్భుతంగా ఉందని యుఏఈ మంత్రి అబ్దుల్లా బిన్ అల్ తౌక్ మర్రి ముఖ్యమంత్రితో అన్నారు. సుందరమైన విమానాశ్రయాన్ని ఏపీలో నిర్మించిన సీఎం చంద్రబాబుకు అభినందనలు తెలిపారు. భారత తూర్పు తీరంలో పెట్టుబడులు పెట్టేందుకు యూఏఈ ఆసక్తిగా ఉందని.. తమ దేశ పెట్టుబడులకు ఏపీ కీలక ప్రాంతం అవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఏపీకి బ్లూఏవ్ కంపెనీలు, గూగుల్ లాంటి డేటా సెంటర్లు రావటం శుభపరిణామం అని అన్నారు. పెట్టుబడులను రాబట్టే విషయంలో ఏపీకి ఉన్న సామర్థ్యం ఏమిటో తెలుస్తోందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి రొయ్యలతో పాటు ఇతర ఆక్వా ఉత్పత్తుల దిగుమతులపై ఆలోచన చేస్తున్నట్లు యూఏఈ ప్రతినిధి బృందం తెలిపింది. ఏపీలో పెట్టనున్న ఫుడ్ క్లస్టర్ లో పెట్టుబడులు పెట్టేందుకు యూఏఈకి చెందిన మరో 12 కంపెనీలు ఆసక్తిగా ఉన్నాయని సీఎంకు వివరించారు. ఈ భేటీలో యూఏఈకి చెందిన అధికారులు, కంపెనీల ప్రతినిధులు, ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

ఘనంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 108వ వ్యవస్థాపక దినోత్సవం







భీమవరం, బ్యూరో చీఫ్ నవంబర్ 12 నంది పత్రిక

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన 108వ వ్యవస్థాపక దినోత్సవాన్ని నవంబర్ 11, 2026న ఘనంగా నిర్వహించింది. ఈ బ్యాంక్ 1919 నవంబర్ 11న స్థాపించబడింది. ఈ సందర్భంగా భీమవరంలోని హోటల్ ఆనంద్ ఇన్, ప్రాంతీయ కార్యాలయం భీమవరం ఆధ్వర్యంలో సార్ధక కార్యక్రమం నిర్వహించబడింది. ఇది విశ్వాసం, సమన్వయ మరియు అత్యుత్తమ బ్యాంకింగ్ సేవలకు ప్రతీకగా నిలిచిన బ్యాంకు శతాబ్దానికి పైగా సాధించిన విజయవంతమైన ప్రస్థానాన్ని గుర్తుచేసే వేడుకగా నిలిచింది.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగ రాణి, డిప్యూటీ, జిల్లా కలెక్టర్ కల్పశ్రీ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే యూనియన్ బ్యాంక్ ప్రాంతీయ అధిపతి బి. వీరభద్రరావు మరియు యూనియన్ బ్యాంక్ ప్రాంతీయ అసిస్టెంట్ హెడ్ వి. సత్యనారాయణ విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమానికి బ్యాంకు ఉద్యోగులు, ఖాతాదారులు, పెన్షనర్లు, విలువైన భాగస్వాములు మరియు ఇతర ఆహ్వానితులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.దేశవ్యాప్తంగా ఉన్న యూనియన్ బ్యాంక్ కార్యాలయాలు మరియు శాఖల్లో 108వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు నిర్వహించబడ్డాయి. ముంబైలోని కేంద్ర కార్యాలయంలో జాతీయ స్థాయి కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా కేంద్ర కార్మిక శాఖలోని జాయింట్ వర్క్ కన్సల్టేషన్ సెంటర్, డీజీఎం వర్గానికి చెందిన ప్రధాన కార్యక్రమానికి సిఇఒ, యూటీబీ మరియు ఐడీబీఐ మాజీ చైర్మన్ ఎం. రామచందర్ ముఖ్య అతిథిగా, ఆర్థిక సేవల విభాగం అదనపు కార్యదర్శి డా. దేవాశిష్ పాండా అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ & సీఈఓ అశిష్ పాండే, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, సీనియర్ అధికారులు, ఉద్యోగులు మరియు ఖాతాదారులు పాల్గొన్నారు.వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా దేశ సేవాభావాలను కాపాడుతున్న సైనికులకు మద్దతుగా, దేశసేవ భావనతో బ్యాంక్ ఆఫ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులు జాతీయ రక్షణ నిధికి రూ.11.17 కోట్లు విరాళంగా అందజేశారు.వేడుకలలో భాగంగా ఆధునిక సాంకేతికతతో వ్యాపార లావాదేవీలను మరింత సులభతరం చేయడానికి బ్యాంకు పలు నూతన ఉత్పత్తులు మరియు సేవలను ప్రారంభించింది. వీటిలో డిజిటల్ కార్పొరేట్ సాలరీ అకౌంట్స్, యూనియన్ హెల్త్ కేర్ ప్లస్, పీఎంఎస్ డిజిటల్ రుణం, యూపీఐ గ్లోబల్, యూపీఐ సర్కిల్, యూపీఐ సీసీ & ఆఫ్‌లైన్, ఆన్లైన్ లాకర్ సదుపాయం, ఎం-పాస్‌బుక్, ఎంఎస్ఎన్ తదితర, ఓపెన్‌చానల్ రిటైల్ ఇంటరాక్టివ్ బ్యాంకింగ్, డిజిటల్ సాల్యూషన్స్ సర్టిఫికెట్ మరియు సెంట్రలైజ్డ్ కస్టమర్ మేనేజ్‌మెంట్ పోర్టల్ ఉన్నాయి.ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా బ్యాంకింగ్ సేవల విస్తరణ కోసం 108 కొత్త శాఖలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. వీటిలో ఈశాన్య ప్రాంతంలో 25 శాఖలు, 51 సాధారణ వ్యాపార శాఖలు, 16 యువ శాఖలు, 9 ప్రత్యేక స్టార్టప్ శాఖలు మరియు 7 అగ్రి వ్యాల్యూ చైన్ ఫైనాన్స్ శాఖలు ఉన్నాయి. అదేవిధంగా, సామాజిక బాధ్యతల్లో భాగంగా బ్యాంకు రూ.13.72 కోట్లను కార్పొరేట్ సామాజిక బాధ్యత సి ఎస్ ఆర్ కార్యక్రమాల కోసం కేటాయించింది. ఇది సమగ్ర అభివృద్ధి, సమాజ సాధికారత మరియు దేశ నిర్మాణం పట్ల బ్యాంకు నిబద్ధతకు నిదర్శనం.ఈ కార్యక్రమం బ్యాంకు యొక్క సుసంపన్నమైన వారసత్వాన్ని, విజయాలను స్మరించుకునే ఒక ప్రత్యేక సందర్భంగా నిలిచింది. అలాగే వినియోగదారుల కేంద్రిత సేవలు, నూతన ఆవిష్కరణలు, ఆర్థిక సమగ్రత మరియు స్థిరమైన వృద్ధి పట్ల బ్యాంకు తన నిబద్ధతను మరోసారి పునరుద్ఘాటించింది.

మొగుళ్లపల్లి మండలంలో పలు గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,

భూపాలపల్లి నియోజకవర్గంలోని మొగుళ్లపల్లి మండలంలో మోట్లపల్లి, మొగుళ్లపల్లి, ఇస్సిపేట , తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని, రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా, మద్దతు ధరకు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు, తూకం, రవాణా తదితర అంశాల్లో పారదర్శకత పాటిస్తూ రైతులకు త్వరితగతిన చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని, రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతుల కష్టానికి తగిన ప్రతిఫలం అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కార్తీక పౌర్ణమి ఉత్సవాల పత్రికా ప్రకటన ఆవిష్కరణ

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి..

పాలకుర్తి లో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి ఉత్సవాలు 24-11-2026, మంగళవారం నిర్వహించుటకు పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ.. పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఎంతో విశిష్టమైన ఆధ్యాత్మిక, చారిత్రక ప్రాధాన్యత కలిగిన పుణ్యక్షేత్రమని అన్నారు. కార్తీక మాసం హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన మాసమని, ఈ మాసంలో దీపారాధన, శివారాధన, విష్ణు ఆరాధన, గిరి ప్రదక్షిణ వంటి కార్యక్రమాలకు విశేష ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించనున్న గిరి ప్రదక్షిణ, అఖండ జ్యోతి దర్శనం, లక్షదీపోత్సవం కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తాయని తెలిపారు. ఈ పవిత్ర కార్యక్రమాల్లో పాలకుర్తి నియోజకవర్గంతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవాలని కోరారు. పాలకుర్తి పుణ్యక్షేత్రానికి ఉన్న ఆధ్యాత్మిక విశిష్టతను మరింతగా చాటిచెప్పేలా ఇలాంటి ధార్మిక కార్యక్రమాలను వైభవంగా నిర్వహించుకోవాలని, ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే సూచించారు. కార్తీక పౌర్ణమి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, పాలకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆకాంక్షించారు. కార్తీక పౌర్ణమి ఉత్సవాల్లో భక్తులందరూ భాగస్వాములై కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ లక్ష్మీప్రసన్న, ఆలయ అధికారులు, అర్చకులు, తదితరులు, పాల్గొన్నారు

నిమోనియాను నివారిద్దాం

కరోనా అనంతరం నిమోనియా(న్యుమోనియా)తో బాధపడేవారు మరింత అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.నిమోనియా అనేది ఊపిరితిత్తులకు వచ్చే ఒక అంటువ్యాధి. మన ఊపిరితిత్తులలో అల్వియోలీ అనే చిన్న చిన్న గదులుంటాయి. మనం గాలి పీల్చుకొన్నపుడు ఈ గదులలో గాలి నిండుతుంది. అయితే నిమోనియా వచ్చిన వ్యక్తిలో మాత్రం ఈ గదులలో గాలి బదులు వైరస్ తో నిండిన ద్రవపదార్థం చేరడం వలన మనం గాలి పీల్చుకోవడం కష్టమవడమే కాకుండా తీసుకొనే ఆక్సిజన్ మోతాదు తగ్గిపోతుంది. అంతే గాకుండా ఈ వ్యాధి కారణంగా గాలి గదులలో వాపు ఏర్పడుతుంది. దీంతో ఊపిరి ఆడకపోవడం, దగ్గు, జ్వరం, ఊపిరితిత్తులలో నొప్పి, చలి మరియు అలసట లాంటివి వస్తాయి.ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం.. ఏటా 450 మిలియన్ (45 కోట్లు) ప్రజలు నిమోనియా బారిన పడుతుంటే అందులో 4 మిలియన్ల (40 లక్షలు) ప్రజలు మరణిస్తున్నారు. ముఖ్యంగా చిన్నారులలో వచ్చే అతి పెద్ద అంటువ్యాధి ఇదే. 2017 గణాంకాల ప్రకారం 8,08,694 మంది 5 సంవత్సరముల లోపు చిన్నారులు మరణించారు. ఇది 5 సంవత్సరముల లోపు చిన్నారుల మరణాలలో 15 శాతంగా పేర్కొనబడింది. 2019లో ప్రపంచవ్యాప్తంగా న్యుమోనియా కారణంగా సుమారు 25 లక్షల మంది మరణించారు.ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, పిల్లలు, వృద్ధులు ఇద్దరూ సులభంగా నిమోనియాకు గురవుతారు. పిల్లలు, వృద్ధులకు ఇమ్యూనిటీ తక్కువగా ఉంటుంది. దీని కారణంగా.. వీరికి న్యుమోనియా త్వరగా ఎటాక్ అయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా చిన్నపిల్లల్లో రెస్పిరేటర్ సిన్సిషియల్ వైరస్(ఆర్ఎస్వీ), పెద్దవారిలో ఇన్‌ఫ్లూయెంజా వైరస్ వలన వచ్చే జలుబు, దగ్గు తర్వాత న్యుమోనియా తరచుగా వస్తుందని నిపుణులు చెబుతున్నారు.

నిమోనియాను పూర్తిగా నిర్మూలించే లక్ష్యంతో చైల్డ్ న్యుమోనియాకు వ్యతిరేకంగా గ్లోబల్ కోయలిషన్ 2009 నవంబర్ 12 న మొదటిసారిగా ప్రపంచ న్యుమోనియా డేను నిర్వహించింది. అప్పటి నుంచి ప్రతి ఏడాది 'ప్రపంచ నిమోనియా డే' జరుపుతున్నారు. న్యుమోనియా గురించి అవగాహన కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశం.

2026సంవత్సరానికి ప్రపంచ న్యుమోనియా దినోత్సవాన్ని పిల్లల మనుగడ అనే థీమ్ తో జరుపుతున్నారు.మరొక నివేదిక ప్రకారం శ్వాసను తిరిగి తీసుకురావడం: ప్రతి శ్వాస ముఖ్యం అనే నినాదంతో కేంద్రీకరించబడింది. న్యుమోనియా వ్యాధిని అరికట్టడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా ఐదేళ్లలోపు పిల్లల మరణాల రేటును తగ్గించడంపై దృష్టి పెడుతుంది, ఎందుకంటే న్యుమోనియా పిల్లలకు ప్రాణాంతకమైన అంటువ్యాధి. ఎక్స్-రే, రక్త పరీక్ష, కఫ పరీక్ష, ఛాతీ సిటి స్కాన్, బ్రోంకోస్కోపీ వంటి పరీక్షలతో.. నిమోనియాను నిర్ధారణ చేయవచ్చు.న్యూమోనియాను ఇంట్లోనే టెస్ట్ చేసుకోవచ్చు. ఈ ఇన్ఫెక్షన్ పల్స్ ఆక్సిమీటర్‌తో గుర్తించవచ్చు. పల్స్ ఆక్సిమీటర్ మన రక్తంలో ఆక్సిజన్ లెవల్‌ను మెజర్ చేస్తుంది. నిమోనియా కారణంగా.. రక్తంలో ఆక్సిజన్ స్థాయిలు తక్కువగా ఉంటాయి.పిల్లలకు చిన్నతనంలో ఇచ్చే బీసీజీ, పెర్టుసస్‌లతో పాటు నిమోకోకల్ వ్యాక్సిన్ ఇవ్వడం వల్ల చిన్నారుల్లో దీన్ని నివారించవచ్చు.బిడ్డకు ఆరు నెలల వయస్సు వచ్చే వరకూ తల్లిపాలు ఇవ్వడం, చక్కని శుభ్రత పాటించడం వలన చిన్నారుల్లో నిమోనియా రాకుండా చాలా వరకూ నివారించవచ్చు

చర్చించే సంస్కృతిని కాలరాసింది ఎవరు?

రెండు దశాబ్దాల నాటి మాట. 2007 డిసెంబర్‌లో ఒక రోజు ఢిల్లీ విమానాశ్రయంలోని లాంజ్‌లో లోక్‌సభలో ప్రతిపక్ష నేత లాల్ కృష్ణ అద్వాణీ కూర్చుని ఉండగా, అదే లాంజ్‌లో ఉన్న రాహుల్‌గాంధీ ఆయనను చూడగానే వచ్చి నమస్కరించారు. 'అద్వాణీజీ, మిమ్మల్ని కలుసుకోవడం నాకు సంతోషంగా ఉన్నది. మిమ్మల్ని పరిచయం చేసుకుని మాట్లాడే అవకాశం నాకు లభించలేదు' అన్నారు. రాహుల్ తనను తాను అలా పరిచయం చేసుకోగానే అద్వాణీ మనసు ఉప్పొంగిపోయింది. రాహుల్ చూపించిన సహజమైన మర్యాద, తన వయసుకు ఇచ్చిన గౌరవం అద్వాణీకి రాహుల్ తండ్రి రాజీవ్‌గాంధీని గుర్తుచేసుకునేలా చేశాయి. ప్రధానమంత్రి అయిన తర్వాత రాజీవ్‌గాంధీ కూడా తొలి సమావేశంలో అద్వాణీని ఇదే విధంగా పలకరించారు. 'అద్వాణీజీ, ప్రస్తుత జాతీయ రాజకీయాలపై మీరేమనుకుంటున్నారు?' అని ఆయనను రాహుల్ ప్రశ్నించారు. 'రాహుల్‌జీ, ప్రధాన స్రవంతిలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీల ప్రాబల్యం తగ్గిపోతోంది. ప్రాంతీయ పార్టీలు విస్తరిస్తున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలకు దారితీస్తుంది' అని అద్వాణీ అన్నారు. 'ఇంతకీ మీరేమనుకుంటున్నారు?' అని రాహుల్‌ను అద్వాణీ అడిగారు. 'నాకు కూడా అదే అనిపిస్తోంది అద్వాణీజీ' అని రాహుల్ చెప్పారు. 'ఈ పరిస్థితి మారిపోవాలంటే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒకదానికొకటి శత్రువులుగా కాక రాజకీయ ప్రత్యర్థులుగా మాత్రమే భావించాలి. ఇందుకోసం ముఖ్యమైన జాతీయ అంశాలపై రెండు పార్టీల నాయకులు పరస్పరం మాట్లాడుకుంటూనే ఉండాలి' అని అద్వాణీ సూచించారు, రాహుల్ తలపంకించారు. ఈ సంభాషణను అద్వాణీయే తన ఆత్మకథలో పూసగుచ్చినట్లు వివరించారు. పీవీ నరసింహారావు, అటల్ బిహారీ వాజపేయిల మధ్య కూడా ఇలాంటి సంబంధాలు ఉండేవి. పీవీ ప్రధానిగా ఉన్నప్పుడు కశ్మీర్ అంశంపై మాట్లాడేందుకు వాజపేయిని భారత ప్రతినిధిగా ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిషన్‌కు పంపించిన విషయం అందరికీ తెలిసిందే. 1988లో వాజపేయికి కిడ్నీ జబ్బు వచ్చినప్పుడు, ఆయనకు చికిత్స చేయించుకునే స్తోమత లేదని తెలిసిన అప్పటి ప్రధాని రాజీవ్‌గాంధీ, ఆయనను యూఎన్ సమావేశాలకు భారత ప్రతినిధిగా న్యూయార్క్‌కు పంపించి ప్రభుత్వ ఖర్చులతో ఆయనకు అక్కడ చికిత్స జరిగేలా చూశారు. రెండు రోజుల క్రితం తన శత వసంతంలోకి ప్రవేశించిన లాల్‌కృష్ణ అద్వాణీ రాజకీయాల్లో ఇలాంటి వాతావరణం పట్ల గౌరవం ఉన్న అరుదైన నేతల్లో ఒకరు. కేవలం 14 సంవత్సరాల వయసులో ఆరెస్సెస్‌లో చేరిన అద్వాణీ, దేశ విభజన సమయంలో కట్టుబట్టలతో పాకిస్థాన్ నుంచి భారత్‌కు వచ్చారు. ఆరెస్సెస్‌పై నిషేధం అమల్లో ఉన్నకాలంలో అజ్ఞాత జీవితం గడిపారు. తొలుత జనసంఘ్, ఆ తరువాత బీజేపీని బలోపేతం చేయడంలో వాజపేయితో కలసికట్టుగా అద్వాణీ కృషి చేశారు. 1984లో ఇందిర మరణానంతర ఎన్నికల్లో రెండే స్థానాలు గెలుచుకున్న బీజేపీకి రాజీవ్‌గాంధీ నిర్ణయాలు ఎంతో కొంత ఊపిరి పోశాయనడంలో సందేహం లేదు. కాంగ్రెస్ లౌకికవాదం విషయంలో అనుసరించిన ద్వంద్వ వైఖరుల మూలంగానే అయోధ్య ఉద్యమానికి ఊపు లభించింది. మతం పట్ల ప్రజలకు ఉన్న మమేకతను ఒక సానుకూల దిశలో మళ్లించినట్లయితే దాన్ని జాతీయ పునర్నిర్మాణం కోసం అద్భుతమైన శక్తిగా తీర్చిదిద్దవచ్చునని అద్వాణీ భావించారు. అయితే అలా జరిగిందా అన్నది వేరే విషయం. గుజరాత్ అల్లర్ల సమయంలో నరేంద్ర మోదీకి పూర్తిగా అండగా ఉండడం అద్వాణీ జీవిత చరిత్రలో చెరిపివేయలేని ఘట్టాలు. వాజపేయి హయాంలో ఏకాభిప్రాయ సాధన కోసం వ్యక్తిగత అభిప్రాయాలను పక్కనపెట్టి నికార్సయిన ప్రజాస్వామ్యవాదిగా అద్వాణీ వ్యవహరించారు. నరేంద్ర మోదీకి ఎంతగా మద్దతునిచ్చినా, గుజరాత్ అల్లర్ల సమయంలో సీపీఐఎం నేత సోమనాథ్ ఛటర్జీ ఇచ్చిన సమాచారం మేరకు మోదీకి ఫోన్ చేసి కొందరు ముస్లింల ప్రాణాలు కాపాడిన నేత అద్వాణీ అని చెప్పక తప్పదు. జైన్ హవాలా కేసులో తనపై ఆరోపణలు రాగా నిర్దోషిగా తేలనంతవరకూ పార్లమెంట్‌కు పోటీచేయనని అద్వాణీ ప్రకటించారు. ఆయనపై వ్యక్తిగత అవినీతి ఆరోపణలు కానీ, ఏ వ్యాపారవేత్తకో అనుచితంగా మేలు చేశారన్న విమర్శలు కానీ రాలేదు. బీజేపీ పునరుత్థానం చెందేందుకు తాను ప్రధాన కారకుడైనప్పటికీ 1995లో ముంబైలో జరిగిన బీజేపీ ప్లీనరీ సదస్సులో అటల్‌బిహారీ వాజపేయిని తమ ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రకటించడం (అగ్లీబారీ అటల్ బిహారీ)... అద్వాణీ తన సీనియర్లను గౌరవించేవారనడానికి నిదర్శనం. అద్వాణీ ప్రకటనను విని నిర్ఘాంతపోయిన వాజపేయి 'లేదు, అద్వాణీయే మా ప్రధానమంత్రి' అని మైకులో చెప్పారు. అద్వాణీ అందుకు తిరిగి జవాబిస్తూ 'లేదు, ప్రకటన ఇప్పటికే జరిగిపోయింది (ఘోషణా హో చుకీ హై)' అని స్పష్టం చేశారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించింది. వాజపేయి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. వాజపేయి, అద్వాణీ సంయుక్తంగా విలేఖర్ల సమావేశాల్లో పాల్గొన్న సందర్భాలు, ఎన్డీఏ నిర్ణయాలను మీడియాకు అద్వాణీ వివరించిన సందర్భాలు లేకపోలేదు. వారెప్పుడూ మీడియాకు ముఖం చాటేయలేదు. రాజకీయ ఎత్తుగడలు, సైద్ధాంతిక విశ్వాసాలు ఎలా ఉన్నా పార్టీలోనూ, బయటా మర్యాదల్ని, పరస్పర గౌరవాల్ని పాటించే నేతలకు ప్రతీకగా అద్వాణీ నిలిచారనడంలో సందేహం లేదు. 'నా దేశం, నా జీవితం' పేరిట తాను రాసిన జీవిత చరిత్రను సోనియాగాంధీకి బహూకరించేందుకు 2008లో అద్వాణీ స్వయంగా తన భార్యతో కలిసి జనపథ్‌లోని సోనియా నివాసానికి వెళ్లారు. ఇరువురూ కాఫీ తాగుతూ రాజకీయాల గురించి మాట్లాడుకున్నారు. తనకు, రాజీవ్‌గాంధీకి స్విస్ బ్యాంక్‌లో ఖాతాలు ఉన్నట్లు బీజేపీ ప్రభుత్వం నియమించిన టాస్క్‌ఫోర్స్ నివేదిక విడుదల చేసినప్పుడు ఆ నివేదికకు ఆధారాలు లేవంటూ అద్వాణీకి నేరుగా లేఖ రాశారు. అద్వాణీ అందుకు జవాబిస్తూ, సోనియాకు మనస్తాపం కలిగించినందుకు విచారం వ్యక్తం చేశారు. ఎనిమీ ప్రాపర్టీ బిల్లును ఆమోదించే విషయంలో సోనియాగాంధీని కలుసుకునేందుకు తనకు అభ్యంతరం లేదని ఆయన తన సొంత పార్టీ నేతలకు చెప్పారు. అమెరికాతో అణు ఒప్పందంపై తీవ్ర వాగ్వివాదాలు జరుగుతున్న సమయంలో ఒక రోజు సోనియా లోక్‌సభ కారిడార్‌లో అద్వాణీని కలుసుకున్నారు. అద్వాణీ బొంగురు గొంతుతో పలకరించేసరికి 'సభలో గట్టిగా అరుస్తూ మాట్లాడినందుకు మీ గొంతు దెబ్బతిన్నదా ఏమిటి?' అని సోనియా పరామర్శించారు. దేశ రాజకీయాల్లో నేతల మధ్య ఇలాంటి సుహృద్భావ వాతావరణం చూసి చాలా కాలమయింది. అద్వాణీ, ప్రమోద్ మహాజన్, సుష్మాస్వరాజ్, అరుణ్ జైట్లీ, వెంకయ్యనాయుడు వంటి వారు కాంగ్రెస్ నేతలతో చర్చలకు ద్వారాలు మూసుకుపోకుండా జాగ్రత్తపడేవారు. అయితే ఇప్పుడు ఆ వాతావరణం కనపడడం లేదు. గత కొంతకాలంగా రాజకీయ నాయకులు పరస్పరం దూషించుకునేందుకు, ఎలాంటి భాషనైనా వాడేందుకు వెనుకాడడం లేదు. విదేశీ శక్తులతో రాహుల్‌గాంధీ కుమ్మక్కై కుట్ర చేస్తున్నారని, ఆయన ఒక దిమాగీ నక్సల్ అని ఇటీవల ప్రధాని మోదీ విమర్శించారు. 'కావాలంటే చర్చకు రండి. మీరే విదేశీ శక్తులతో ఎలా కుమ్మక్కయ్యారో నిరూపిస్తా' అని రాహుల్ సవాలు విసిరారు. ఆ తర్వాత కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య దూషణలు తీవ్రతరమయ్యాయి. వీధుల్లో నేతల మధ్య వాతావరణం ఎంత కలుషితమైందంటే, పార్లమెంట్ సమావేశాలు సమీపిస్తున్నాయంటే చాలు... వారు కొట్టుకుంటారా అన్న భయం కలుగుతోంది. ఉభయ సభల్లో గందరగోళం మధ్య బిల్లులను ఆమోదించడం మినహా ఏ అంశంపైనా చర్చలు జరిగిన దాఖలాలు లేవు. పార్లమెంట్ సజావుగా జరగాలన్న అభిప్రాయం ఇరు పక్షాలకూ ఉన్నట్లు లేదు. జాతీయ ప్రాధాన్యం గల అంశాలపై రెండు ప్రధాన జాతీయ పార్టీలు కనీస ఏకాభిప్రాయం కోసం ప్రయత్నించాలని, ఎన్నికల రాజకీయాల సంకుచిత పోటీతత్వంలో కనీస చర్చల స్థాయి దెబ్బతినకుండా చూసుకోవడం అవసరమని అద్వాణీ నాడు అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యంలో శత్రుత్వమనే భావనే అనారోగ్యకరమెంనదని ఆయన అన్నారు.

అయితే ఇప్పుడు జరుగుతున్నదేమిటి? ఇవాళ అధికార పార్టీకి, ప్రతిపక్ష పార్టీలకు మధ్య తలుపులు మూసుకుపోయాయి. ఇరువర్గాల నేతలు ప్రత్యర్థుల నుంచి శత్రువులుగా మారిపోయారు. ఒకరినొకరు దేశద్రోహులుగా నిందించుకుంటున్నారు. ప్రత్యర్థులను శత్రువులుగా చూసినప్పుడు, ప్రతి రాజీ లొంగుబాటులా, ప్రతి కరచాలనం ద్రోహంగా అనుమానానికి గురవుతుందని ఒక విశ్లేషకుడు వ్యాఖ్యానించారు. ఎడఎడవాజపేయి, అద్వాణీ హయాంలో పార్లమెంట్, న్యాయవ్యవస్థతో పాటు ప్రజాస్వామ్య సంస్థలన్నీ ప్రజల అంచనాలకు తగ్గట్లుగా పనిచేయాలనుకునేవారు. ధనబలం, కండబలం ఎన్నికల వ్యవస్థను ప్రభావితం చేయడంపై ఆవేదన వ్యక్తం చేసేవారు. ఎన్నికల సంస్కరణల కోసం తపించేవారు. వారిరువురూ ఎమర్జెన్సీకి, నియంతృత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించిన నేతలు కనుక న్యాయపోరాటాలకు, వ్యవస్థలు సజావుగా నడిచేందుకు ప్రాధాన్యమిచ్చేవారు. ఇప్పుడు ఇలాంటి మంచి పనుల కోసం ఇరు పక్షాలు చర్చించుకోవడం లేదు. కనీసం నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్‌పై కూడా ఏకాభిప్రాయ సాధన కోసం చర్చించేందుకు ప్రయత్నాలు జరగడం లేదు. ఓట్ చోరీ గురించి ప్రతిపక్షాలతో చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధపడడం లేదు. దేశంలో చర్చించుకునే సంప్రదాయం ఎప్పటినుంచో ఉన్నది. దానిని పునరుద్ధరించి ఆరోగ్యకరమైన ప్రజాస్వామిక వాతావరణం ఏర్పడడం అనేది ఒక కలలా కనిపిస్తోంది!

భూ సర్వే వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలి

కామారెడ్డి నవంబర్ 11 కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం పోతారం గ్రామంలో బుధవారం భూ పునఃసర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి హాజరై గ్రామ సరిహద్దుల గుర్తింపు ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, భూ పునఃసర్వే కార్యక్రమాన్ని వేగవంతంగా, పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు. సర్వే అధికారులు సమాచారం ఇచ్చిన వెంటనే రైతులు తమ భూములకు సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకాలు, ఇతర అవసరమైన భూ పత్రాలతో సర్వేకు హాజరై అధికారులకు పూర్తి సహకారం అందించాలని సూచించారు. రైతులందరూ సహకరిస్తే పునఃసర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయవచ్చని తెలిపారు. భూ సరిహద్దుల విషయంలో స్పష్టత తీసుకురావడం, భవిష్యత్తులో భూ వివాదాలకు తావులేకుండా ఖచ్చితమైన భూ రికార్డులను రూపొందించడమే పునఃసర్వే ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, పాల్వంచ, మండల సర్వేయర్, గ్రామ పంచాయతీ అధికారి జి పి ఓ, పోతారం భవానీపేట గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగ అవకాశాలు

- రంగారెడ్డి జిల్లా మహిళా శిశు

- సంక్షేమ శాఖ అధికారి శాంతశ్రీ,



రంగారెడ్డి నవంబర్ 11 జిల్లాలో అంగన్వాడీ టీచర్ల నియామక ప్రక్రియ కీలక దశకు చేరుకుంది. ఇప్పటికే సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి చేసిన అధికారులు, అర్హత సాధించిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించేందుకు షెడ్యూల్ ప్రకటించారు. మెరిట్ ఆధారంగా ప్రతి అం గన్వాడీ కేంద్రా నికి 1:3 నిష్పత్తిలో ముగ్గురు అభ్యర్థులను ఇంటర్వ్యూలకు ఎంపిక చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 13, 14, 16 తేదీల్లో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కా ర్యాలయంలో డివిజన్ల వారీగా ఇంటర్వ్యూలు జరగను న్నాయని రంగారెడ్డి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి శాంతశ్రీ ఒక ప్రకటనలో తెలి పారు. ఈ నెల 13న చేవెళ్ల, ఇబ్రహీంపట్నం డివి జన్ల అభ్య ర్థులకు, 14న కందుకూరు, రాజేం ద్రనగర్ డివిజన్ల అభ్యర్థులకు, 16న షాద్నగర్ డివి జన్ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిం చనున్నారు. సంబంధిత ప్రాజెక్టుల సీడీపీఓలు ఇం టర్వ్యూలకు ఎంపికైన అభ్య ర్థులకు వ్యక్తిగతంగా సమాచారం అందిం చనున్నారు. అభ్యర్థులు తమకు కేటాయించిన తేదీల్లో అవసరమైన ధ్రువపత్రాలతో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో హాజరు కావాలని జిల్లా అధికారి సూచించారు. ఈ నియామక ప్రక్రియతో అర్హులైన అభ్యర్థులకు అంగన్వాడీ ఉద్యోగాల్లో అవకాశం లభించనుంది.

తెలంగాణలోనే తొలి స్వచ్ఛ నగరంగా గ్రేటర్ హైదరాబాద్‌కు గుర్తింపు

స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26లో గ్రేటర్ హైదరాబాద్‌కు దక్కిన స్వచ్ఛ సిటీ పురస్కారం

తెలంగాణలోనే మొట్టమొదటి స్వచ్ఛ నగరంగా రికార్డు సృష్టించిన భాగ్యనగరం

ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు స్వీకరణ

పట్టణ పారిశుద్ధ్యం మరియు ఘన వ్యర్థాల సమర్థ నిర్వహణకు జాతీయ గుర్తింపు

పారిశుద్ధ్య కార్మికులు, అధికారులు, ప్రజల సమష్టి కృషి ఫలితమేనన్న జీహెచ్ఎంసీ



స్వచ్ఛ భారత్ మిషన్-అర్బన్ కింద కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన 'స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26' సర్వేలో తెలంగాణ రాజధాని గ్రేటర్ హైదరాబాద్‌కు అరుదైన జాతీయ గుర్తింపు దక్కింది. రాష్ట్రంలోనే మొట్టమొదటి 'స్వచ్ఛ నగరం' (స్వచ్ఛ సిటీ)గా హైదరాబాద్ అవార్డును కైవసం చేసుకుంది. కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ సర్వేలో హైదరాబాద్ అత్యుత్తమ పనితీరు కనబరిచి ఈ ఘనత సాధించింది.న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో బుధవారం (నవంబర్ 11) ఘనంగా జరిగిన కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును ప్రదానం చేశారు. హైదరాబాద్ నగర ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌లు రాష్ట్రపతి నుంచి ఈ పురస్కారాన్ని అందుకున్నారు. పట్టణ పారిశుద్ధ్య ప్రమాణాలు, నగర పరిసరాల పరిశుభ్రత, సమర్థవంతమైన ఘన వ్యర్థాల నిర్వహణ (సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్) వంటి కీలక విభాగాల్లో హైదరాబాద్ చేపట్టిన వినూత్న చర్యలు, అమలు చేసిన విధానాలకు ఈ గుర్తింపు దక్కింది. నగరంలో చెత్త సేకరణ, ప్రాసెసింగ్, పారిశుద్ధ్య వ్యవస్థను ఆధునీకరించడంలో చేపట్టిన చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయి. హైదరాబాద్‌కు జాతీయ స్థాయిలో ఈ గుర్తింపు రావడం పట్ల గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) హర్షం వ్యక్తం చేసింది. ఇది జీహెచ్ఎంసీ అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, క్షేత్రస్థాయి సిబ్బందితో పాటు నగర పౌరులందరి సమష్టి కృషితోనే సాధ్యమైందని జీహెచ్ఎంసీ తమ అధికారిక ప్రకటనలో పేర్కొంది. భవిష్యత్తులో కూడా నగరాన్ని మరింత పరిశుభ్రంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దేందుకు ఈ పురస్కారం కొత్త ఉత్సాహాన్నిస్తుందని అధికారులు తెలిపారు.

ఫ్రాన్స్ ప్రజల్లాగా నిరసన చేయలేమనా..?

భారతీయులు గొప్ప ప్రజాస్వామికవాదులు. శాంతి, సహనం, క్షమాగుణం వంటి విశిష్ట మానవీయ లక్షణాలు వారి డీఎన్ఏలోనే ఉన్నాయి. కనుకనే తరతరాలుగా పేద, మధ్యతరగతి వర్గాలు ఈతిబాధలతో సహజీవనం చేస్తూ, పేదరికం కారణంగా పట్టిపీడిస్తున్న సకల రుగ్మతలను మౌనంగా భరిస్తున్నారు. రెండు పూటలా కడుపు నింపుకోవటానికి అవసరమయ్యే నిత్యావసరాల ధరలు అందుబాటులో లేకున్నా, నాణ్యమైన విద్య, వైద్యం ఆమడ దూరంలో ఉన్నా, తలదాచుకోవటానికి కాసింత గూడు లేకున్నా లోలోపల కుమిలిపోతారే తప్ప ఫ్రాన్స్‌లో లాగానో, ఇతర దేశాల్లో లాగానో వీధుల్లోకి వచ్చి పోరాటాలు చేయరు. తమ దుస్థితికి కారణమైన ప్రభుత్వాల మీద కలిగే ఆగ్రహాన్ని ప్రదర్శించడానికి ఐదేళ్లపాటు నిరీక్షిస్తుంటారు. తమ ఓటుతో ప్రభుత్వాలను మార్చగలమని, కొత్తగా వచ్చే ప్రభుత్వాలు తమ సమస్యలను తీరుస్తాయని భ్రమపడుతుంటారు. అంతర్గత అల్లర్లతో ప్రస్తుతం యావత్ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్న ఫ్రాన్స్ దేశ జనాభా రమారమి ఆరున్నర కోట్లు. అందులో దాదాపు ఎనిమిది లక్షల మంది ప్రజలు అధిక ధరలకు వ్యతిరేకంగా ప్రస్తుతం నిరసనలు వ్యక్తం చేస్తూ పెద్దఎత్తున ఆందోళనలకు దిగి, అక్కడి ఇమాన్యుయేల్ మాక్రన్ ప్రభుత్వాన్ని ముప్పుతిప్పలు పెడుతున్నారు. వివిధ నగరాల్లో నిరసనను హింసాత్మక రూపంలో వ్యక్తం చేస్తున్నారు. కళలకు, సౌందర్యానికి పర్యాయపదమైన పారిస్‌లో ఎటుచూసినా విధ్వంసమే. ఈ నిరసనలకు మొదటగా అక్కడి ప్రజలను ప్రేరేపించింది పాఠశాలల్లో విద్యార్థుల, ఉపాధ్యాయుల నిష్పత్తి. ఫ్రాన్స్ పాఠశాలల్లో సగటున 30 మంది విద్యార్థులకు ఒక టీచర్ ఉండాల్సి ఉండగా 40 నుంచి 50 మంది పిల్లలకు ఒక టీచర్ మాత్రమే ఉన్నారు. ఈ అంశంపై పెల్లుబికిన నిరసనలు క్రమంగా ఇతర రూపాలను సంతరించుకున్నాయి. మరోపక్క మన దేశంలో ఎన్నడూ పాఠశాల ముఖం చూడని బాలల సంఖ్య 4.5 కోట్ల పైమాటేనని యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ (యూడీఐఎస్) సంస్థ వెల్లడించింది. ఒక్కో తరగతిలో ప్రతి 24 మంది విద్యార్థులకు ఒక టీచర్ ఉండాలని మన జాతీయ విద్యా విధానం నిర్దేశించగా, కొన్ని రాష్ట్రాలలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి 50 మంది విద్యార్థులకు ఒక టీచర్ మాత్రమే ఉన్నారు. అంతేకాదు, దేశంలో ఏకోపాధ్యాయ పాఠశాలలు లక్ష వరకూ ఉన్నాయి. అంటే ఒకటి నుంచి ఐదు తరగతులలో ఉన్న విద్యార్థులందరికీ ఒక్క టీచరు మాత్రమే ఉన్నారు. ఈ నేపథ్యంలో దేశంలోని పేద మధ్యతరగతి కుటుంబాలవారు అప్పోసప్పో చేసి పిల్లలకు నాణ్యమైన చదువు కోసం ప్రైవేటు పాఠశాలలను ఆశ్రయిస్తున్నారు తప్ప, ఎన్నడూ ప్రభుత్వ బడులలో మౌలిక సదుపాయాలు పెంచాలని, టీచర్లను పెంచాలని వీధుల్లోకి వచ్చి నిరసన దీక్షలు చేపట్టిన దాఖలాలు కనపడవు. దేశంలో బియ్యం, గోధుమలు, పప్పులు నూనెలు వంటి నిత్యావసరాల ధరలు ప్రతి ఏటా సగటున 5శాతం నుంచి 7శాతం మేర పెరుగుతున్నాయని, ఇది సాధారణ ఆహార ద్రవ్యోల్బణమేనని ప్రభుత్వాలు చెబుతాయి. కానీ ఆహారంలో ముఖ్య భాగమైన కూరగాయలు, పండ్లు, మాంసం మొదలైన వాటి ధరల పెరుగుదలను ద్రవ్యోల్బణం లెక్కలోకి తీసుకోవడం లేదు. ముఖ్యంగా కాఫీ పొడి, టీ పౌడర్ల ధరలు ఏటా 15 నుంచి 20శాతం వరకూ పెరుగుతున్నాయని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. పంచదార, బెల్లం ధరలు కొండెక్కి కూర్చున్నాయి. వంటనూనెలు, పప్పుల ధరలు అయితే ఏకంగా ఏటా 20శాతం చొప్పున పెరుగుతున్నాయి. ఇంటి అద్దెల భారాన్ని ద్రవ్యోల్బణంలో లెక్కించకపోవడం వల్ల వార్షిక ద్రవ్యోల్బణం 5శాతం కూడా దాటడంలేదని ప్రభుత్వాలు తప్పుడు లెక్కలతో ప్రజల్ని మభ్యపెడుతున్నాయి. పేద, మధ్యతరగతి వర్గాలను ఎక్కువగా బాధిస్తున్న సమస్య ఇంటి అద్దెల భారం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత ఎనిమిది దశాబ్దాలుగా పేదల కోసం అనేక గృహ నిర్మాణ పథకాలను ప్రవేశపెట్టి ఇళ్లు నిర్మిస్తున్నాయి. అయినప్పటికీ సొంతిల్లు లేని కుటుంబాలు నేటికీ దేశంలో కోట్ల సంఖ్యలో ఉన్నాయి. ప్రకృతిలో పక్షులు, మృగాలు సైతం సూర్యాస్తమయం కాగానే గూట్లోకి చేరిపోతాయి. అటువంటి అవకాశం లేనిది ఒక్క మనిషికే. తలదాచుకోవడానికి సరైన గూడు లేని ప్రజలున్న కారణంగానే దేశంలోని అన్ని పట్టణాలు, నగరాలకు దూరంగా మురికివాడలు ఏర్పడుతున్నాయి. ఐటీ, ఫార్మా తదితర రంగాలు విపరీతంగా అభివృద్ధి చెందడంతో బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వంటి మహానగరాల్లో ఇళ్లకు డిమాండ్ పెరిగింది. ఉద్యోగాలు చేస్తున్నవారు తమ సంపాదనలో 40 నుంచి 60శాతం వరకు ఇంటి అద్దె కోసం చెల్లించాల్సి వస్తోంది. అద్దె నియంత్రణ చట్టం (రెంట్ కంట్రోల్ యాక్ట్) ఉన్నప్పటికీ అది కేవలం కాగితాలకే పరిమితం. పైగా కొన్ని పట్టణాలు, నగరాలలో అడ్వాన్స్‌గా రెండు నెలల నుంచి ఆరు నెలల ఇంటి అద్దెను ఒకేసారి చెల్లించాలి. దీనికి తోడు ఇళ్ల బ్రోకర్లకు కమీషన్లు ఇచ్చుకోవాలి. ఎప్పుడు పడితే అప్పుడు ఇళ్ల యజమానులు అద్దె పెంచేసినా చేసేది ఏమీ ఉండదు. పట్టణాలకు వలస వస్తున్న కూలీలు, డ్రైవర్లు, చిన్న చిన్న పనులు చేసే వారి సంపాదన తక్కువ. చాలీచాలని ఆదాయంతో అత్యధిక మొత్తం ఇంటి అద్దెకు పోగా మిగిలిన కొద్దిపాటి సొమ్ముతో వారు పౌష్టిక ఆహారం తీసుకోలేకపోతున్నారు. తమ పిల్లలను చదివించుకోలేకపోతున్నారు. పని కోసం వలస వచ్చే ఈ వర్గాల వారికి స్థానిక చిరునామా ధ్రువీకరణ పత్రాలు ఉండని కారణంగా ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు సైతం అందడం లేదు. ప్రభుత్వాల ప్రాధాన్యతలు మారనిదే దేశంలో పేదరికం తగ్గదు. ఏవో కొన్ని సబ్సిడీలు అందించి అదే సంక్షేమం అని డప్పు కొట్టుకోవడంవల్ల ఉపయోగం లేదు. భారతీయులు ఎంత సహనశీలంగా ఉన్నప్పటికీ దానికి కూడా ఓ పరిమితి ఉంటుంది. ఫ్రాన్స్ ప్రజల చైతన్యం, దానివల్ల ఉత్పన్నమైన పరిణామాలు అంతర్జాతీయ సమాజానికి ఓ కనువిప్పు కాగలగాలి.



ధిక్కారానికి ఆసరా ఇచ్చిన అక్షరకారుడు

అక్షరాల్ని అసహాయుల వైపు నిలిపిన విశిష్ట అమెరికన్ రచయిత హోవర్డ్ ఫాస్ట్. రచనా వ్యాసంగాన్ని పీడితుల పక్షంగా నిర్మించిన అరుదైన మేధావి. బానిసల తిరుగుబాటుకు శక్తిమంతమైన రూపాన్ని ఇచ్చిన సృజనశీలి. ఎక్కడో పురాతన చరిత్ర పుటల్లో మరుగున పడిన 'స్పార్టకస్' వ్యక్తిత్వాన్ని సజీవంగా వెలికితీసి, ఒక ధిక్కార స్వరంగా మళ్లీ పునఃసృష్టి చేసిన మహావ్యక్తి. సాహిత్య ప్రయోజనం సామాజిక హితమేనని ఆచరణలో నిరూపించిన ఆలోచనాపరుడు హోవర్డ్ ఫాస్ట్.న్యూయార్క్‌లో 1914, నవంబర్ 11న హోవర్డ్ మెల్విన్ ఫాస్ట్ అత్యంత బీద కుటుంబంలో జన్మించారు. తొమ్మిదేళ్లకే తల్లి మరణించింది. తండ్రి ఉపాధిని వెతుక్కుంటూ వెళ్లిపోయాడు. ఆ పరిస్థితుల్లో వీధుల్లో వార్తా పత్రికలు అమ్మడం మొదలుకొని న్యూయార్క్ పబ్లిక్ లైబ్రరీలో చిరుద్యోగిగా పనిచేసేంత వరకూ హోవర్డ్ ఫాస్ట్ ఎన్నో అవతారాలు ఎత్తారు. ఫ్యాక్టరీల్లో కార్మికుడిగా, ఓడల్లో గుమస్తాగా పనిచేశారు. కొన్నాళ్లు దేశ దిమ్మరిగా తిరిగారు. విపరీతంగా సాహిత్యం చదివారు. 18 ఏళ్లకే రచయితగా మారారు.రెండో ప్రపంచ యుద్ధ కాలంలో 'అమెరికన్ వాయిస్' పత్రికకు విలేకరిగా పనిచేసిన ఫాస్ట్, వార్ కరస్పాండెంట్‌గా చైనా, బర్మా దేశాలతో పాటు ఇండియాకు కూడా వచ్చారు. ఆ అనుభవంతోనే భయంకరమైన బెంగాల్ కరువును 'ద ప్లెడ్జ్' అనే ఆత్మకథాత్మక నవలలో కళ్లకు కట్టినట్లు చిత్రించారు. భారతదేశంలో బ్రిటిష్ వలసవాద దోపిడీ వల్ల ఏర్పడిన కరువు గురించి ప్రత్యక్ష అనుభవంతో రాసిన ఏకైక అమెరికన్ రచయిత హోవర్డ్ ఫాస్ట్ మాత్రమే.జాక్ లండన్ ప్రఖ్యాత నవల 'ఐరన్ హీల్' (ఉక్కుపాదం)ను చదివి ఎంతగానో ప్రభావితమైన హోవర్డ్ ఫాస్ట్, కమ్యూనిస్టు పార్టీలో చేరారు. కన్నింగ్ హమ్, బెహన్ బోరక్, వాల్టర్ ఎరిక్సన్ వంటి కలం పేర్లతో కూడా పలు రచనలు చేశారు. 'డైలీ వర్కర్' కమ్యూనిస్ట్ పత్రికలో జర్నలిస్ట్‌గా పనిచేశారు. స్పానిష్ అంతర్యుద్ధంలో రిపబ్లికన్ పక్షాన పోరాడిన వీరుల కోసం సంక్షేమ నిధి ఏర్పాటయ్యింది. అందుకు విరాళాలిచ్చిన వ్యక్తుల పేర్లను ప్రభుత్వానికి వెల్లడించడానికి నిరాకరించడంతో హోవర్డ్ ఫాస్ట్‌కు మూడు నెలల జైలుశిక్ష విధించారు

లంచం కేసులో నిజామాబాద్ మాజీ సీఐకి జైలు శిక్ష

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న నిజామాబాద్ జిల్లా మాజీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ధరావత్ బాలాజీకి హైదరాబాద్‌లోని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ప్రత్యేక న్యాయస్థానం శిక్ష ఖరారు చేసింది. ఆయనపై నమోదైన అవినీతి కేసులో నేరం రుజువు కావడంతో కోర్టు ఆయనను దోషిగా తేల్చింది. ఈ మేరకు ఎస్పీఈ, ఏసీబీ కేసుల రెండో అదనపు ప్రత్యేక న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ జావేద్ పాషా బుధవారం (నవంబర్ 11, 2026) తుది తీర్పును వెలువరించారు.ఈ కేసు విచారణలో భాగంగా ధరావత్ బాలాజీపై వచ్చిన అభియోగాలను, ప్రాసిక్యూషన్ సమర్పించిన ఆధారాలను న్యాయస్థానం క్షుణ్ణంగా పరిశీలించింది. నిందితుడు అవినీతి నిరోధక చట్టం (పీసీ యాక్ట్)-1988లోని సెక్షన్ 7, అలాగే సెక్షన్ 13(1)(డి) రెడ్ విత్ 13(2) నిబంధనల ప్రకారం నేరానికి పాల్పడినట్లు న్యాయమూర్తి నిర్ధారించారు.దీంతో ఈ రెండు అభియోగాల కింద బాలాజీకి ఒక్కో ఏడాది చొప్పున కఠిన కారాగార శిక్ష విధిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. వీటితో పాటు రూ.10,000 జరిమానా కూడా చెల్లించాలని ఆదేశించింది. అయితే, ఈ రెండు శిక్షలను ఏకకాలంలో (కాంకరెంట్‌గా) అనుభవించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. నిజామాబాద్ జిల్లాలో గతంలో పోలీస్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన ధరావత్ బాలాజీపై 2011లో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కేసు నమోదు చేసింది. విధుల్లో భాగంగా అక్రమాలకు పాల్పడటం, లంచం డిమాండ్ చేయడం వంటి అంశాలపై అప్పట్లో ఏసీబీ అధికారులు పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి ప్రత్యేక న్యాయస్థానంలో ఛార్జిషీట్ దాఖలు చేశారు. సుదీర్ఘ కాలం పాటు కొనసాగిన న్యాయ ప్రక్రియ అనంతరం ప్రత్యేక కోర్టు ఈ కేసులో దోషికి శిక్ష ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకుంది.



తెలంగాణ బిడ్డలు ప్రపంచాన్ని శాసించేలా విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చాం



- దేశంలో ఎక్కడా లేని విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు,
- 27 లక్షల మంది విద్యార్థులకు ఏకకాలంలో బ్రేక్‌ఫాస్ట్
- ఇది దేశంలోనే కాదు, ప్రపంచంలోనే ప్రత్యేకం,
- తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం,
- తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,

హన్మకొండ నవంబర్ 11 నంది పత్రిక

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కాజీపేటలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవన నిర్మాణానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,కుడా చైర్ పర్సన్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, తదితరులతో కలిసి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డ ఉన్నత విద్యను అభ్యసించి, భవిష్యత్తులో ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదగాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.బుధవారం హనుమకొండ జిల్లా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కాజీపేటలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవన నిర్మాణానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, స్థానిక వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,కుడా చైర్ పర్సన్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, తదితరులతో కలిసి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. ముందుగా...భారతరత్న, దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం పాఠశాల ప్రాంగణంలో నిర్మించే తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవన నిర్మాణానికి సంబంధించిన మ్యాపులను ఉపముఖ్యమంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ స్ఫూర్తి, మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలకు అనుగుణంగా దేశంలో మరెక్కడా లేని విధంగా రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని తెలిపారు. విద్య ద్వారానే సమాజంలో సమానత్వం, అభివృద్ధి సాధ్యమని, అందుకే విద్యారంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని పేర్కొన్నారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యారంగ అభివృద్ధికి బలమైన పునాదులు వేశారని, వయోజన విద్యతో పాటు శాస్త్రీయ పరిజ్ఞానానికి ప్రాధాన్యతనిస్తూ దేశ విద్యావ్యవస్థకు గొప్ప దిశానిర్దేశం చేశారని గుర్తుచేశారు. ఆయన జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నివాళులర్పించడంతో పాటు, ఆయన ఆశయాలను ఆచరణలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఉపాధి అంశాలతో కూడిన సమగ్ర కులగణన సర్వే నిర్వహించిందని తెలిపారు. ఈ సర్వే విశ్లేషణలో సమాజంలోని వివిధ కుటుంబాలు, కులాలు, వర్గాల అభివృద్ధిలో విద్య కీలక పాత్ర పోషిస్తోందని స్పష్టమైందన్నారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రపంచంలోని అభివృద్ధి చెందిన తొలి పది దేశాలతో పోటీపడే స్థాయికి తెలంగాణ విద్యావ్యవస్థను తీర్చిదిద్దాలని సంకల్పించిందని చెప్పారు. మహాత్మా గాంధీ ప్రారంభించిన 'యంగ్ ఇండియా' పత్రిక స్ఫూర్తితో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ప్రభుత్వం నిర్మిస్తోందని వివరించారు. ఒక్కో పాఠశాలను 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో, అంతర్జాతీయ ప్రమాణాలతో, ఇంగ్లిష్ మీడియంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాలకు చెందిన విద్యార్థులంతా ఒకే ప్రాంగణంలో కలిసి చదువుకునేలా ఈ పాఠశాలలను రూపొందిస్తున్నామన్నారు. 12వ తరగతి వరకు ఒకే విద్యా ప్రాంగణంలో విద్యనభ్యసించేలా, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందికి కూడా వసతి కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.200 కోట్ల చొప్పున 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ప్రభుత్వం మంజూరు చేసిందని, నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి వీటిలో అనేక పాఠశాలలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.ప్రతి నియోజకవర్గానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రభుత్వం మరో కీలక కార్యక్రమంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను ప్రవేశపెట్టిందని తెలిపారు. ప్రతి శాసనసభ నియోజకవర్గానికి ఒక పాఠశాలను మంజూరు చేశామని, ప్రీ-ప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు ఇంగ్లిష్ మీడియంలో విద్య అందించేలా వీటిని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. డిజిటల్ విద్య, ఆధునిక బోధనా పద్ధతులు, ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణతో పాటు విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పిస్తామన్నారు. ఈ పాఠశాలలు సెమీ రెసిడెన్షియల్ విధానంలో పనిచేస్తాయని వివరించారు. విద్యార్థులకు యూనిఫాం, బూట్లు, టై, పుస్తకాలు, నోట్‌బుక్స్, బ్యాగులు అందించడంతో పాటు ఇంటి నుంచి పాఠశాలకు, తిరిగి ఇంటికి చేరుకునేలా ప్రభుత్వమే రవాణా సదుపాయం కల్పిస్తుందని తెలిపారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం పాఠశాలలోనే అందిస్తామని, క్రీడలు, ఇతర కార్యకలాపాల అనంతరం సాయంత్రం విద్యార్థులను ఇంటికి చేర్చుతామన్నారు. పిల్లలు తల్లిదండ్రులతో గడిపే సమయాన్ని, కుటుంబ అనుబంధాలను కోల్పోకూడదనే ఉద్దేశంతోనే సెమీ రెసిడెన్షియల్ విధానాన్ని రూపొందించామని చెప్పారు. ఒకవైపు నాణ్యమైన విద్య, మరోవైపు కుటుంబ బంధాలకు ప్రాధాన్యతనిస్తూ ఈ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని వివరించారు.ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా27 లక్షల మంది విద్యార్థులకు ఒకేసారి అల్పాహారం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 27 లక్షల మంది విద్యార్థులకు ఈ ఏడాది నుంచి ఉదయం అల్పాహార పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ ఈ పథకం వర్తిస్తుందన్నారు. అత్యంత పరిశుభ్రమైన వాతావరణంలో సెంట్రలైజ్డ్ కిచెన్ల ద్వారా అల్పాహారాన్ని తయారుచేసి, ఉదయం 8.30 నుంచి 9.30 గంటల మధ్య అన్ని పాఠశాలలకు సరఫరా చేస్తున్నామని చెప్పారు.ఒక గంట వ్యవధిలో 27 లక్షల మంది విద్యార్థులకు అల్పాహారం అందించడం దేశంలోనే కాకుండా ప్రపంచంలోనూ ప్రత్యేకమైన కార్యక్రమమని పేర్కొన్నారు. వైద్య నిపుణుల సూచనల మేరకు పోషక విలువలతో కూడిన అల్పాహారాన్ని అందిస్తున్నామని, వారంలో ఆరు రోజులు అల్పాహారంతో పాటు ప్రత్యామ్నాయ రోజుల్లో పాలు, రాగిజావ కూడా ఇస్తున్నామని తెలిపారు. విద్యను ప్రోత్సహించడం ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని, తెలంగాణ బిడ్డలు ప్రపంచంలోని అన్ని రంగాల్లో అత్యున్నత స్థానాలకు చేరుకోవాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం ఈ నిర్ణయాలు తీసుకుంటోందని భట్టి విక్రమార్క చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న ఆధునిక సదుపాయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మీడియా ప్రతినిధులను కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి, ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ

హనుమకొండ నగరం తో పాటు కాజీపేట అభివృద్ధి పై ప్రత్యేక దృష్టిని సారించినట్లు తెలిపారు. ఇందులో భాగంగానే తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు జరుగుతుందన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, టీజీ ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఇతర ఉన్నతాధికారులు పుష్పగుచ్ఛాలు, మొక్కలను అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గిరిరాజ్ గౌడ్, హనుమకొండ ఆర్డిఓ వెంకటేష్, స్థానిక తహసిల్దార్ రాజు, ఇతర అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.





ప్రజలకు మేలు జరిగేలా భూముల రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలి

- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,
- నవంబర్ నెలాఖరులోగా ప్రతి జిల్లాలో తొలి విడత రీసర్వే లక్ష్యాన్ని పూర్తి చేయాలి,
- రీసర్వేలో నాణ్యతకు ప్రాధాన్యత.. తొందర పాటుతో తప్పులకు తావివ్వకూడదు,
- మండలాల వారీగా ప్రత్యేక సర్వే బృందాలను ఏర్పాటు,
- లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలి,
- రీసర్వేలో అవకతవకలకు పాల్పడితే సస్పెన్షన్‌తో పాటు క్రిమినల్ కేసులు నమోదు,
- భూముల రీసర్వే ప్రక్రియపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,

హన్మకొండ నవంబర్ 11 నంది పత్రిక

రాష్ట్రంలో భూముల రీసర్వే ప్రక్రియను ప్రజలకు మేలు జరిగేలా, సానుకూల వాతావరణంలో పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రీసర్వేలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, తొందరపాటుతో ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.బుధవారం హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో భూముల రీసర్వే ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి సమీక్ష నిర్వహించారు.

ఈ వీసీ కి జిల్లా కలెక్టరెట్ లోని వీసీ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి హాజరయ్యారుఈ వీసీ లో రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, భూముల రీసర్వే ప్రక్రియపై ఇప్పటికే పలుమార్లు సమావేశాలు నిర్వహించామని, ఉమ్మడి జిల్లాలలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ జిల్లా స్థాయి నుంచి మండల స్థాయి వరకు రెవెన్యూ అంశాలపై సమీక్షలు నిర్వహించామని తెలిపారు. రీసర్వే ఫలితాలు క్షేత్రస్థాయిలో ఎలా ఉన్నాయో తెలుసుకునేందుకు గ్రౌండ్ రిపోర్టులను సేకరిస్తున్నామని పేర్కొన్నారు. రీసర్వే సందర్భంగా ఎదురవుతున్న సమస్యలు, లోపాలు, వాటి పరిష్కార మార్గాలపై సమగ్రంగా చర్చిస్తున్నామని తెలిపారు.

రీసర్వే ఎస్ఓపీని పకడ్బందీగా అమలు చేయాలి భూముల రీసర్వేకు సంబంధించి రూపొందించిన ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్ఓపీ)ను అధికారులు పక్కాగా అమలు చేయాలని మంత్రి సూచించారు. క్షేత్రస్థాయి నివేదికల ఆధారంగా అవసరమైన మార్పులు, సవరణలు చేపట్టాలని తెలిపారు. కేవలం ఉన్నతాధికారులను సంతృప్తిపరిచే నివేదికలు కాకుండా క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా నివేదికలు ఉండాలని స్పష్టం చేశారు.నవంబర్ నెలాఖరులోగా ప్రతి జిల్లాలో తొలి విడతలో ఎంపిక చేసిన 70 గ్రామాలతో పాటు సక్షా లేని గ్రామాల్లో రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. రీసర్వే పనుల్లో అధికారులు పూర్తి బాధ్యతతో, చిత్తశుద్ధితో వ్యవహరించాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.

మండలాల వారీగా సర్వే బృందాల ఏర్పాటు ప్రతి మండలంలో రీసర్వే కోసం అవసరమైన ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. అందుబాటులో ఉన్న లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. రీసర్వే పనులను వేగవంతం చేసేందుకు సర్వే బృందాల సంఖ్యను పెంచాలని తెలిపారు. రాబోయే ఏడాదిన్నర కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా మూడు విడతల్లో భూముల రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ మేరకు జిల్లా కలెక్టర్లు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆదేశించారు.

రీసర్వేలో పారదర్శకత, నాణ్యత తప్పనిసరి

రీసర్వే జరిగే సమయంలో సంబంధిత గ్రామాల రైతులకు ముందుగానే సమాచారం అందించాలని, స్థానిక రైతుల సమక్షంలోనే సర్వే ప్రక్రియ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. రైతులకు ముందస్తుగా నోటీసులు జారీ చేయడంతో పాటు అవసరమైన కౌన్సెలింగ్ నిర్వహించాలని తెలిపారు. సర్వే నివేదికల పై అభ్యంతరాలు ఎలా సమర్పించాలి, ఎక్కడ సమర్పించాలి, ఏ విధంగా పరిష్కరించబడతాయి అనే అంశాలపై ప్రజలకు ముందుగానే అవగాహన కల్పించాలని ఆదేశించారు.రీసర్వే పూర్తయిన గ్రామాల్లో సర్వే వివరాలను ప్రజలకు తెలియజేస్తూ దండోరా వేయించాలని, ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించేందుకు అవకాశం కల్పించాలని తెలిపారు. ప్రజలకు రీసర్వే వివరాలు పూర్తిస్థాయిలో తెలియజేయాలని, వచ్చిన అభ్యంతరాలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.రీసర్వే పూర్తయిన ప్రాంతాల్లో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను క్యూఆర్ కోడ్‌తో అందించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో భూముల సర్వే వివరాలు, రికార్డులు కచ్చితత్వంతో ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

అసైన్డ్ భూముల పట్టాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

అసైన్డ్ భూములకు సంబంధించి పట్టాలు అసలైనవా, నకిలీవా అనే అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని మంత్రి సూచించారు. పట్టా పొందిన వ్యక్తులే ప్రస్తుతం ఆ భూములపై ఆధీనంలో ఉన్నారా లేదా అనే విషయాన్ని నిర్ధారించాలని తెలిపారు. గతంలో ఒకరికి పట్టా ఇచ్చినప్పటికీ ప్రస్తుతం మరొకరు భూమిని అనుభవిస్తున్నట్లయితే, ప్రస్తుత అనుభవదారుడు అర్హుడా కాదా అనే అంశాన్ని నిబంధనల ప్రకారం పరిశీలించాలని ఆదేశించారు. పట్టాలో పేర్కొన్న విస్తీర్ణానికి, క్షేత్రస్థాయిలో ఉన్న భూమి విస్తీర్ణానికి మధ్య తేడాలు ఉన్నాయా అనే విషయాన్ని కూడా క్షేత్రస్థాయిలో సరిచూసుకోవాలని తెలిపారు. సాగునీటి చెరువులు, రహదారులు, కుంటలు, ఇతర అభివృద్ధి పనుల కోసం గతంలో భూసేకరణ చేసిన భూములకు సంబంధించిన సర్వే నంబర్లలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రీసర్వే ప్రక్రియలో ఎలాంటి సమస్యలు పెండింగ్‌లో ఉండకుండా అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించాలని సూచించారు.రీసర్వేలో ఏ అధికారి అయినా అక్రమాలకు, అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, సస్పెన్షన్‌తో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని మంత్రి హెచ్చరించారు. ప్రజలకు భవిష్యత్తులో ఎలాంటి భూ వివాదాలు తలెత్తకుండా, రీసర్వే ప్రక్రియను నాణ్యతతో, పారదర్శకంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.వీసీ అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ..... టైం లైన్ ప్రకారం గా రీసర్వే ప్రక్రియ వేగవంతం గా పూర్తి కావాలని తెలిపారు ఈ వీసీ లో రెవెన్యూ అదనపు కలెక్టర్ రవి, ఆర్డీవో లు లాండ్ అండ్ సర్వే ూాణ, కలెక్టరెట్ ూాూా,సంబంధిత అధికారులు పాల్గొన్నారు

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ని మర్యాదపూర్వకంగా కలిసిన ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ పవన్



హన్మకొండ నవంబర్ 11 నంది పత్రిక హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయిని ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ఎం.పవన్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందించారు.హనుమకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో డిసెంబర్ నెలలో జరుగునున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్ పర్యవేక్షణ నిమిత్తం ప్రభుత్వం నియమించగా జిల్లా కలెక్టర్ ను ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ పవన్ మర్యాద పూర్వకంగా కలవగా జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని విద్యాభివృద్ధికి కృషి చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా మైనారిటీల సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు,
- మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, తదితరులు



హన్మకొండ నవంబర్ 11 నంది పత్రిక భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని విద్యాభివృద్ధికి కృషి చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు లో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర్య సమరయోధులు, ప్రముఖ విద్యావేత్త, భారతరత్న, స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని మైనారిటీల సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి , అదనపు కలెక్టర్ ఎన్. రవి, ఇన్ఛార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి మేన శ్రీను, ముస్లిం మత పెద్దలు, పలువురు జిల్లా అధికారులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవిత విశేషాలను, భారత స్వాతంత్ర్య పోరాటంలో ఆయన పోషించిన పాత్రను, దేశ విద్యారంగ అభివృద్ధికి అందించిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ తో మౌలానా అబుల్ కలాం ఆజాద్ కలిసి పనిచేసి దేశ స్వాతంత్ర్యం కోసం విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. జాతీయ సమైక్యత కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ విద్యావ్యవస్థకు బలమైన పునాదులు వేశారని తెలిపారు. ముఖ్యంగా 1951లో తొలి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (××), ఖరగ్‌పూర్ స్థాపనకు, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (ఖ+జ) ఏర్పాటుకు ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 1992లో మరణానంతరం అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నను ప్రదానం చేసిందని గుర్తుచేశారు.మైనారిటీల విద్యా, సామాజిక, ఆర్థిక అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, ఉపకార వేతనాలు, షాదీ ముబారక్, మహిళా సాధికారత, స్వయం ఉపాధి, ఇతర సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ.. మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి విశిష్ట సేవలు అందించారని అన్నారు. దేశ విద్యా వ్యవస్థ పటిష్టంగా ఉండేందుకు కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు నవీన్ కుమార్, సిద్ధార్థ నాయక్, విజయ్ చంద్ర, రాధా కిషన్, తదితరులతోపాటు ముస్లిం మత పెద్దలు, మైనారిటీల సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

- హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి
- ఎం జె పి పాఠశాలలు, కళాశాలల జిల్లా వార్షిక క్రీడా పోటీలు ప్రారంభం

కమలాపూర్ నవంబర్ 11 నంది పత్రిక విద్యార్థినులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ లోని మహాత్మా జ్యోతిబా ఫూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో మహాత్మా జ్యోతిబా ఫూలే సంక్షేమ పాఠశాలలు, కళాశాలల జిల్లాస్థాయి వార్షిక క్రీడా పోటీలు అండర్ -14, 17, 19 బాలికల విభాగానికి సంబంధించి పోటీలు ప్రారంభమయ్యాయి. క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. వివిధ క్రీడాంశాలలో పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసానికి, క్రమశిక్షణకు, ఆత్మవిశ్వాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడల ద్వారా నాయకత్వ లక్షణాలు అలవడతాయన్నారు. క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మంచి పేరును సాధించాలని విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్ కుమార్, ఎం జె పి హనుమకొండ జిల్లా డిసిఓ స్టెల్లా, కమలాపూర్ ప్రిన్సిపల్ సౌజన్య, ఉమ్మడి వరంగల్ జిల్లా డి సి ఓ లు, వివిధ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపల్స్, వ్యాయామ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



గ్రీస్‌లో వేడుకగా అనిరుధ్- కావ్యా మారన్ వివాహం..

ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్, సన్‌రైజర్స్ హైదరాబాద్ సహ యజమాని కావ్య మారన్ వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. గ్రీస్ వేదికగా బుధవారం (11 నవంబర్) అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో వీరి డెస్టినేషన్ వెడ్డింగ్ ఘనంగా జరిగింది. గత కొద్ది రోజులుగా వీరిద్దరి వివాహంపై మీడియాలో జోరుగా ప్రచారం సాగుతుండగా, తాజాగా ఇరు కుటుంబాలు ఈ వేడుకను అధికారికంగా నిర్వహించాయి.

వివాహ వేడుకలకు సంబంధించి నవంబర్ 10న సంప్రదాయ తమిళ పద్ధతిలో నిశ్చితార్థంతో పాటు ప్రీ-వెడ్డింగ్ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం నవంబర్ 11న జరిగిన ప్రధాన వివాహ క్రతువులో అనిరుధ్, కావ్య మారన్ మూడుముళ్ల బంధంతో ఒక్కటయ్యారు. వివాహ వేడుకలో ఈ జంట ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఐవరీ, పాస్టల్ రంగుల ఎంబ్రాయిడరీ సంప్రదాయ వస్త్రాలు, ముత్యాల ఆభరణాలలో వధూవరులు మెరిసిపోయారు. పూల వర్షం మధ్య వీరి వివాహం అత్యంత వేడుకగా సాగింది.



వివాహం ముగిసిన వెంటనే అనిరుధ్ తన సోషల్ మీడియా ఖాతా ద్వారా పెళ్లి ఫొటోలను అభిమానులతో పంచుకున్నారు. "మై వన్స్ ఇన్ ఏ లైఫ్ టైమ్, ఫర్ ఏ లైఫ్ టైమ్ 11.11" అనే క్యాప్షన్‌తో పాటు హార్ట్ ఎమోజీని జత చేస్తూ ఆయన పెట్టిన పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. సినీ, క్రీడా ప్రముఖులతో పాటు అభిమానులు ఈ నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.గ్రీస్‌లో జరిగిన ఈ ప్రైవేట్ వేడుకకు ఇరు కుటుంబాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. అనిరుధ్ బంధువైన సూపర్ స్టార్ రజనీకాంత్, ఆయన కుమార్తె ఐశ్వర్య రజనీకాంత్ సహా కుటుంబ సభ్యులు తరలివచ్చారు. అలాగే సన్ గ్రూప్ అధినేత కళానిధి మారన్ కుటుంబంతో పాటు మాజీ సీఎం ఎంకే స్టాలిన్, ఉదయనిధి స్టాలిన్ మరియు పలువురు ప్రముఖులు ఈ వివాహానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. గ్రీస్‌లో వివాహం కేవలం కుటుంబ సభ్యుల మధ్యే పరిమితం కాగా, త్వరలోనే చెన్నైలో భారీ ఎత్తున రిసెప్షన్ నిర్వహించనున్నారు. నవంబర్ 21, 2026న చెన్నై వేదికగా జరగనున్న ఈ విందుకు ఇప్పటికే ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ గ్రాండ్ రిసెప్షన్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, తమిళనాడు ముఖ్యమంత్రితో పాటు దేశవ్యాప్తంగా ఉన్న సినీ, రాజకీయ, వ్యాపార, క్రికెట్ రంగాల ప్రముఖులు హాజరుకానున్నారు.

'అనకాపల్లి' (అమెజాన్ ప్రైమ్) మూవీ రివ్యూ!

సీనియర్ స్టార్ హీరోల కుటుంబాల నుంచి మాత్రమే కాదు, వ్యాపార .. రాజకీయ వర్గాలకు చెందిన వారసులు కూడా తెరపై హీరోగా ప్రూవ్ చేసుకోవడానికి ఉత్సాహాన్ని కనబరుస్తున్నారు. అలా తెలుగు తెరపైకి పరిచయమైన మరో వారసుడే విక్రమ్ సహిదేవ్. లగడపాటి శ్రీధర్ తనయుడైన విక్రమ్ సహిదేవ్, హీరోగా చేసిన తొలి సినిమానే 'అనకాపల్లి'. సంధ్య వశిష్ఠ కథానాయికగా నటించిన ఈ సినిమాలో, ప్రతినాయకుడిగా తారక్ పొన్నప్ప కనిపిస్తాడు. ఖగేశ్ తమ్మినేని దర్శకత్వం వహించిన ఈ సినిమా, ఈ నెల 3వ తేదీ నుంచి 'అమెజాన్ ప్రైమ్' లో స్ట్రీమింగ్ అవుతోంది. 'అనకాపల్లి'లో సాంబశివరావు (నక్కిన త్రినాథరావు) ఆయన భార్య 'జయంతి' (ఇంద్రజ) నివసిస్తూ ఉంటారు. వారి ఒక్కగానొక్క సంతానమే సూర్య (విక్రమ్ సహిదేవ్). సాంబశివరావు ఒక ప్రభుత్వ ఉద్యోగి .. ఎలాంటి వివాదాలు లేని ప్రశాంతమైన జీవితాన్ని ఆ కుటుంబం అనుభవిస్తూ ఉంటుంది. ఆ ఊళ్లో అందరికీ కూడా 'బుల్లెట్' (తారక్ పొన్నప్ప) అంటే భయం. అందువలన ఆయన ప్రధానమైన అనుచరుడైన 'చంటి' హవా అక్కడ కొనసాగుతూ ఉంటుంది. ఒకానొక సందర్భంలో సాంబశివరావు పట్ల చంటి దురుసుగా ప్రవర్తిస్తాడు. ఇక తాము ఆ ఊళ్లో ధైర్యంగా బ్రతకాలంటే తాను 'బుల్లెట్'తో ఫ్రెండ్షిప్ చేయాలని సూర్య భావిస్తాడు. ఆ ఊరి ఎమ్మెల్యే .. అతని ప్రధాన అనుచరుడైన నాయుడుతో బుల్లెట్ కి గొడవలు ఉంటాయి. అక్రమ వ్యాపారాల విషయంలో ఒకరిపై ఒకరు ఆధిపత్యాన్ని సంపాదించాలని ప్రయత్నిస్తూ ఉంటారు. బుల్లెట్ ఆశ్రయాన్ని సంపాదించుకున్న సూర్య, తనకి తెలియకుండానే అతని ప్రధాన అనుచరుడిగా మారిపోతాడు. అతని అక్రమాలలో .. హత్యలలో పాలుపంచుకుంటాడు. ఇదే సమయంలో 'అమృత' (సంధ్య వశిష్ఠ)ను సూర్య ఆరాధించడం మొదలుపెడతాడు. ఆమె ఫ్యామిలీ ఒక మెస్ నడుపుతూ ఉంటుంది. అమృత పట్ల ఉన్న ప్రేమను బయటపెట్టడానికి సూర్య ప్రయత్నిస్తూ ఉండగా, తాను బుల్లెట్ ను లవ్ చేస్తున్నట్టుగా ఆమె చెబుతుంది. అతని హీరోయిజం తనకి ఇష్టమని అంటుంది. అప్పుడు సూర్య ఎలా స్పందిస్తాడు? బుల్లెట్ స్వభావం తెలిసిన అతను, ఆమె విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడు? చివరికి అమృత ఎవరికి దక్కుతుంది? అనేదే కథ. సాధారణంగా ప్రతో చోటా కూడా అక్రమ వ్యాపారాలను నిర్వహించే వారి మధ్య వార్ జరుగుతూనే ఉంటుంది. ఇలాంటి లావాదేవీల మధ్య రాజకీయనాయకుల ప్రమేయం ఉండనే ఉంటుంది. బలమైన వారి వెనుక ఉంటే, తమ ఫ్యామిలీకి రక్షణగా ఉంటుందని కొంతమంది అబ్బాయిలు భావించడం సహజం. అలాగే అందరూ భయపడే వ్యక్తిని అండగా మార్చుకోవాలని ఆశపడే అమ్మాయిలు ఉండకపోరు. అలా ఆలోచించిన ఒక జంట కథనే ఈ సినిమా. 'అనకాపల్లి'లో తన ఫ్యామిలీ ధైర్యంగా బ్రతకాలంటే తమకి బుల్లెట్ అండదండలు ఉండాలని సూర్య భావిస్తాడు. అందుకోసం అతను చేసే ప్రయత్నాలు .. బుల్లెట్ అక్రమాలలో



పాల్గొనడం .. అతని అభిమానాన్ని పెంచుకోవడం .. అదే సమయంలో అమృత ప్రేమలో పడటం .. ఆమె మనసులో ఉన్నది బుల్లెట్ అని తెలుసుకోవడం వంటి సన్నివేశాలతో ఫస్టాఫ్ నడుస్తుంది. తాను ప్రేమించిన అమ్మాయి అమాయకత్వంతో బుల్లెట్ వంటి దుర్మార్గుడి మాయలో పడకూడదనే ఉద్దేశంతో సూర్య చేసే పోరాటంతో సెకండాఫ్ కొనసాగుతుంది. బుల్లెట్ అనేవాడు ఎలాంటివాడు .. ఏం చేస్తూ ఉంటాడు? అనేది తెలిసే అమృత అతనిని ప్రేమిస్తుంది గనుక, అతని గురించి ఆమెకి కొత్తగా చెప్పేదేమీ లేదని సూర్య భావిస్తాడు. అలాగే అసలు ప్రేమ అనే మాటకు అర్థం తెలియని బుల్లెట్ కి, అమృత ప్రేమ గురించి చెప్పడం వలన కూడా ప్రయోజనం లేదని సూర్య భావిస్తాడు. ఈ ఇద్దరి మధ్య నలిగిపోతున్న అతను చివరికి ఏం చేస్తాడు? అనే కుతూహలంతోనే ఆడియన్స్ ఎదురుచూస్తూ ఉంటారు. ఏ కథలోనైనా హీరోయిన్ .. హీరోనే ప్రేమిస్తుంది. హీరోకంటే బలంగా ఉన్నాడనీ .. అతనికి పరపతి ఎక్కువుందని చెప్పి విలన్ ప్రేమించడం దాదాపుగా జరగదు. అయితే హీరోయిన్ ను విలన్ ఇష్టపడటం .. ఆమెను తన దారికి తెచ్చుకోవడానికి అనేక రకాలుగా ప్రయత్నించడం సహజం. దానిని ఆడియన్స్ యాక్సెప్ట్ చేస్తారు కూడా. కానీ ఈ సినిమాలో హీరోయిన్ .. విలన్ ను లవ్ చేస్తుంది. ఇదే ఈ సినిమాలోని కొత్తదనమని దర్శకుడు అనుకుని ఉండొచ్చు. కానీ అది ప్రేక్షకులకు మింగుడు పడని విషయంగానే మిగిలిపోతుంది. "నేను నిన్ను ఇష్టపడుతున్నాను ... కానీ నీకు ఆ విషయం అర్థం కావడం లేదు. నువ్వేమో బుల్లెట్ ను ప్రేమిస్తున్నావ్ .. అది కూడా నాకు సమస్య కాదు. అతనికి నీ పట్ల ప్రేమలేదు .. అదే నా సమస్య అంటాడు హీరో. నీకు ఏమైనా అయితే అతణ్ణి చంపేస్తాను" అంటూ హీరో అతిగా ఆవేశపడిపోయే సీన్ ఒకటి ఉంది. వాస్తవ పరిస్థితులకు కాస్త దూరంగా అనిపించే సీన్ గా ఇది కనిపిస్తుంది. పద్ధతిగా పెంచుకున్న కొడుకు నేరుగా వెళ్లి రౌడీ గ్యాంగ్ లో చేరితే, ఆరంభంలోనే పేరెంట్స్ వారించే సీన్ ఒక్కటీ పడకపోవడం ఆశ్చర్యం. నాయుడు చనిపోయిన తరువాత ఎమ్మెల్యే రంగంలోకి దిగడం .. డీఎస్పీ సత్యను బరిలోకి దింపానంటూ హడావిడి చేయడం జరుగుతుంది. అయితే అందుకు సంబంధించిన ట్రాక్ ఆపేయడంతో, అది ఒక అనవసరమైన హడావిడిగానే మిగిలిపోతుంది.

ప్రియుడ్ని పెళ్లాడిన 'ఇరుముడి' హీరోయిన్ ప్రియా భవానీ శంకర్



ప్రముఖ నటి ప్రియా భవానీ శంకర్ వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. తన ప్రియుడు రాజ్ వేల్‌ను ఆమె పెళ్లాడారు.(నవంబర్ 11న) ఉదయం చెన్నైలో వీరి వివాహం అత్యంత నిరాడంబరంగా, సంప్రదాయబద్ధంగా జరిగింది. సినిమా పరిశ్ర మలో సాధారణంగా కనిపించే ఆర్భాటాలు, డెస్టినేషన్ వెడ్డింగ్స్ వంటి వేడుకలకు దూరంగా ఉంటూ, అత్యంత సాదాసీదాగా ఈ శుభకార్యాన్ని నిర్వహించారు. ఈ పెళ్లి వేడుకలో ప్రియా భవానీ శంకర్ సాంప్రదాయ ఎరుపు రంగు చీరలో మెరిసి పోగా, వరుడు రాజ్ వేల్ తెల్లటి పంచెకట్టులో కనిపించారు. వివాహానికి ఇరు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహిత మిత్రులు మాత్రమే హాజరయ్యారు. వేడుకకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ఎలాంటి హంగులు లేకుండా ఇంత సింపుల్‌గా వివాహం చేసుకోవడంపై నెటిజన్లు, అభిమానులు నూతన దంపతులను ప్రశంసిస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ప్రియా భవానీ శంకర్, రాజ్ వేల్ ఇద్దరూ కాలేజీ రోజుల్లో క్లాస్‌మేట్స్. అప్పటి నుంచే వీరి మధ్య ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. దాదాపు 10 ఏళ్లుగా వీరి బంధం కొనసాగుతోంది. ఈ విషయాన్ని ప్రియ ఎప్పుడూ దాచలేదు. గతం లో పలు ఇంటర్వ్యూలు, సోషల్ మీడియా పోస్టుల ద్వారా తమ ప్రేమను ధ్రువీకరించారు. వీరిద్దరూ కలిసి ఇప్పటికే ఒక ఇంటిని కూడా కొనుగోలు చేశారు. ఇరు కుటుంబాల పెద్దల అంగీకారంతో ఇప్పుడు అధికారికంగా ఒక్కట య్యారు. న్యూస్ రీడర్‌గా కెరీర్ ప్రారంభించిన ప్రియా భవానీ శంకర్, ఆ తర్వాత బుల్లితెర సీరియళ్ల ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. 2017లో 'మే యాద మాన్' చిత్రంతో తమిళ వెండితెరకు పరిచయమై, పలు విజయవంతమైన సినిమాల్లో నటించారు. తెలుగులో 'కల్యాణం కమనీయం', 'భీమా', 'జీబ్రా' చిత్రాల్లో నటించిన ఆమె, కమల్ హాసన్ 'భారతీయుడు 2'తో పాటు నాగచైతన్య 'దూత' వెబ్ సిరీస్‌లోనూ మెప్పించారు. ఇటీవల విడుదలైన 'ఇరుముడి' చిత్రం ఘన విజయం సాధించి, తెలుగు ప్రేక్షకులు

కమల్ హాసన్ పై పోలీసులకు ఫిర్యాదు

ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యమ్ (ఎంఎన్ఎం) అధినేత, రాజ్యసభ సభ్యుడు కమల్ హాసన్‌పై తమిళనాడులో పోలీసులకు ఫిర్యాదు అందింది. ఇటీవల ఆయన పుట్టినరోజు సందర్భంగా ప్రకటించిన కొత్త సినిమా టైటిల్ 'సండియార్' తీవ్ర వివాదానికి దారితీయడమే ఇందుకు కారణం. ఈ పేరు ఉద్దేశపూర్వకంగా ప్రాంతీయ, కుల ఘర్షణలను రెచ్చగొట్టేలా ఉందంటూ పుదియ తమిళగం (పీటీ) పార్టీ నేతలు పోలీసులను ఆశ్రయించారు. నవంబర్ 7న కమల్ హాసన్ 72వ పుట్టినరోజు సందర్భంగా దర్శకుడు ఎస్‌యూ అరుణ్ కుమార్ దర్శకత్వంలో, రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ నిర్మిస్తున్న సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. అయితే 'సండియార్' అనే పదం ఒక నిర్దిష్ట ఆధిపత్య ధోరణిని, హింసను ప్రోత్సహించేలా ఉందని పుదియ తమిళగం పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ముఖ్యంగా దక్షిణ తమిళనాడులో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఈ పేరు ఉందని పార్టీ వ్యవస్థాపకుడు డాక్టర్ కె. కృష్ణస్వామి ఆరోపించారు. గతంలో 2003లోనూ కమల్ హాసన్ తన చిత్రానికి 'సండియార్' అనే పేరును ఖరారు చేశారు. అప్పట్లో పీటీ పార్టీ ఆధ్వర్యంలో తీవ్ర నిరసనలు వ్యక్తమవడంతో, ఆ పేరును 'విరుమాండి'గా మార్చి 2004లో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. ఇప్పుడు దాదాపు 23 ఏళ్ల తర్వాత మళ్లీ అదే పేరును తీసుకురావడం కక్షసాధింపు చర్యేనని కృష్ణస్వామి మండిపడ్డారు. ఎంపీగా బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న కమల్ హాసన్ ఇలా ప్రవర్తించడం తగదని ఆయన పేర్కొన్నారు. ఈ ఫిర్యాదుపై పోలీసులు గానీ, అటు చిత్ర బృందం గానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com